త్రివేణి హోంకేర్లో వృద్ధులను/ పేషెంట్స్ను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం జీ: 18K to 20K. 96404 00073, 9848571888.

ప్రముఖ ఫోటో ప్రింటింగ్ సంస్థకు ప్రంట్ ఆఫీస్ టెలీకాలర్స్, సిస్టమ్ ఆపరేటర్లు మరియు మార్కెటింగ్ స్టాఫ్ M/F కావలెను. మంచి జీతం. ✆ 84101 11999.

ఎలిఫెంట్ రెస్టారెంట్ హైదరాబాద్ ఇండియన్ తందూరి చైనీస్ మాస్టర్లు క్యాషియర్లు కిచెన్ సూపర్వైజర్ ఫ్రీ భోజనం, వసతి సంప్ర. ✆ 88859 06444.

WANTED
1) **Sales Executives:** Male / Female
2) **Cashier :** Male
Walk in Interview along with RESUME on 5- 5-2026 from 11 AM to 3 PM at our Showroom Premises. Attractive Salary also.
ANJANEYA JEWELLERY
MG Road, Labbipet, VIJAYAWADA-10.

మోడ్యులర్ ఫర్నిచర్ మాన్యుఫాక్చరింగ్ కంపెనీ నందు పనిచేయుటకు 2 సం॥ల అనుభవంగల పురుషులు/ మహిళలు కావలెను. ఆకర్షణీయమైన జీతం సామర్థ్యాన్ని బట్టి ఇవ్వబడును. స్థలం: విజయవాడ న్యూఆటోనగర్. ఫోన్: 98662 67599

SK Riverfront, 1టౌన్ విజయవాడలో హోటల్ నందు పనిచేయుటకు రూమ్ సర్వీస్ బాయ్స్ కావలెను. ✆ 83094 34181.

పటమట ఆదిత్య విద్యాసంస్థలో పనిచేయుటకు టీచర్లు కావలెను. LKG , UKG, I to V మ్యాథ్స్, సైన్స్, ఇంగ్లీష్, VI to X మ్యాథ్స్, స్పోకెన్ ఇంగ్లీష్, P.S. సోషల్ టీచర్లు, PROలు కావలెను. ✆ 79898 71918.

గుణదల పడవల రేవు సెంటర్లో వేంచేసియున్న శ్రీపిచ్చమ్మతల్లి శ్రీవేంకటేశ్వరస్వామి వార్ల దేవస్థానంలో అర్చకులు కావలెను. సంప్ర ✆ 94409 45604.

త్రినేత్ర హోంకేర్లో వృద్ధులను/ పేషెంట్స్ను/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి. భోజనం. జీ: 20K. ✆ 85209 80099, 85208 74499

కొటక్ మహేంద్ర ఏపీసీలో పార్ట్టైమ్ చేయుటకు విశ్రాంత ఉద్యోగులు కొటక్ మహేంద్రకు కావలెను. ఏజ్: 40+, Qu: 10th+, 20K+. ✆ 98662 85503.

ప్రభుత్వ సంస్థ LICలో ఏజెంట్గా చేరాలనుకుంటున్నారా. పురుషులకు 1 సం॥ స్థయిపండ్+ కమీషన్. స్త్రీలకు 3 సం॥లు స్థయిపండ్+ కమీషన్ ✆ 93934 50186

RJYలో పనిచేయుటకు DTP ఆపరేటర్స్ (డిజైనర్స్) కావలెను. పేజ్మేకర్, ఫొటోషాప్, కోరల్డ్రా, సీనియర్స్ మాత్రమే. ✆ 92466 57116, ఆకర్షణీయమైన జీతం.

ఒక్కరి కోసం ఆడ వంట మనిషి బ్రాహ్మణులు కావలెను. చిన్నపిల్లలు ఉంటే స్కూలు విద్య ఉచితం, ఉచిత వసతి, భోజనం. వేములవాడ. సెల్: 92469 32088

విజయవాడలో ప్రముఖ టాయ్స్ షోరూం నందు పనిచేయుటకు మేనేజర్(F), Qua: MBA, క్యాషియర్, సేల్స్బాయ్స్, సేల్స్ గర్ల్స్ కావలెను. ✆ 98884 55521

పటమట NTR సర్కిల్ దగ్గర, APSRTC లాజిస్టిక్స్ నందు కంప్యూటర్లో అనుభవం ఉన్న కంప్యూటర్ ఆపరేటర్ (M) & హెల్పర్ కావలెను. ✆ 98351 18714.

విజయవాడ సీతారాంపురం మాన్య కలెక్షన్స్ నందు మగ్గం మిషన్స్ దగ్గర మరియు పూసల కుట్టేందుకు పనిచేసే లేడీస్ స్టాఫ్ కావలెను. ✆ 90141 52745.

విజయవాడ, కృష్ణలంక నందు ఆఫీసులో పనిచేయుటకు లేడీ టెలీకాలర్స్ కావలెను. Call: 63035 05434.

Castrol ఆయిల్ డిస్ట్రిబ్యూటర్ విజయవాడకు వ్యాన్తో వెళ్లి స్టాక్ లోడింగ్/ అన్లోడింగ్ చేయుటకు చురుకైన యువకులు కావలెను. ✆ 94939 39411.

APలోని ప్రతి మండలం నుండి ఒక బిజినెస్ కో-ఆర్డినేటర్ కావలెను. గుడ్ శాలరీ లేదా ఇన్సెంటివ్స్ M/F ముందుగా వచ్చిన వారికి మాత్రమే ✆ 99966 63399

తెలుగు, ఇంగ్లీషు DTP వచ్చిన మహిళా ఆపరేటర్ కావలెను. గాంధీనగర్, విజయవాడ. Contact: 99590 33444.

అవినాష్ ఎంటర్ప్రైజెస్, మల్లవల్లిలో పనిచేయుటకు స్టాఫ్ కావలెను. టెలీకాలర్స్ ★ DTP ఆపరేటర్స్ ★ AI పరిజ్ఞానం ఉన్నవారు ★ అకౌంటెంట్, బాయిలర్ ఆపరేటర్స్ ★ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, స్టెనో గ్రాఫర్. ★ ఆకర్షణీయమైన జీతం. Send Resume to Whatsapp 96409 00068.

వంట మనిషి (ఆడ) విజయవాడలో ఇంట్లోకి నెలవారి జీతమునకు పనిచేయుటకు కావలెను. 2 పీలర్ నడపడం వచ్చి ఉండవలెను. ✆ 78934 37959.

ప్రముఖ బ్యాంక్ సంస్థలో పనిచేయుటకు లేడీ టెలీకాలర్స్ కావలెను. జీతం: 12K-20K+ ఇన్సెంటివ్స్ ✆ 99482 00553, 91549 15047

FACULTY/ TEACHERS

Wanted Teachers: LKG,UKG, Prim. & High All Subjects Flue. in Eng., Must Attend Int. & Demo. St.Xavier E.M Prime & High School, IBM. 83320 99636, 83093 87741

Wanted Faculty to teach competitive exams & computer, Tuitions for classes - 1 to 12 PT/FT ✆ 93951 01627, 73823 80238.

DRIVERS

SSC చదివి లైసెన్స్ కల్గిన అనుభవం గల Dost గూడ్స్ బండి నడుపుటకు డ్రైవర్ కావలెను. జీతం+ బేటా ఇవ్వబడును. సంప్ర ✆ 96401 33355.

ACCOUNTING

విజయవాడ వన్టౌన్, కెనాల్రోడ్ లోని ఫెర్టిలైజర్స్ డిస్ట్రిబ్యూటర్ నందు Tallyలో అనుభవం గల ఫుల్టైమ్ అకౌంటెంట్ కావలెను. ✆ 98491 37156.

SECRETARIAT- OFFICE STAFF

విజయవాడలో- Wanted Female బి.ఏ.-18K; టెలికాలర్స్-10K; ఆఫీస్ స్టాఫ్-10K; కుక్-12K; ఫోన్: 99121 55556.

అమరావతి
ఔటర్ రింగ్ రోడ్కి దగ్గరలో..
గన్నవరం పరిసర ప్రాంతంలో..
KLR INFRA
CRDA APPROVED LAYOUT
12 లక్షల 75 వేలకే..
150 గజాల CRDA అప్రూవ్డ్ ప్లాట్
— LOCATION HIGHLIGHTS —
1 KM TO NH 16
1 KM TO PROPOSED ORR
1.5 KM TO USHARAMA ENGINEERING COLLEGE
4 KM TO WEST BYPASS
4 KM TO PINNAMANENI MEDICAL COLLEGE AND HOSPITAL
9 KM TO GANNAVARAM AIRPORT AND IT SEZ
LOCATION: TELAPROLU, GANNAVARAM
TOTAL AREA 13 ACRES
PRICE ₹10,000 PER SQ. YARD
LAUNCHING PRICE ₹8,500 PER SQ. YARD
SUITABLE FOR FARM HOUSES ALSO
Invest Today... Build Your Future!
MEGHANA MEDIA
CRDA APPROVED LAYOUT | WIDE BLACK TOP ROADS | AVENUE PLANTATION & PARKS | DRAINAGE & WATER FACILITY | ELECTRICITY WITH STREET LIGHTS
Great Location... Bright Future... Best Investment!
80% Bank Loan Facility
K.L.R INFRA
VIJAYAWADA- 520010, ANDHRA PRADESH.
✆ 7075743749, 9141212123

విద్యాకిట్ల సరఫరాకు చకచకా ఏర్పాట్లు

పామర్రు గ్రామీణం, న్యూస్టుడే: ఉమ్మడి కృష్ణా జిల్లాలో రానున్న విద్యాసంవత్సరానికి సంబంధించి ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు విద్యాకిట్ల పంపిణీకి ఆ శాఖ సిద్ధమవుతోంది. ఈ నెల 5 తరువాత తొలివిడతగా జిల్లాలోని అన్ని మండల స్టాక్ పాయింట్లకు సెమిస్టర్-1 పాఠ్య పుస్తకాలు చేరే అవకాశం ఉందని ఉమ్మడి జిల్లా పాఠ్యపుస్తకాల మేనేజర్ ఏఎస్కే ఆంజనేయులు వెల్లడించారు. ఈనెల 15 నుంచి రాతపుస్తకాలు, బ్యాగులు, బెల్టులు తదితరాలు సరఫరాకు ఏర్పాట్లు చేస్తున్నామని ఎస్ఎస్ఏ సీఎంవో టి.రమేష్ తెలిపారు. ప్రస్తుతం అధికారులు స్టాక్ పాయింట్లలోని సదుపాయాలపై క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వం పరిధిలో 1,353 పాఠశాలలు నడుస్తుండగా 1 నుంచి 10వ తరగతి వరకు 82,303 మంది విద్యార్థులు విద్యను అభ్యసించనున్నారు. వీరిలో బాలురు 39,375 కాగా, బాలికలు 42,925గా ఉన్నారు. ఈ క్రమంలో వీరందరికీ ఏకరూప దుస్తులు, బ్యాగులతోపాటు బెల్టులు సరఫరా చేయనున్నారు. ఉమ్మడి కృష్ణా పరిధిలో సెమిస్టర్-1 పాఠ్యపుస్తకాలు 12,10,580 అవసరం కాగా నేటి వరకు 9,25,500 అందుబాటులోకి వచ్చాయి. సెప్టెంబరులో సెమిస్టర్-2 పాఠ్యపుస్తకాలు సరఫరా కానున్నట్లు సంబంధిత అధికారులు చెపుతున్నారు.

జాతీయ లోక్ అదాలత్ జులై 11కి వాయిదా

కూచిపూడి, న్యూస్టుడే: ఈ నెల 9వ తేదీన నిర్వహించాల్సిన జాతీయ లోక్ అదాలత్ను జులై 11వ తేదీకి వాయిదా వేసినట్లు జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్క్లాస్ కోర్టు న్యాయమూర్తి స్వర్ణలత వోల్గా మార్క్ తెలిపారు. హైకోర్టు సూచనలతో వాయిదా పడినట్లు ఆమె శనివారం స్థానిక విలేకరులకు తెలిపారు. లోక్ అదాలత్పై అవగాహన పెంచుకుని కక్షిదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆమె సూచించారు.

నూతన విధానం.. సేవలు సులభం

ఇబ్రహీంపట్నం గ్రామీణం, న్యూస్టుడే

క్యూఆర్ కోడ్ ఇదే..

జిల్లాలో ఈ ఏడాది వేసవి క్రీడా శిబిరాల నిర్వహణకు అనుమతులు లభించాయి. వేదికలు కూడా ఖరారయ్యాయి. ఈ నేపథ్యంలో ఈ నెల ఒకటో తేదీ నుంచి జూన్ ఏడో తేదీ వరకు ఉదయం, సాయంత్రం వేళ్లలో వివిధ క్రీడల్లో శిక్షణ, మెలకువలు నేర్పిస్తారు. దీంతో విద్యార్థులకు అభిరుచి గల క్రీడాంశాల్లో మరింత నైపుణ్యం సొంతమవుతోంది. అయితే ఏ ఆటకు శిక్షణ ఇస్తున్నారో... ఎవరిని కలవాలో తెలియని పరిస్థితి వారిలో నెలకొంది. సమాచారం తెలుసుకోవడంలో పడుతున్న ఇబ్బందులను తొలగించేందుకు రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ(శాప్) ఈ ఏడాది కొత్త విధానాన్ని తీసుకు వచ్చింది. ఎక్కడ ఏ క్రీడలకు సంబంధించిన శిక్షణ ఇస్తారు, ఎవరు శిక్షకులుగా వ్యవహరిస్తారు? తదితర వివరాలను పొందుపర్చి ఓ క్యూఆర్ కోడ్ను ఆవిష్కరించింది.

ఇది ఎలా పని చేస్తోంది..: శిక్షణ తీసుకోవాలనుకున్న క్రీడాకారుడు తొలుత ఈ క్యూఆర్ కోడ్ను స్కాన్ చేయగా శాప్ హోం పేజీ వస్తోంది. అందులో క్రీడాకారుడు ఎందులో శిక్షణ పొందాలనుకుంటున్నాడు, వ్యక్తిగత వివరాలు నమోదు చేస్తే క్రీడకు సంబంధించిన శిబిరంలో పేరు నమోదవుతోంది. ఆ మేరకు ఆ కేంద్రానికి వెళ్లి శిక్షణ పొందవచ్చని డీఎస్డీవో కోటేశ్వరరావు తెలిపారు. గతంలో క్రీడాసంఘాల ప్రతినిధులతో సంప్రదించి అవకాశం కల్పించగా, నేడు నేరుగా శాప్ ఏర్పాటు చేసిన క్యూఆర్లో వివరాలు ఆఫ్లోడు చేసుకునే అవకాశం కల్పించారు.

అరకు యాత్రకు ప్రత్యేక బస్సు

విజయవాడ బస్టేషన్: విజయవాడలోని పండిట్ నెహ్రూ బస్టేషన్(పీఎన్బీఎస్) డిపో నుంచి అరకు వ్యాలీకి ఈనెల 8 నుంచి ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సు నడుపుతున్నట్లు జిల్లా ప్రజారవాణాధికారి ఎం.వై.దానం శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ బస్సు పీఎన్బీఎస్ నుంచి రాత్రి 9 గంటలకు సర్వీస్ నంబరు 95400 (సూపర్ లగ్జరీ) బయలుదేరి తుని, నర్సీపట్నం, లంబసింగి, పాడేరు, అరకు, విశాఖపట్నం వెళుతుంది. తర్వాత 11వ తేదీ ఉదయం 6 గంటలకు విజయవాడకు చేరుతుంది.

విహారయాత్ర ప్రదేశాలు.. లంబసింగి, తంజంగి రిజర్వాయర్, కొత్తపల్లి వాటర్ఫాల్స్, వంజంగి(పాడేరు), చాపరాయి వాటర్ఫాల్స్, అరకు కాఫీ మ్యూజియం, అరకు ట్రైబల్ మ్యూజియం, అరకు పద్మాపురం గార్డెన్స్, అనంతగిరి కాఫీ ప్లాంటేషన్స్, గాలి కొండా వ్యూపాయింట్, బొర్రా కేవ్స్, టైడా జంగల్ బెల్స్, కైలాసగిరి, ఆర్కే బీచ్ ప్రదేశాలు.

☛ ప్రతి శుక్రవారం, వారాంతపు సెలవు రోజుల్లో బస్సు ఏర్పాటు చేస్తారు. రాత్రి 9 గంటలకు పీఎన్బీఎస్ నుంచి బయలుదేరి 4వ రోజు ఉదయం 6 గంటలకు తిరిగి విజయవాడ చేరుతుంది. యాత్రికులు కోరితే వారికి అనుకూల ప్రదేశాలు, కోరిన తేదీల్లో బస్సులు ఏర్పాటు చేస్తారు. ప్రయాణికులు టికెట్లను ఆన్లైన్ ద్వారా, తమ సమీప బస్టేషన్ల్లో, ఆర్టీసీ అధీకృత టికెట్ బుకింగ్ ఏజెంట్ల వద్ద కాని పొందవచ్చన్నారు. మరిన్ని వివరాలకు 7382903299, 9440150715 చరవాణి నంబర్లలో సంప్రదించాలన్నారు. యాత్రికులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు.

చదువుపై అనాసక్తితో కిడ్నాప్ నాటకం

బాలుడి ఎత్తుగడ.. పోలీసుల విచారణలో బయటపడిన వైనం

మచిలీపట్నం క్రైం, న్యూస్టుడే : తాను కిడ్నాప్ అయ్యాయని... వారి చెర నుంచి తప్పించుకుని విజయవాడలో ఉన్నానని ఓ బాలుడు ఇచ్చిన సమాచారం తల్లిదండ్రులను తీవ్ర కలవరానికి గురిచేసింది. విజయవాడలో ఉన్న తమ బంధువులు బాలుడిని సంరక్షించేలా అప్రమత్తం చేసిన వారు.. హుటాహుటిన అక్కడికి వెళ్లి అతన్ని మచిలీపట్నం తీసుకువచ్చి స్థానిక స్టేషన్లో కిడ్నాప్ సంఘటనపై ఫిర్యాదు చేశారు. పోలీసుల ప్రాథమిక దర్యాప్తులో చదువుపై అనాసక్తితో బాలుడే కిడ్నాప్ కథ సృష్టించాడన్న విషయం వెలుగుచూసింది.

మత్తు మందు ఇచ్చారని..

స్థానిక హౌసింగ్బోర్డు కాలనీలో నివాసం ఉంటున్న బాలుడు ఇక్కడి కేంద్రీయ విద్యాలయంలో తొమ్మిదో తరగతి చదువుతూ ఏడాది వార్షిక పరీక్షల్లో తప్పాడు. తండ్రి అతన్ని మందలించి మరో ప్రైవేటు పాఠశాలలో మళ్లీ తొమ్మిదో తరగతిలోనే ఇటీవల అడ్మిషన్ తీసుకున్నారు. ఈలోగా సబ్జెక్టులో పట్టు కోసం ట్యూషన్లకు పంపుతున్నారు. తిరిగి తొమ్మిదో తరగతి చదవడం చిన్నతనంగా భావించడంతో పాటు ట్యూషన్ల ఒత్తిడి నుంచి బయట పడాలన్న ఆలోచనతో కిడ్నాప్ డ్రామాకు బాలుడు తెర తీశాడు. శుక్రవారం సాయంత్రం ట్యూషన్కు వెళ్తున్నానంటూ చెప్పి బందరు బస్స్టాండుకు వచ్చి సైకిల్ అక్కడ పెట్టి బస్సులో పెడన వెళ్లాడు. అక్కడ రైలు ఎక్కి విజయవాడ ప్రధాన స్టేషన్లో దిగి బస్స్టాండుకు వస్తూ తాను తప్పిపోయానంటూ ఎవరిదో ఫోను తీసుకుని ఇంటికి ఫోను చేశాడు. తాను ట్యూషన్కు వెళ్తుండగా సైకిల్ పంక్చర్ అయ్యిందని, అది చూసిన ఇద్దరు గుర్తుతెలియని వ్యక్తులు తాము దింపుతామంటూ బైక్ ఎక్కించుకుని తనకు మత్తు మందు ఇవ్వగా తనకు ఏమీ తెలియకుండా పోయిందని చెప్పాడు. రాత్రి 9 గంటల సమయంలో కాస్త మెలకువ వచ్చి చూడగా ఓ వ్యాన్లో మరో బాలుడితో కలిసి తాను ఉన్నట్టు, తన నోటికి ప్లాస్టర్ వేసి ఉన్నట్టు గుర్తించి చాకచక్యంగా తప్పించుకుని బయటకు పారిపోయినట్టు ఇంట్లో వారికి తెలిపాడు. దీంతో తీవ్ర ఆందోళనకు లోనైన తల్లిదండ్రులు విజయవాడలోని బంధువుల సహకారంతో బాలుడిని మచిలీపట్నం తీసుకువచ్చినా.. తనకు ఇంకా మత్తుగా ఉందని చెప్పడంతో సర్వజనాసుపత్రిలో చేర్పించడంతో పాటు చి

పంచాయతీలకు.. పట్టణ సొబగులు

త్వరలో జిల్లాలో 14 పంచాయతీల్లో రూర్బన్ పాలన

గుంటుపల్లి, ఇబ్రహీంపట్నం గ్రామీణం, న్యూస్‌టుడే

జిల్లాలో గుర్తించిన రూర్బన్ పంచాయతీల్లో పట్టణ తరహా పరిపాలన త్వరలో ప్రారంభం కానుంది. జాతీయ పంచాయతీ దినోత్సవం సందర్భంగా ఈ నెల 24వ తేదీ నుంచి వీటిని ప్రారంభించాలని ప్రభుత్వం తొలుత భావించింది. ఇందుకు సంబంధించిన ప్రక్రియను కూడా పూర్తి చేసి మే రెండు, మూడో వారం నుంచి ప్రారంభించే అవకాశాలు ఉన్నట్లు అధికార వర్గాలు భావిస్తున్నాయి. పంచాయతీల పునర్విభజనలో భాగంగా పది వేలకు పైగా జనాభా, రూ.కోటికి పైగా వార్షిక ఆదాయం కలిగిన 14 పంచాయతీలను రూర్బన్ కింద ఎంపిక చేశారు. జిల్లాలో గుంటుపల్లి, మైలవరం, విస్సన్నపేట, చందర్లపాడు, కంచికచర్ల, పరిటాల, పెనుగంచిప్రోలుతో పాటు విజయవాడ గ్రామీణ మండలంలో ఏడు పంచాయతీలకు ఇందులో స్థానం దక్కింది.

నాలుగు విభాగాలే కీలకం.. : రూర్బన్ పంచాయతీల్లో కొత్తగా ఇంజినీరింగ్, ప్రణాళిక, ప్రజారోగ్యం, రెవెన్యూ విభాగాలు ఏర్పాటు కానున్నాయి. పరిపాలన పౌర సేవలు, మౌలిక సదుపాయాల కల్పనకు ఈ నాలుగే కీలకం కానున్నాయి. రోడ్లు, కాలువలు, భవనాల నిర్మాణం, ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో చేపడతారు. ప్రణాళికాబద్ధమైన అభివృద్ధి, ఆక్రమణల నియంత్రణ, మాస్టర్ ప్లాన్ తయారీలో ప్రణాళిక విభాగం పని చేయనుంది. చెత్త సేకరణ, వీధుల శుభ్రత, దోమల నియంత్రణ, ఘన వ్యర్థాల నిర్వహణ, ప్రజారోగ్య విభాగం చేపట్టనుంది. వనరుల సమీకరణ, మౌలిక సదుపాయాల కల్పనలో రెవెన్యూ విభాగానిది కీలకం. రూర్బన్ పంచాయతీల్లోని సిబ్బంది వారికి ఆసక్తిని బట్టి సర్దుబాటు చేసి వారి సేవలను వినియోగించుకుంటారు. రూర్బన్ పంచాయతీల కార్యక్రమాలను పర్యవేక్షించేందుకు గెజిటెడ్ హోదాతో ప్రత్యేకంగా పంచాయతీ అభివృద్ధి అధికారి(పీడీవో)ని నియమిస్తారు. పంచాయతీ కార్యదర్శుల్లో సీనియర్లకు పదోన్నతి కల్పించి రూర్బన్ పాలనాధికారులుగా నియమించేందుకు ముమ్మరంగా కసరత్తు జరుగుతోంది. పంచాయతీరాజ్ శాఖ ప్రక్రియను పూర్తి చేసి ప్రభుత్వానికి పంపింది. సర్కారు నుంచి ఆదేశాలు రాగానే పరిపాలన ప్రారంభమవుతోందని విజయవాడ డీఎల్‌పీవో రాఘవన్ తెలిపారు.

స్టార్టప్‌ల బలోపేతంపై చర్చ

ఎన్టీఆర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే : స్టార్టప్‌లు ప్రారంభించడంలో ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి, బలోపేతం చేయడానికి పరిష్కారంగా మయూఖా కనెక్ట్స్ అనే వినూత్న ఇనిషియేటివ్‌ను ప్రారంభిస్తున్నట్టు యువ ఫౌండర్ యాష్ తెలిపారు. నగరంలోని కలెక్టరేట్‌లో కలెక్టర్ జి.లక్ష్మీశతో శనివారం రాత్రి నిర్వహించిన సమావేశంలో స్టార్టప్‌ల ప్రధాన సమస్యలు, ప్రత్యేకంగా నెట్ వర్కింగ్ లోపం, సరైన ఎకోసిస్టమ్ లేకపోవడం వంటి అంశాలపై విస్తృతంగా చర్చించినట్టు వివరించారు. త్వరలో విజయవాడలో ఈ కార్యక్రమాన్ని అధికారికంగా ప్రారంభించనున్నట్టు వెల్లడించారు. ఇది ఏపీలో స్టార్టప్ ఎకోసిస్టమ్‌కు గేమ్ ఛేంజర్‌గా మారుతుందన్నారు. జిల్లా యువజన సంక్షేమ శాఖ అధికారి కొల్లేటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యల వలయంలో విజయవాడ రైల్వే డివిజన్ ఆస్పత్రి

ఉక్కపోతతో ఉక్కిరిబిక్కిరి ★ కుర్చీలు లేక రోగుల ఇబ్బందులు

విజయవాడ(రైల్వేస్టేషన్), న్యూస్‌టుడే

విజయవాడ రైల్వే ఆస్పత్రిలో మందుల కొరత తీవ్రంగా వేధిస్తోంది. ఏటా బడ్జెట్‌లో రూ.కోట్లలో నిధులు విడుదల చేస్తున్నా.. నిత్యం పెద్ద సంఖ్యలో రోగులు సందర్శించే ఈ ఆస్పత్రిలో సమస్యలు రోజు రోజుకు తీవ్ర రూపం దాలుస్తున్నాయి. దువ్వాడ నుంచి తడ వరకు విస్తరించి ఉన్న ఆస్పత్రిలో అరకొర మందులతో కార్మికులు ఇబ్బందులు పడుతున్నారు. చికిత్స కోసం వచ్చే రోగులకు వైద్యులు మందులు రాస్తుండగా అందులో కొన్ని మాత్రమే ఆస్పత్రిలో లభ్యమవుతున్నాయి. మిగతావి బయట కొనుగోలు చేయాల్సిన పరిస్థితి. దీంతో రోగుల జేబులకు చిల్లు పడుతుంది. ప్రతి రోజూ డివిజన్ వ్యాప్తంగా పెద్ద సంఖ్యలో వరకు రోగులు వస్తుంటారు. ఇటీవల ఓ ఉద్యోగి మధుమేహం, బీపీ కోసం వైద్యుడిని సంప్రదించగా ఐదు రకాలు మందులు రాశారు. అందులో మూడు రకాలు మందులు మాత్రమే ఉన్నాయి. మిగతావి బయట కొనుగోలు చేసుకున్నారు. ఫార్మసీలు తక్కువగా ఉండడంతో క్యూలైన్ భారీగా పెరుగుతోంది. దీంతో వృద్ధులు, మహిళలు, దివ్యాంగులు నిలబడలేక అవస్థలు పడుతున్నారు. ఎక్కువ కౌంటర్లు పెంచాలని రోగులు కోరుతున్నారు.

ఊడిపోయిన ఏసీలు

పని చేయని మంచి నీటి కూలర్

ప్రతి రోజూ వచ్చే రోగులు సుమారు **700** వరకు

డివిజన్ పరిధిలో ఉద్యోగులు, పింఛనర్లు సుమారు **5** వేల మంది

సమస్యలు ఇవే..

✱✱ ఆపరేషన్ థియేటర్ నుంచి రోగులను వార్డుకు తెచ్చేందుకు చక్రాల కుర్చీలు కూడా లేవు. ఆస్పత్రిలో మంచినీటి కూలర్లు అలంకార ప్రాయంగా మిగిలాయి. పలు వార్డుల్లో ఏసీలు పనిచేయక రోగులు ఉక్కపోతతో ఇబ్బందులు పడుతున్నారు. ✱✱ ప్రతి రోజూ పెద్ద సంఖ్యలో ఓపీ వార్డుకు సందర్శించే రోగులకు సరిపడా కుర్చీలు కూడా లేవు. దీంతో గంటల కొద్ది నిలబడాల్సి వస్తుంది. ఆస్పత్రిలో క్యాంటీన్ లేదు. గతంలో ఉంటే తీసేశారు. ✱✱ ఓపీ వార్డులో వైద్యుల సంఖ్యను పెంచాల్సిన అవసరం ఉంది. ఒక్కో వార్డులో ఒక్కరే డాక్టర్ ఉండడంతో రోగులు గంటలకొద్ది వేచి ఉంటున్నారు. ఇద్దరు వైద్యులను ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

ధర వరలు

వంకాయలు-30/36, టమాటా-35, బెండ-24, పచ్చిమిర్చి-38, కాకర-34, బీర-38/40, క్యాలీ ఫ్లవర్-18/20/25/30, క్యాబేజి-20, క్యారెట్-30, దొండ-24, బంగాళదుంప-22, ఉల్లిపాయలు-18, గోరు చిక్కుళ్లు-28, దోస-20, సొర-12/10, పొట్ల-20, అరటికాయ-7/6, చామదుంప-32, అల్లం-118, మునగ-5/6, ఆకుకూరలు (కట్ట)-3, కంద-40, బీట్ రూట్-32, కీరదోస-40, బీన్స్-115, క్యాప్సికమ్-54, చింతకాయలు-70, నిమ్మ (డజను)-48/60, కొత్తిమీర-12/24, పుదీనా-5/15, ముల్లంగి-6/7, పచ్చిమామిడి-8/10. (నిన్నటివి). నగరంలోని రైతుబజార్లలో ఈ ధరలు (రూ.ల్లో) వర్తిస్తాయి. **- న్యూస్‌టుడే, విజయవాడ రైతు బజారు**

పెళ్లి సంబంధాల కోసం చూస్తున్నారా వీరశైవ లింగాయత్ జంగమ కుల అవివాహితులకు సువర్ణావకాశం

నేడు వీరశైవ లింగాయత్ జంగమ కుల వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి, నేడు **వీరశైవ లింగాయత్ జంగమ కుల** అవివాహిత వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. **విజయవాడ ఆటోనగర్‌లోని స్టాలిన్ కార్పొరేట్ బిల్డింగ్, బి బ్లాక్, 3వ అంతస్తులోని ఈనాడు కార్యాలయం వేదిక**గా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. వివాహం కోసం ఎదురుచూస్తున్న వారు, సంబంధిత కుటుంబీకులు **నేడు (3 మే 2026)** ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ చేయదలచిన వధూవరుల బయోడేటా, ఫొటోలు క్రింద తెలిపిన ఫోన్ నెంబర్లకు సంప్రదించి వాట్సాప్ ద్వారా పంపవచ్చు.

మరిన్ని వివరాలకు: 95501 28306 & 92475 28829

ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు.

కళాంజలిలో న్యూ ట్రెండింగ్ కలెక్షన్స్

లబ్బీపేట(విజయవాడ సిటీ), న్యూస్‌టుడే: నాణ్యమైన వస్త్రాలను అందిస్తూ వినియోగదారుల ఆదరణ, అభిమానాన్ని పొందుతున్న ఎంజీ రోడ్డులోని కళాంజలిలో బాగా ట్రెండింగ్‌లో ఉన్న డిజైన్ల వస్త్రాలు అందుబాటు ధరల్లో లభిస్తున్నాయి. సల్వార్ సూట్స్ విభాగంలో మల్ చందేరి, మల్ కాటన్, కాటన్, రోమన్ సిల్క్, ఫ్యాబ్రిక్స్‌పై ఫ్లోరల్, జామ్‌దానీ ప్రింటింగ్‌లో ఆకట్టుకుంటున్నాయి. రెగ్యులర్, పార్టీవేర్ వస్త్రాలు కూడా అందుబాటులో ఉన్నాయి. ప్రీమియం ఫ్యాబ్రిక్స్‌పై మోడరన్ డిజైన్లు మీ అందాన్ని మరింత రెట్టింపు చేస్తాయి. సల్వార్ సూట్స్, చుడీదార్ల కొనుగోళ్లపై రాయితీ ఇస్తున్నారు. వేసవిలో అనువుగా ఉండే కాటన్ డ్రస్సులు, కుర్తీలు, డ్రస్సు మెటీరియల్స్ రాయితీపై అందిస్తున్నారు. వివాహ శుభకార్యాలకు పార్టీవేర్, లెహంగా, క్రాప్‌టాప్స్, లాంగ్ గౌన్లు అందబాటు ధరల్లో లభిస్తున్నాయి. ఈ అవకాశాన్ని వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

హత్య కేసు దర్యాప్తు ముమ్మరం

మధురానగర్, న్యూస్‌టుడే : అజిత్‌సింగ్‌నగర్ పైపుల రోడ్డులోని ఒక బార్ వద్ద శుక్రవారం జరిగిన హత్య కేసు దర్యాప్తు ముమ్మరం చేశారు. మద్యం మత్తులో ఇద్దరి మధ్య ఏర్పడ్డ చిన్నపాటి ఘర్షణ.. గొడవకు దారి తీసింది. గురుమూర్తి అనే యువకుడు దుర్గాప్రసాద్‌పై దాడి చేసి కొట్టాడు. తర్వాత వెనక్కి తోయడంతో.. అతడు కింద పడిపోయి మృతి చెందాడు. దీనిపై హత్య కేసు నమోదు చేసినట్లు అజిత్‌సింగ్‌నగర్ సీఐ చంద్రశేఖర్ తెలిపారు. నిందితుడిని అదుపులోకి తీసుకున్నట్లు విశ్వసనీయంగా తెలిసింది. ఘటనకు సంబంధించిన సీసీ టీవీ ఫుటేజీని పోలీసులు సేకరించినట్లు సమాచారం. కాగా వీరిద్దరికి గతంలో ఏమైనా పరిచయం ఉందా? అనే దానిపై దృష్టి పెట్టారు. మరో వైపు గురుమూర్తి నేరచరిత్ర గురించి ఆరా తీశారు. ఏ విధమైన నేర చరిత్ర లేదని పోలీసుల ప్రాథమిక దర్యాప్తులో తేలింది. హత్య ఏ విధంగా జరిగిందనే కోణంలో రికార్డును సిద్ధం చేస్తున్నారు. ఒకటి రెండు రోజుల్లో నిందితుడిని అరెస్టు చేస్తారని అధికారులు వెల్లడించారు.

తెదేపా సీనియర్ నేత వల్లభనేని బాబూరావు మృతి

ఉమ్మడి జిల్లా పార్టీ అధ్యక్షుడిగా కష్టకాలంలో సేవలు

బాబూరావు (పాతచిత్రం)

గుడ్లవల్లేరు, న్యూస్‌టుడే: ఉమ్మడి కృష్ణా జిల్లా తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత, ఆ పార్టీ ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షుడు వల్లభనేని బాబూరావు(83) శనివారం తెల్లవారుజామున గుడ్లవల్లేరులోని స్వగృహంలో మృతి చెందారు. శుక్రవారం సీఎం చంద్రబాబు స్వయంగా ఆయన ఇంటికి వెళ్లి పరామర్శించడం గమనార్హం. గత నెలన్నరగా ఊపిరితిత్తుల సమస్యతో విజయవాడలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆయనను కొద్ది రోజుల కిందట ఇంటికి తీసుకురాగా శనివారం తెల్లవారుజామున 2 గంటలకు మృతిచెందారు. ఆయనకు భార్య సత్యవతి, కుమారుడు కృష్ణకుమార్, కుమార్తె భాగ్యలక్ష్మి ఉన్నారు. మృదుస్వభావి, స్నేహశీలిగా పేరున్న ఆయన గుడ్లవల్లేరులో తొలుత ధాన్యపు మిల్లు యజమానిగా ఉమ్మడి రాష్ట్రంలో గుర్తింపు పొందారు. ఎన్టీఆర్‌ను నాదెండ్ల పదవీచ్యుతుడిని చేయడంతో తెదేపా అభిమానిగా ఆయన తీవ్రంగా స్పందించారు. ఉమ్మడి రాష్ట్రంలో నిర్వహించిన ప్రజాస్వామ్యపరిక్షణ ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్నారు. ఇలా ఎన్టీఆర్ దృష్టిలో పడిన ఆయన తొలుత గుడ్లవల్లేరు మండల తెదేపా అధ్యక్షుడిగా పనిచేశారు. 1989 కష్టకాలంలో నాలుగున్నరేళ్లు ఉమ్మడి కృష్ణా జిల్లా అధ్యక్షుడిగా పని చేసి ఎన్టీఆర్ మన్ననలు పొందారు. బాబూరావు చిత్తశుద్ధిని గమనించిన ఎన్టీఆర్ 1987లో నాటి కృష్ణా జడ్పీ ఛైర్మన్ పిన్నమనేని కోటేశ్వరరావుపై పోటీకి నిలపగా ఓటమి చెందారు. 1989 శాసనసభ ఎన్నికల్లో బాబూరావును ముదినేపల్లి ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎన్టీఆర్ నిలిపారు. అప్పుడు రంగా హత్యానంతర పరిణామాలతో ఓటమి చవిచూశారు. అనంతరం జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడి పదవి కట్టబెట్టారు. విజయపాల సమితిని తెదేపా పరం చేయడంతో ఆదిలో ఆయన చూపిన పోరాటం, పట్టు ఇప్పటికీ కొనసాగుతోంది.

పలువురి తెదేపా నేతల రాక.. బాబూరావు మృతిచెందారని తెలిసిన వెంటనే ఉమ్మడి జిల్లా నుంచి పలువురు నేతలు గుడ్లవల్లేరు తరలివచ్చారు. విజయవాడ, పెడన ఎమ్మెల్యేలు గద్దె రామ్మోహన్‌రావు, కాగిత కృష్ణప్రసాద్, జడ్పీ మాజీ ఛైర్మన్, ఎన్టీఆర్ జిల్లా తెదేపా అధ్యక్షురాలు గద్దె అనూరాధ, విజయ డెయిరీ ఛైర్మన్ చలసాని ఆంజనేయులు, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ రావి వెంకటేశ్వరరావు, బీసీ నాయకులు కొనకళ్ల బుల్లయ్య, ఏఎంసీ ఛైర్మన్ పొట్లూరి రవికుమార్, మండల తెదేపా అధ్యక్షులు పోలవరపు వెంకట్రావు, భాజపా రాష్ట్రనాయకులు రామినేని వెంకటకృష్ణ, సీనియర్ తెదేపా నేత కొసరాజు బాపయ్యచౌదరి, ఎస్ఈఆర్ఎం విద్యాసంస్థల ఛైర్మన్ వల్లభనేని వెంకట్రావు, సంత ఛైర్మన్ వల్లభనేని సుబ్బారావుచౌదరి, జిల్లా, మండలంలోని పలువురు తెదేపా నేతలు పెద్దఎత్తున తరలివచ్చి నివాళులర్పించారు. సాయంత్రం ఆయన మృతదేహానికి ఊరేగింపు, అనంతరం అంత్యక్రియలు నిర్వహించారు.

నేత్రదానం.. బాబూరావు రెండు నేత్రాలను ఎల్వీప్రసాద్ ఆసుపత్రికి దానం చేశారు. తాడిగడపలోని ఆసుపత్రి నిపుణులు వచ్చి కుటుంబ సభ్యుల అనుమతితో రెండు కార్నియాలను సేకరించి తీసుకెళ్లారు.

పాడె మోస్తున్న రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ రావి వెంకటేశ్వరరావు. చిత్రంలో ఎమ్మెల్యే గద్దె రామ్మోహనరావు, ఇతర తెదేపా నేతలు

యువతి స్నానం చేస్తుంటే.. తొంగి చూశారు.!

సూర్యారావుపేట, న్యూస్‌టుడే : ఓ యువతి స్నానం చేస్తుండగా కిటికీలో నుంచి చూసిన ఇద్దరు యువకులపై సూర్యారావుపేట పోలీసులు శుక్రవారం రాత్రి కేసు నమోదు చేశారు. విజయనగరానికి చెందిన ఒక యువతి సూర్యారావుపేటలోని ఒక కోచింగ్ సెంటరులో శిక్షణ తీసుకుంటోంది. సీతారాంపురంలోని ఒక హాస్టల్‌లో ఉంటూ.. రోజూ కోచింగ్‌కు వెళ్లి వస్తోంది. శుక్రవారం రాత్రి 9.45 గంటల సమయంలో బాత్‌రూంలో స్నానం చేస్తుండగా.. కిటికీ వద్ద ఎవరో నిలబడినట్లు గుర్తించింది. వెంటనే బయటకు వచ్చి చూడగా.. పక్క బిల్డింగ్‌లో ఉండే వినయ్‌కుమార్‌గా తేలింది. అతనితో పాటు సతీష్ అనే మరో యువకుడు ఉన్నట్లు గుర్తించారు. వెంటనే యువతి కేకలు వేయడంతో.. అక్కడ నుంచి పారిపోయారు. శుక్రవారం రాత్రి సూర్యారావుపేట పోలీసులకు ఫిర్యాదు చేయగా.. వారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

30 ఎకరాల్లో మొక్కజొన్న పంట దగ్ధం

జగ్గయ్యపేట గ్రామీణం, వత్సవాయి న్యూస్‌టుడే: వత్సవాయి మండలం దబ్బాకుపల్లి గ్రామ రెవెన్యూలోని బిళ్ల చెరువు సమీపంలో 30 ఎకరాల మొక్కజొన్న పంట అగ్నికి ఆహుతైంది. కౌలురైతు తూముల అప్పారావు 30 ఎకరాల భూమి కౌలుకు తీసుకొని మొక్కజొన్న సాగు చేస్తున్నారు. ఇటీవల వచ్చిన గాలులకు పంట వాలిపోవడంతో మిషన్‌తో కోయడానికి వీల్లేక కూలీలతో కోయించి పొలంలో కుప్పగా వేశారు. సమీప పొలంలో ఎవరో చెత్తకు నిప్పు పెట్టగా.. అది గాలికి అప్పారావు పొలంలోని కుప్పపై పడి అగ్నిప్రమాదం సంభవించింది. దీంతో 800 క్వింటాళ్ల మొక్కజొన్న పంటలో సుమారు 650 క్వింటాళ్లు కాలిపోవడంతో అప్పారావుకు తీవ్ర నష్టం సంభవించింది. అగ్నిమాపక యంత్రం, జేసీబీ, డోజర్‌ల సహాయంతో సుమారు 150 క్వింటాళ్ల పంటను రైతు కాపాడుకున్నారు. అప్పు చేసి ఎంతో కష్టపడి పండించిన పంట కళ్లముందే బూడిద కావడంతో రైతు తీవ్ర ఆవేదన చెందుతున్నారు. ప్రభుత్వం తనను ఆర్థికంగా ఆదుకోవాలని, నష్టపరిహారం అందించాలని అప్పారావు కోరారు. 30 ఎకరాలకు కౌలు, పెట్టుబడితో కలిపి అప్పు చేసి సుమారు రూ.20 లక్షలు వరకు ఖర్చు పెట్టినట్లు అప్పారావు తెలిపారు.

బ్రాయిలర్ ధరలు (కిలో కీ రూ.లలో)

చెన్నకొడ: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -123 రిటైల్ ధర 150 చికెన్ విత్ స్కిన్ - 218 చికెన్ స్కిన్‌లెస్ - 248.
అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 145, 154, 165 చికెన్ విత్ స్కిన్ - 280 చికెన్ స్కిన్‌లెస్ - 290.

కాలిపోతున్న పంట

సరిహద్దులు చూపారు

జుజ్జూరులో హిందూ శ్మశానవాటికను సర్వే చేస్తున్న రెవెన్యూ సిబ్బంది

వీరులపాడు, న్యూస్‌టుడే: ఆక్రమణలకు గురైన జుజ్జూరు హిందూ శ్మశానవాటికకు ఎట్టకేలకు రెవెన్యూ అధికారులు హద్దులు చూపారు. 'వల్లకాడునూ.. వదలరంతే..!' శీర్షికతో ఏప్రిల్ 26న 'ఈనాడు'లో కథనం ప్రచురితమైంది. దీనిపై రెవెన్యూ, పంచాయతీ అధికారులు స్పందించారు. రెవెన్యూ అధికారులు రోవర్ సహాయంతో ఫ్లెగ్స్ పెట్టి పంచాయతీ కార్యదర్శికి హద్దులు చూపారు. వెంటనే పోలీసుల పర్యవేక్షణలో పంచాయతీ అధికారులు అగర్లతో రంధ్రాలు వేయించి సిమెంట్ పిల్లర్లను నిర్మించారు. జుజ్జూరులోని 354-1 సర్వే నంబరులో 6.82 ఎకరాల హిందూ శ్మశానవాటికలో సుమారు రూ.3 కోట్ల విలువైన 6 ఎకరాల భూమి ఆక్రమించి సొంత పొలాల్ల గట్లు వేసి సాగు చేసుకుంటున్నారు. దీనిపై 'ఈనాడు'లో కథనం రావడంతో అధికారుల స్పందించి హద్దులు ఏర్పాటు చేశారు.

ధరలు ఆశాజనకం.. సాగుకు ప్రోత్సాహం

గరిష్ఠ ధర అధిగమించిన పామాయిల్ ● టన్ను రూ. 23,656

మైలవరం, న్యూస్‌టుడే

పామాయిల్ గత గరిష్ఠ ధరను దాటేసింది. కరోనా అనంతరం పెరిగిన సాగు విస్తీర్ణానికి తోడు ఆశాజనక ధరలు లభిస్తుండడంతో రైతుల్లో ఆశలు పెరుగుతున్నాయి. మామిడి పంట ఢీలా పడుతుంటే, వాటిని నరికి కొత్తగా పామాయిల్ దిశగా అడుగులు వేస్తున్న అన్నదాతలకు తాజా ధర ఉత్సాహాన్నిస్తోంది. మూడేళ్లుగా జిల్లా వ్యాప్తంగా పామాయిల్ సాగు గణనీయంగా పెరుగుతూ వస్తోంది. కూటమి ప్రభుత్వం వచ్చాక నర్సరీల్లో పెద్ద సంఖ్యలో మొక్కలు అందుబాటులోకి వచ్చాయి. పైగా వాటిని ఉచితంగా అందిస్తుండడంతో అనూహ్యంగా సాగు విస్తీర్ణం పెరిగింది. ప్రస్తుతం జిల్లా వ్యాప్తంగా సాగు 15 వేల ఎకరాలకు చేరింది. ఈ ఏడాదిలోనే సుమారు 6,150 ఎకరాల్లో సాగు విస్తీర్ణం పెరిగినట్లు ఉద్యాన శాఖ అధికారులు చెబుతున్నారు. దానికి తగ్గట్టుగానే నాలుగు నెలలుగా గెలల ధరలు ప్రతి నెలా టన్నుకు కనీసం రూ.1000 వరకు పెరుగుతోంది.

టన్ను ధర ఇలా.. (రూ.ల్లో)	
జనవరి	19,850
ఫిబ్రవరి	21,546
మార్చి	22,936
ఏప్రిల్	23,656

పాత ధరను దాటేసింది..

2022లో టన్ను రూ.23,467ల రికార్డు స్థాయి ధర పలకడంతో పామాయిల్ సాగుపై ఒక్కసారిగా రైతుల్లో మక్కువ మొదలైంది. ఏ పంట సాగు చేసినా తక్కువ ఆదాయం, లేదంటే అప్పులు పాలవడమే తంతుగా మారిన తరుణంలో ఊహించని ధరలు వారిలో ఉత్సాహాన్ని నింపింది. దాన్ని మరింత పెంచుతూ తాజాగా ఆయిల్ తయారీ సంస్థ ప్రకటించిన టన్ను రూ.23,656ల ధర వెనుదిరిగి చూడాల్సి లేదన్న భరోసా కల్పిస్తోంది. గత నెలలోనే రికార్డు స్థాయి ధరకు దగ్గరగా వచ్చినా దాటుతుంతో లేదోనన్న సందేహం ఉండేది. కానీ తాజాగా ధర ప్రకటన సందేహాలను పటాపంచలు చేసింది. తెలంగాణ ఆయిల్‌ఫెడ్‌కు అనుగుణంగా ఆంధ్రాలోనూ ధర దూసుకెళ్తోంది. కరోనా సమయంలోనే గరిష్ఠ ధర రికార్డును అధిగమిస్తుందని అంతా భావించినా ఏప్రిల్‌లోనే సాకారం కావడంతో మేలో మరింత పెరుగుతుందని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

చెట్టు నుంచి గెల సేకరిస్తున్న రైతు

విజయవాడ నగరపాలక సంస్థ

సర్కిల్ - 2 కార్యాలయము, పట్టణ ప్రణాళికా విభాగము

తేది: 02-05-2026

విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని 1వ వార్డు, గుణదల ప్రాంతం, ఆర్.ఎస్.నెం. 62/3C, 4Bలో గల భూములకు సంబంధించి ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం గుణదల ప్రాంతంలో గుర్తించబడిన అనధికార లే-అవుట్‌లకు ఇన్-ప్రిన్సిపల్ లే-అవుట్ ప్యాటర్న్‌లు (IPLP) ను సిద్ధం చేయడం జరిగినది.

ఈ ఇన్-ప్రిన్సిపల్ లే-అవుట్ ప్యాటర్న్‌లు ప్లాన్‌లను ప్రజల పరిశీలనార్థం మా కార్యాలయ నోటీసు బోర్డు మరియు సచివాలయ నోటీసు బోర్డు నందు ప్రదర్శించటం జరిగినది. కావున సంబంధిత ప్రజలు ఈ లే-అవుట్ ప్లాన్‌ను పరిశీలించి తమకు ఏవైనా అభ్యంతరాలు మరియు సూచనలు, సలహాలు ఈ నోటీసు ప్రకటించిన తేదీ నుండి 15 రోజులు గడువులోగా కార్యాలయ పనివేళలయందు అనగా ఉదయం 10.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు సంబంధిత కార్యాలయం నందు అధికారులను ప్రత్యక్షంగా కలిసి తమ వినతిపత్రాలను సమర్పించవచ్చునని తెలియజేయడమైనది.

Sl.No.	IPLP.No.	RS.No.	Area of the Locality
1	IPLP2020/VJA/000231	62/3C, 4B	Gunadala

Sd/- COMMISSIONER

నిస్వార్థ సేవలకు గుర్తింపు

అవార్డు అందజేస్తున్న వీఎంసీ ఏసీపీ మోహన్‌బాబు, సంస్థ సభ్యులు దుర్గ, రవికిరణ్, సీత తదితరులు

పటమట, న్యూస్‌టుడే: ఆర్ట్ ఆఫ్ లివింగ్ సంస్థ స్థాపించి 45 ఏళ్లు పూర్తయిన సందర్భంగా సంస్థ వ్యవస్థాపకులు రవిశంకర్ 70వ జన్మ దినోత్సవాన్ని పురస్కరించుకుని పటమటలోని ఫన్‌టైం క్లబ్‌లో అవార్డు ప్రదానోత్సవం నిర్వహించారు. సమాజంలో గుర్తింపు లేకుండా సేవలందిస్తున్న నిస్వార్థ సేవకులను సన్మానించేందుకు ఈ కార్యక్రమం నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. పలు జిల్లాల నుంచి ఎనిమిది మంది ప్రతిభావంతులకు అవార్డులు అందజేశారు. విజయవాడకు చెందిన సుదీక్షన్ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు చిగురుపాటి విమల(సేవా రంగం), మద్దినేని ఉమా మహేష్(అంతర్జాతీయ షూటింగ్ క్రీడాకారుడు), అయిక రాజు(ఎయిడ్స్ బాధితులకు సేవ), కర్రి రామారెడ్డి(సేవా రంగం), అర్జి బాలకృష్ణ(క్రీడలు), సత్యనారాయణ మూర్తి(సేవా రంగం), నిశ్శంకర రవికుమార్(క్రీడలు), సూరే వెంకటేశ్వర్లు(సేవా రంగం)లు తమ రంగాల్లో చేసిన కృషికి సన్మానించి బహుమతులు ప్రదానం చేశారు. వీఎంసీ ఏసీపీ మోహన్‌బాబు ముఖ్యఅతిథిగా హాజరై అవార్డులు అందజేశారు. సంస్థ టీచర్ దుర్గ మాట్లాడుతూ సంస్థ ద్వారా ఇప్పటి వరకు 70 నదులను పునరుజ్జీవింపజేసి అనేక ఉచిత పాఠశాలలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. సంస్థ అపెక్స్ బాడీ సభ్యులు సీత, రవి కిరణ్, రాజేంద్ర ప్రసాద్ కూరపాటి, టీచర్లు శ్రీనివాసరాజు, దుర్గా, బొబ్బ రాణి, కోగంటి సుశీల, వాలంటీర్లు పాల్గొన్నారు.

రెండు రోజుల్లో రూ.అర కోటి జమ

పంచాయతీల్లో ఇంటి పన్ను రాయితీ

ఎన్టీఆర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే

ఇప్పటి వరకు పురపాలక సంఘాలు, నగర పాలక సంస్థల్లో అమల్లో ఉన్న ఇంటి పన్ను రాయితీ విధానాన్ని గ్రామ పంచాయతీలకూ విస్తరించారు. 'ఎర్లీ బర్డ్ ట్యాక్స్' కింద ఈనెల ఒకటో తేదీ నుంచి 31 వరకు గ్రామాల్లో ఇంటి పన్నులు చెల్లిస్తే.. 5 శాతం మేర రాయితీ లభిస్తుంది. డబ్బు ఆదా అవుతున్న క్రమంలో శుక్ర, శనివారాల్లో జిల్లాలో రూ. 49,68,896 (సుమారు రూ.50 లక్షలు) ఇంటి పన్ను పంచాయతీలకు జమ అయింది. తొలి రోజు ఈ కార్యక్రమాన్ని నగరంలోని కలెక్టరేట్‌లో కలెక్టర్ జి.లక్ష్మీశ ప్రారంభించారు.

జగ్గయ్యపేట మండలంలో రూ. 25 లక్షలు.. పథకం ఆరంభించిన తొలి రోజున జగ్గయ్యపేట గ్రామీణ మండలంలోని 19 పంచాయతీల నుంచి రూ.25,09,

తిరువూరు

• తిరువూరు • మైలవరం

శేషాచల శ్రీనివాసునికి విశేషాలంకరణ

ప్రత్యేకాలంకరణలో స్వామివారు

గంపలగూడెం, న్యూస్‌టుడే : మెట్టగుట్టలోని శేషాచల శ్రీనివాస స్వామికి శనివారం అర్చకులు విశేషాలంకరణతో పూజలు నిర్వహించారు. వివిధ గ్రామాలకు చెందిన భక్తులు పాల్గొని స్వామి వారిని దర్శించుకుని మొక్కులు చెల్లించారు. గుడి కమిటీ సభ్యులు ఏర్పాట్లు పర్యవేక్షించారు.

గరుడ వాహన సేవ.. తిరువూరు: వైశాఖ పౌర్ణమి సందర్భంగా తిరువూరు శ్రీవెంకటాచల స్వామికి గరుడ వాహన సేవ నిర్వహించారు. అర్చకులు స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. పలువురు భక్తులు పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

వైభవంగా వెంకటేశ్వర స్వామి కల్యాణం

ఇబ్రహీంపట్నం గ్రామీణం, న్యూస్‌టుడే : జూపూడి గ్రామంలోని వెంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం స్వామి వారి కల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు చేపట్టిన సహపంక్తి భోజన కార్యక్రమంలో భక్తులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామి వారి అన్నప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమంలో తెదేపా నేత జంపాల సీతారామయ్య, పలువురు కూటమి నాయకులు పూజా కార్యక్రమాల్లో పాల్గొని భక్తులకు భోజనం వడ్డించారు.

వాగ్గేయకారుడు అన్నమాచార్యులకు నివాళి

గంపలగూడెం, న్యూస్‌టుడే : మండలంలోని పెనుగొలను గ్రంథాలయంలో శనివారం ప్రముఖ వాగ్గేయకారుడు తాళ్లపాక అన్నమాచార్యుల జయంతి నిర్వహించారు. ఆయన చిత్రపటానికి విద్యార్థులు, పాఠకులు పూలమాల వేసి నివాళులర్పించారు. అన్నమయ్య దక్షిణాపథంలో భజన సాంప్రదాయానికి ఆద్యుడని, 32 వేల సంకీర్తనలు రచించారని వక్తలు తెలిపారు.

ఇళ్ల గణనకు ఏర్పాట్లు పూర్తి

గుంటుపల్లిలో గృహాల మ్యాపింగ్ పరిశీలిస్తున్న అధికారులు, సిబ్బంది

ఇబ్రహీంపట్నం గ్రామీణం : ఇబ్రహీంపట్నం గ్రామీణ మండలంలో జనగణన-27లో భాగంగా ఇళ్ల గణన ప్రారంభమైంది. శుక్రవారం పింఛన్ల పంపిణీ వల్ల కార్యక్రమాన్ని శనివారం ఆరంభించారు. ఈ సందర్భంగా మండల గణంక శాఖ అధికారిణి గీతాంజలి మాట్లాడుతూ మండల పరిధిలో ఇళ్ల గణనకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు.

వంతెనల నిర్మాణం.. ఇంకెంత కాలం?

• వర్షాకాలంలో ఉప్పొంగుతున్న వాగులు • స్తంభిస్తున్న రాకపోకలు

ఇబ్రహీంపట్నం గ్రామీణం, గుంటుపల్లి, న్యూస్‌టుడే

వానొచ్చె... వరదొచ్చె... ఏటా అవస్థలు తెచ్చె అన్నచందనంగా మారింది ఇబ్రహీంపట్నం గ్రామీణ మండలం పరిస్థితి. దీంతో భారీ వర్షాలు, తుపాన్ల సమయంలో గ్రామాల నుంచి జాతీయ రహదారి వద్దకు రాకపోకలు నిలిచిపోతున్నాయి. గ్రామీణ రోడ్ల నుంచి ఏ మార్గంలోనైనా జాతీయ రహదారికి వెళ్లాలంటే మధ్యలో వాగులు అడ్డొస్తున్నాయి. ప్రజలకు ఇక్కట్లు తెచ్చి పెడుతున్నాయి. చాలా ఏళ్ల కిందట గోడలు లేని వంతెనలను లోతుగా నిర్మించడంతో ఈ పరిస్థితి వచ్చింది. లోలెవల్ వంతెనల స్థానంలో హైలెవల్ వారధులు నిర్మిస్తేనే భవిష్యత్తుకు ముప్పు తప్పుతుందని బాధిత గ్రామస్థులు చెబుతున్నారు.

హామీల అమలు ఏది?

ఎన్నికలప్పుడు అన్ని రాజకీయ పార్టీల నేతలు, వారికి మద్దతుగా ప్రచారానికి వచ్చిన వారు వాగులపై హైలెవల్ వంతెనలు నిర్మిస్తామని హామీలు ఇస్తున్నారు. ఆ తర్వాత పట్టించుకున్న వారే లేరని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఖరీఫ్‌లో వర్షాల తీవ్రత ఎక్కువగా ఉండి వాగుల పరివాహక ప్రాంతాల్లో పంట చేలు రోజులుగా నీటిలో మునిగి పంట నష్టం అధికంగా ఉంటుందని రైతులు వాపోతున్నారు. వేసవిలో లోలెవల్ వంతెనలపై పాలకులు, ప్రభుత్వం దృష్టి సారించి వర్షాకాలం లోపు సమస్య పరిష్కరించాలని కోరుతున్నారు.

దాములూరు-చిలుకూరు-కాచవరం మార్గంలో చిలుకూరు వద్ద ఏనుగుగడ్డ వాగుకు వరద వస్తే సుమారు అయిదు గ్రామాలకు రాకపోకలు నిలుస్తాయి. వాగు పరివాహక ప్రాంతంలోని వరి, చిరు ధాన్య పంటలు నీట మునిగాయి.

జూపూడి వద్ద చిన్నలంక, పెద్ద లంకల వద్ద కృష్ణానది పాయల మధ్య లంకవాసులు ఏర్పాటు చేసుకున్న తూముల దారి ప్రతి ఏటా కొట్టుకుపోతోంది. దీంతో రోజులుగా రాకపోకలకు అంతరాయం ఏర్పడుతోంది. నిత్యావసరాలతో పాటు అనారోగ్యంతో బాధపడేవారు జూపూడి వద్ద జాతీయ రహదారిని చేరుకోవాలంటే ఇబ్బందులు పడుతున్నారు. అత్యవసర పరిస్థితుల్లో పడవలపై ఇబ్రహీంపట్నం ఫెర్రీకి చేరుకొని అక్కడి నుంచి అవసరమైన ప్రాంతాలకు ప్రజలు వెళ్తున్నారు.

మూలపాడు, జూపూడి శివారులో ఇబ్బడివాగుపై నిర్మించిన లోలెవల్ వంతెనపై నుంచి నాలుగైదుల అడుగుల ఎత్తు వరద నీరు ప్రవహిస్తుంది. దీంతో సడక్ రోడ్డులో రాకపోకలకు ఇబ్బందులు తప్పడం లేదు. వందల ఎకరాల్లో వరి నీట మునుగుతుంది.

ఆసుపత్రిలో పింఛన్ అందజేత

జి.కొండూరు, న్యూస్‌టుడే : కుంటముక్కలకు చెందిన తాళ్లూరి ఆదిలక్ష్మి ఇటీవల అనారోగ్యానికి గురై మంగళగిరి ఎయిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ క్రమంలో వరుసగా రెండు నెలలు పింఛన్ అందుకోకపోవడం, మూడో నెల పింఛన్ తీసుకోక పోతే రద్దు అవుతోందని గ్రామానికి పీఏసీఎస్ అధ్యక్షుడు సుఖవాసి శ్రీహరి, ఇన్‌ఛార్జి తహసీల్దార్ విజయ్‌కుమార్ దృష్టికి సమస్యను తీసుకెళ్లి రెవెన్యూ ఉద్యోగి రవి సాయంతో మూడు నెలల పింఛన్ నగదును ఆమెకు ఆసుపత్రిలో అందజేశారు.

ప్రభుత్వ పాఠశాలల డిజిటల్ ప్రచారం

మైలవరం, న్యూస్‌టుడే : విద్యార్థుల ప్రవేశాలను పెంచుకోవడమే లక్ష్యంగా ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు డిజిటల్ ప్రచారానికి తెరలేపారు. తాజాగా ప్రకటించిన పదో తరగతి ఫలితాల్లో ఉత్తీర్ణత, అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థుల చిత్రాలతో కూడిన డిజిటల్ కరపత్రాలను తయారు చేయించారు. ఆన్‌లైన్ ప్రచారంలో భాగంగా ఎక్కువ సభ్యులున్న సామాజిక మాధ్యమ గ్రూపుల్లోనూ, స్థానిక గ్రూపుల్లోనూ, స్టేటస్‌లుగానూ ఉంచారు. మొత్తానికి గతానికి భిన్నంగా ప్రవేశాలకు సాగుతున్న ప్రచారం ప్రజలను ఆకట్టుకుంటోంది.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

తిరువూరు: 90329 22364, మైలవరం: 80085 74705

స్పందన: తిరువూరు 14వ వార్డులోని డ్రెయిన్లలో మట్టి, చెత్త పేరుకుందని స్థానికుడు కోటేశ్వరరావు సమస్యను 'ఈనాడు' మేమున్నాం.. మీకు తోడుగా ద్వారా అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన శానిటరీ అధికారి విజయ్ పారిశుద్ధ్య సిబ్బందిని పంపి పూడిక తీయించారు. - **తిరువూరు**

? రాఘవాపురంలో ముదిరాజ్ కాలనీలోని డ్రెయిన్లలో పూడిక పేరుకుంది. - **గోపి, స్థానికుడు** ✔ పరిశీలించి సిబ్బందిని పంపి పూడిక తీయిస్తాం. - **నాగబాబు, ఇన్‌ఛార్జి పంచాయతీ కార్యదర్శి – న్యూస్‌టుడే, రెడ్డిగూడెం**

కార్యకర్తల సంక్షేమానికి చర్యలు

సురేష్ కుటుంబ సభ్యులకు బీమా నగదు మంజూరు పత్రాలు ఇస్తున్న ఎమ్మెల్యే కృష్ణప్రసాద్

గొల్లపూడి, కొండపల్లి, న్యూస్‌టుడే : కార్యకర్తల సంక్షేమానికి తెదేపా కృషి చేస్తుందని మైలవరం శాసన సభ్యుడు వసంత కృష్ణప్రసాద్ తెలిపారు. రోడ్డు ప్రమాదంలో చనిపోయిన ఇబ్రహీంపట్నానికి చెందిన తెదేపా బూత్ కన్వీనర్ ఎనికేపల్లి సురేష్ కుటుంబానికి మంజూరైన రూ.5 లక్షల బీమా పత్రాలను గొల్లపూడిలోని కార్యాలయంలో ఆయన శనివారం అందజేశారు. కార్యకర్తలకు సీఎం చంద్రబాబు, తెదేపా జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ అండగా ఉంటున్నారని చెప్పారు. కొండపల్లి మున్సిపల్ ఛైర్మన్ చిట్టిబాబు, నాయకులు పాల్గొన్నారు

మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి

మాట్లాడుతున్న కలెక్టర్ లక్ష్మీశ

గొల్లపూడి, న్యూస్‌టుడే : ప్రతి కుటుంబం నుంచి ఒక మహిళ పారిశ్రామికవేత్తగా ఎదగాలని కలెక్టర్ జి. లక్ష్మీశ సూచించారు. రైజ్ ఆధ్వర్యంలో గొల్లపూడిలోని డీఆర్‌డీఏ కార్యాలయంలో స్వయం సహాయక సంఘాల మహిళలతో సమావేశాన్ని శనివారం నిర్వహించారు. మహిళల్లో నైపుణ్యం, సృజనాత్మకతను పెంపొందించేందుకు చర్యలు చేపడుతున్నట్లు కలెక్టర్ తెలిపారు. పారిశ్రామికవేత్తలుగా ఎదిగేందుకు మహిళలకు శిక్షణ, రుణ సదుపాయం అందిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ ఏఎన్‌వీ నాంచారరావు, రైజ్ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

రైతులు నష్టపోకుండా ధాన్యం కొనుగోలు చేద్దాం

సమావేశంలో ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాసరావు

గంపలగూడెం, న్యూస్‌టుడే: నియోజకవర్గంలోని ధాన్యం రైతులకు సేవలందించడంలో వైఫల్యం కన్పిస్తోందని తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు ఆవేదన చెందారు. దాళ్వా పంట కొనుగోళ్లలో అన్నదాతలకు అన్యాయం జరుగుతోందని వాపోయారు. అధికారులు రాజకీయ ఒత్తిడులకు తలవంచి నాయకులకు గోనె సంచులు, లారీలు సరఫరా చేస్తున్నారన్నారు. కొందరు నేతలు అవసరం లేకున్నా గోనె సంచులను తమ ఇళ్లలో నిల్వ చేసుకున్నారని ఆరోపించారు. వాతావరణ మార్పుల దృష్ట్యా అధికారులు సమన్వయంతో పని చేస్తూ వివక్ష లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలని సూచించారు. స్థానిక ఎంపీడీవో మండల అధ్యక్షురాలు జి.శ్రీలక్ష్మి అధ్యక్షతన శనివారం జరిగిన సర్వసభ్య సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రైతులు సంచులు, రవాణా వాహనాలపై ప్రశ్నిస్తుంటే సమాధానం చెప్పలేని పరిస్థితి ఉందన్నారు. గ్రామ పంచాయతీల్లో నిధులు దుర్వినియోగం చేయకుండా ప్రత్యేకాధికారులు, పంచాయతీ కార్యదర్శులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎవరో చెప్పారని పంచాయతీ డబ్బును రూ. 10 ఖర్చు చేసి రూ.100 తీసుకున్నా, అసలు ఖర్చు చేయకుండా తీసుకున్నా అధికారులే బాధ్యత వహించాలన్నారు. రెండు నెలల తర్వాత పంచాయతీల్లోని నిధుల వినియోగంపై ఆరాతీస్తామని, ఏవైనా లోపాలు ఉంటే బాధ్యులపై చర్యలు ఉంటాయన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో పదిలో అత్యుత్తమ ఫలితాలు సాధించారని ఉపాధ్యాయులను అభినందించారు. జడ్పీటీసీ సభ్యుడు కె.శామ్యూల్, ఎంపీడీవో టి.సరస్వతి, ఎంపీటీసీలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

గంపలగూడెం : ప్రభుత్వం ఏర్పాటు చేసిన స్వచ్ఛ రథాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కె.శ్రీనివాసరావు కోరారు. మండల పరిషత్ కార్యాలయం వద్ద శనివారం నూతనంగా ఏర్పాటు చేసిన స్వచ్ఛరథాన్ని ఆయన ప్రారంభించారు.

లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

గంపలగూడెం, న్యూస్‌టుడే : మండలంలోని 14 గ్రామాల్లో 17 మంది లబ్ధిదారులకు శనివారం ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు ఆదేశంతో కూటమి నాయకులు రూ.3,52,484 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేశారు. బి.కృష్ణ, ఆర్.శ్రీరామ్, జి.వెంకటలక్ష్మి, ఎం.చైతన్య, ఎం.గోపి తదితరులు పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నం రింగు కూడలిలో విస్తరణ పనులు ఆరంభం

చిరు వ్యాపారులు, సీపీఎం నాయకులతో మాట్లాడుతున్న పోలీసు, పురపాలిక అధికారులు

కొండపల్లి, న్యూస్‌టుడే : ఇబ్రహీంపట్నం రింగుకూడలి ఫుట్‌పాత్‌లపైన ఉన్న ఆక్రమణలను జాతీయ రహదారుల సిబ్బంది శనివారం తొలగించారు. చిరు వ్యాపారులను అక్కడి నుంచి ఖాళీ చేయించడంతో వారికి మద్దతుగా సీపీఎం నాయకులు సంఘటనా స్థలానికి చేరుకొని వారికి అన్యాయం చేయవద్దని అధికారులను కోరారు. కమిషనర్ శ్రీనివాసులు, ఏసీపీ దుర్గారావు, సీఐ సుబ్రహ్మణ్యం వారితో మాట్లాడారు. స్వర్ణ ఫంక్షన్ హాల్ పక్కన స్థలాన్ని వ్యాపారులకు కేటాయించామని, చిరు వ్యాపారులందరూ అక్కడికే వెళ్లాలని స్పష్టం చేశారు. పురపాలిక ఛైర్మన్ చిట్టిబాబు మాట్లాడుతూ గ్రావెల్ తదితరాలు ఏర్పాటు చేసి వ్యాపారాలు చేసుకునేందుకు వీలుగా ఆ ప్రాంతాన్ని సోమవారానికి సిద్ధం చేస్తామన్నారు.

రాయనపాడు స్టేషన్ రోడ్డులో నిర్మాణాల తొలగింపు.. గొల్లపూడి, న్యూస్‌టుడే : రాయనపాడు రైల్వేస్టేషన్ రోడ్డులోని అక్రమ నిర్మాణాలను రైల్వే అధికారుల ఆదేశాల మేరకు జేసీబీతో శనివారం తొలగించారు. ఆర్‌పీఎఫ్ సిబ్బంది బందోబస్తు మధ్య తొలగింపు పనులు చేపట్టారు.

బస్సుల్లో అర్ధరాత్రి సోదాలు

లగేజీలను తనిఖీ చేస్తున్న సీఐ, ఎస్సైలు

మైలవరం, న్యూస్‌టుడే : పొరుగు రాష్ట్రాల నుంచి తీసుకువస్తున్న గంజాయి, మత్తు పదార్థాల రవాణాను అరికట్టడంలో భాగంగా శుక్రవారం అర్ధరాత్రి మండలంలోని బాడవ టోల్‌గేట్ వద్ద సీఐ కె.కిషోర్‌బాబు, ఎస్సై కె.సుధాకర్ ఆధ్వర్యంలో సోదాలు నిర్వహించారు. ఈ మేరకు ఒడిశా, ఛత్తీస్‌గఢ్ తదితర ప్రాంతాల నుంచి విజయవాడ వైపు వెళ్తున్న పలు ప్రైవేటు ట్రావెల్స్ బస్సులను ఆపి తనిఖీ చేశారు.

మట్టి మాఫియా మాయ.. కాసుల వేట!

భూగర్భ జలాలు అడుగంటి పోతాయని ప్రజల ఆందోళన

విస్సన్నపేట, న్యూస్‌టుడే

నరసాపురంలో అనుమతులు లేకుండా ట్రాక్టర్ల ద్వారా గ్రావెల్ తరలింపు

విస్సన్నపేట మండలంలో నిబంధనలు ఉల్లంఘించి మట్టి అక్రమ తవ్వకాలు యథేచ్ఛగా కొనసాగుతున్నాయి. పలు గ్రామాల్లోని చెరువులు, కుంటలు, అటవీ భూములు, కొండ గట్లు, ఎన్ఎస్పీ మేజర్ కాల్వ గట్లు, ప్రైవేట్, ప్రభుత్వ భూముల్లో కొందరు ప్రభుత్వ అనుమతులు తీసుకోకుండా జేసీబీలతో రాత్రి, పగలు అని తేడా లేకుండా మట్టి తవ్వకాలు చేస్తున్నారు. ట్రాక్టర్లు, లారీలు, టిప్పర్ల ద్వారా ఎన్టీఆర్, కృష్ణా జిల్లాలతో పాటు సరిహద్దులు దాటి ఏలూరు, పశ్చిమ గోదావరి, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాలకు అక్రమంగా తరలిస్తున్నారు. అక్రమార్కులు ఒక ముఠాగా ఏర్పడి దూరం మేరకు ట్రాక్టర్ మట్టిని రూ.1500 నుంచి రూ.2,500 వరకు, టిప్పర్ మట్టిని రూ.7,000 నుంచి రూ.12,000 వరకు విక్రయిస్తూ కాసులు పోగేసుకుంటున్నారు. ఇంత జరుగుతున్నా సంబంధిత అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. మండలంలోని నరసాపురం, పుట్రేల, విస్సన్నపేట కమ్మటూరు పరిధిలోని అమ్మవారి చెరువు, వేంపాడు మేజర్ కాల్వ గట్లు, కొండపర్వ గట్టు, అసైన్డ్, బంజరు భూముల్లో ప్రభుత్వ అనుమతులు, మైనింగ్ లీజులు లేకుండా మట్టిని తరలిస్తున్నారని ఆయా గ్రామాల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మట్టి అక్రమ రవాణాను అడ్డుకోవాలని రెవెన్యూ, ఇరిగేషన్, అటవీ, పోలీసు అధికారులను ప్రజలు కోరుతున్నారు.

విచారణ చేసి చర్యలు తీసుకుంటాం..

చెరువుల్లో మట్టి తవ్వకాలకు ప్రభుత్వం నుంచి ఎలాంటి అనుమతులు ఇవ్వలేదు. మట్టి అక్రమ తవ్వకాలపై తగిన విచారణ చేపడతాం. సంబంధిత వ్యక్తులపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటాం.

– **కె.లక్ష్మీకల్యాణి, తహసీల్దార్, విస్సన్నపేట మండలం**

తెదేపా బలోపేతానికి కృషి చేసిన కోడెల

శివప్రసాద్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న దేవినేని

రెడ్డిగూడెంలో మౌనం పాటిస్తూ..


మైలవరం ఎమ్మెల్యే కార్యాలయంలో..

గొల్లపూడి, న్యూస్‌టుడే: తెదేపా బలోపేతానికి కోడెల శివప్రసాద్ కృషి చేశారని మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు తెలిపారు. అసెంబ్లీ మాజీ స్పీకర్ కోడెల శివప్రసాద్ జయంతిని గొల్లపూడిలోని కార్యాలయంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా కోడెల చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పలువురు తెదేపా నాయకులు పాల్గొన్నారు.

రెడ్డిగూడెం, న్యూస్‌టుడే : రెడ్డిగూడెంలో నిర్వహించిన కార్యక్రమంలో తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షుడు పి.కిరణ్‌కుమార్ రెడ్డి, పలువురు తెదేపా నాయకులు పాల్గొన్నారు.

మైలవరం, న్యూస్‌టుడే: స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో గోపాలస్వామి, లితీష్, ప్రసాద్, వెంకట నారాయణ, జల్లికృష్ణ, బాబూరావు తదితరులు పాల్గొన్నారు.

ముందస్తు చెల్లింపులతో అయిదు శాతం ఆదా

మైలవరం, న్యూస్‌టుడే : ప్రస్తుత ఆర్థిక ఏడాదికి సంబంధించి ప్రజలు తమ ఇళ్ల పన్నును ముందస్తుగా చెల్లించడం ద్వారా అసలులో అయిదు శాతం రాయితీ లభిస్తుందని విజయవాడ డీఎల్పీవో రాఘవన్ తెలిపారు. శనివారం స్థానిక పంచాయతీలోని పలు ప్రాంతాల్లో ఆయన పర్యటించి, పలువురి నుంచి పన్ను చెల్లింపులు చేయించారు.

మామిడి రైతులను ఆదుకోవాలని వినతి

విస్సన్నపేట, న్యూస్‌టుడే : అకాల వర్షానికి పంట దెబ్బతిని మామిడి రైతులు తీవ్రంగా నష్టపోయారని విస్సన్నపేట కౌలు రైతు, రైతు సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు గద్దల రామకృష్ణ, పులిబళ్ల ఏడుకొండలు ఆవేదన వ్యక్తం చేశారు. కొండపర్వ, విస్సన్నపేట, తాతకుంట్ల, నరసాపురం, చంద్రుపట్ల, వేమిరెడ్డిపల్లిలో దెబ్బతిన్న పంటను నాయకులతో వారు పరిశీలించారు. మామిడి రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

ప్రథమ వర్ధంతి

ఆదర్శ గృహిణిగా కుటుంబ ఉన్నతికై శ్రమించిన మీరు మానుండి భౌతికంగా దూరమైనా మీ మధుర జ్ఞాపకాలు ఎల్లప్పుడూ మాతోనే ఉంటాయి. మీ పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తూ...

కీ॥శే॥ బసవనబోయిన మహాలక్ష్మి గారు
W/o. రామకోటయ్య (లేటు)
జననం: 1933 మరణం: 14-05-2025

కుమారులు: నాగేశ్వరరావు, కృష్ణారావు, వెంకటేశ్వరరావు, వెంకయ్యబాబు, ప్రసాద్
కోడళ్ళు: సీత్యవతి (లేటు), అనసూర్యమ్మ, పద్మావతి, పద్మశ్రీ, రమాదేవి
మరియు మనుమరాలు, అల్లుళ్ళు, మనుమలు, మనుమరాండ్రు

సంవత్సరీకరణ: ది. 03-05-2026 ఆదివారం జి.కొండూరు (మం) కట్టుబడిపాలెం గ్రామంలో మా స్వగృహము నందు జరుగును. కావున తెలియపరచడమైనది

చేపలు పట్టుకోవడాన్ని అడ్డుకున్న అధికారులు

నిర్వాహకుడితో మాట్లాడుతున్న చిన్నరాట్నాలు

విస్సన్నపేట, న్యూస్‌టుడే : చేపల చెరువు లీజుదారుడు పంచాయతీకి బకాయి నగదు చెల్లించకుండా చేపలు పట్టుకోవడాన్ని పంచాయతీ అధికారులు అడ్డుకున్నారు. స్థానిక కోనేరు చెరువులో చేపలు పెంచి, పట్టుకోవడానికి పలగాని మాధవరావు రూ.7,03,000 చెల్లించే ఒప్పందంతో 2023 నుంచి మూడేళ్లకు లీజుకు తీసుకున్నాడు. గడువు మీరినా పంచాయతీకి రూ.3,82,999 బకాయి చెల్లించకపోవడంతో అధికారులు నోటీసులు అందించినా లీజుదారుడు స్పందించలేదు. ఈ క్రమంలో మాధవరావు శనివారం చేపలు పట్టుకోవడానికి ప్రయత్నించాడు. విషయం తెలిసి ప్రత్యేక అధికారి చేకు చిన్నరాట్నాలు, ఈవో కేశవ హరికృష్ణ కుమార్ సిబ్బందితో వెళ్లి అడ్డుకున్నారు. ఎస్సై అర్జున్‌రాజు ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. పోలీసులు, గ్రామ పెద్దల సమక్షంలో లీజుదారుడు బకాయి చెల్లించడానికి కొంత గడువు కోరడంతో వివాదం సద్దుమణిగింది.

గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకుంటే మేలు

తిరువూరు, న్యూస్‌టుడే : తిరువూరు పట్టణ గ్రంథాలయంలో నిర్వహిస్తున్న వేసవి శిక్షణ తరగతులకు స్థానిక ఎమ్మెల్యే కె.శ్రీనివాసరావు, ఉమ్మడి జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ ఎంఎస్ బేగ్‌లు శనివారం హాజరయ్యారు. విద్యార్థులు గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకొని విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. ఎంఎస్ బేగ్ మాట్లాడుతూ గ్రంథాలయంలో అభివృద్ధి పనులను పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఇక్కడ చదువుకొని ఉద్యోగం సాధించిన వారిని, గ్రంథాలయ ఉద్యోగులను సన్మానించారు. పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందించారు.

గంపలగూడెం, న్యూస్‌టుడే : మండల కేంద్రంలోని గ్రంథాలయంలో శనివారం బాలబాలికలకు నిర్వాహకురాలు వి.జ్యోతిర్మయి ఆధ్వర్యంలో కంప్యూటర్‌లో పంచతంత్ర కథలు చూపించారు. క్యారమ్స్, చదరంగం ఆటలు ఆడించారు. నీతి కథలు చదివించారు. పెనుగొలనులో టి.వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో విద్యార్థులకు విజ్ఞాన శిబిరం ఏర్పాటు చేశారు.

మైలవరం, న్యూస్‌టుడే : స్థానిక శాఖా గ్రంథాలయంలో శనివారం భౌతిక శాస్త్రంలో ప్రాథమిక సూత్రాలను ఉపాధ్యాయుడు శోభన్‌బాబు వివరించారు. కనీస అవగాహన పెంచుకోవడం ద్వారా విద్యార్థులకు మేలు కలుగుతుందన్నారు. అనంతరం క్యారమ్స్, టూడో ఆటలాడించారు. గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.

నూతన భవనం నిర్మించాలని తీర్మానం

గుళ్లపూడి మహాజన సభ వద్ద పోలీసు బందోబస్తు

గంపలగూడెం, న్యూస్‌టుడే : గుళ్లపూడి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం మహాజన సభ శనివారం త్రిసభ్య కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించినట్లు సీఈవో బి.వాసు తెలిపారు. సభ వద్ద తెదేపా, వైకాపా సభ్యుల మధ్య కొత్త సహకార భవనం నిర్మాణంపై వాదోపవాదనలు జరిగాయి. నాలుగు దశాబ్దాల కిందట నిర్మించిన ప్రస్తుత భవనం శిథిలావస్థకు చేరుకుని రైతులకు సేవలందించేందుకు సౌకర్యంగా లేదని, పాత భవనాన్ని తొలగించి కొత్తది నిర్మించాలని తీర్మానించేందుకు త్రిసభ్య కమిటీ అజెండాలో పొందుపరిచారు. ఈ క్రమంలో పాత భవనాన్ని కూల్చేయడాన్ని వైకాపా వర్గీయులైన కొద్దిమంది సభ్యులు వ్యతిరేకించారు. ఈ సందర్భంలో కొంత ఉద్రిక్తత నెలకొనగా ఎస్సై అనిల్ ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసి పరిస్థితిని చక్కదిద్దారు.

ఈనాడు

దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు

Cell: 98496 97616

ఇది పదిలమైన విజయం

కొండపల్లి, న్యూస్‌టుడే : పదిలో ప్రతిభ చాటిన విద్యార్థినులను కొండపల్లి బాలికోన్నత పాఠశాల ఉపాధ్యాయులు శనివారం అభినందించారు. తన్మయి(574), హాస్మిత(563), అక్షయ(559) మార్కులు సాధించిన వారిని సన్మానించారు. వీరితో పాటు అధిక మార్కులు సాధించిన ఇతర విద్యార్థులకు ప్రేరణ పుస్తకాలు అందించారు.

ఇబ్రహీంపట్నం గ్రామీణం, న్యూస్‌టుడే : మూలపాడు జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు వారి తల్లిదండ్రులను బడిలో జరిగిన కార్యక్రమంలో సత్కరించారు. భవ్యరత్న(576), జస్వంతి(574), బేబిరాణి(568)లను అభినందించారు.

గంపలగూడెం, న్యూస్‌టుడే : శిర్డీ సాయిబాబా సేవా కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో పెనుగొలను జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన బజ్జూరి పల్లవి(543), దిరిపురపు ఉమా వెంకట మహేష్(540), తోట గోపీచంద్(528), ఇనపనూరి శ్రీవల్లి(516), తోట సింధు(510)తో పాటు ప్రైవేటు విద్యాలయం విద్యార్థి కొత్తూరు వెంకట్(586)ను సత్కరించారు. ఒక్కొక్కరికి రూ.500 చొప్పున ప్రోత్సాహ బహుమతి అందజేశారు.

తిరువూరు, న్యూస్‌టుడే : మునుకుళ్ల ప్రభుత్వ పాఠశాలకు చెందిన విద్యార్థిని కొమ్ము ఉమశ్రీ(563)ని డీవైఈవో శ్యామ్‌సుందర్ స్థానిక ఎంఈవో కార్యాలయంలో శనివారం సన్మానించారు. పలువురు అధికారులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

SBI భారతీయ స్టేట్ బ్యాంక్

హోమ్ లోన్ సెంటర్-2, యలమంచిలి కాంప్లెక్స్, వెంకటేశ్వర నగర్, విజయవాడ, యన్‌టిఆర్ జిల్లా-520008

Appendix – IV-A
[See Proviso to rule 8(6) R/W 9(1)]

స్థిరాస్తి ఈ-వేలం అమ్మకం బహిరంగ ప్రకటన తేది 29-05-2026

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట

నందిగామ

• నందిగామ • జగ్గయ్యపేట

మాజీ హోం మంత్రికి మొక్కను బహూకరిస్తున్న ఏసీపీ శ్రీనివాసరావు

వసంతను మర్యాదపూర్వకంగా కలిసిన ఏసీపీ

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే: ఐతవరంలో మాజీ హోంమంత్రి వసంత నాగేశ్వరరావును నందిగామ ఏసీపీ చలసాని శ్రీనివాసరావు శనివారం మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను బహూకరించారు. ఇటీవలే ఆయన ఏసీపీగా బాధ్యతలు స్వీకరించారు. ఏసీపీని వసంత సన్మానించి నూతన వస్త్రాలు బహూకరించారు. సీఐ వైవీఎల్ నాయుడు, గ్రామ సొసైటీ అధ్యక్షుడు రామారావు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా బ్రహ్మోత్సవాలు

జగ్గయ్యపేట గ్రామీణం, న్యూస్‌టుడే: వేదాద్రి గ్రామంలో కృష్ణా నది తీరంలో వేంచేసి ఉన్న శ్రీయోగానంద లక్ష్మీనరసింహస్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా శనివారం దేవస్థాన వంశపారంపర్య ధర్మకర్త వెలగపూడి లక్ష్మణ ఇందిరా దత్తు, ఆలయ ఈవో కానూరి సురేష్‌బాబు సమక్షంలో చక్రతీర్థం, వసంతోత్సవం, పూర్ణాహుతి, ధ్వజావరోహణ కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

చక్రతీర్థం నిర్వహిస్తున్న అర్చకులు, ఈవో సురేష్‌బాబు

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

జగ్గయ్యపేట: 8008 574714, నందిగామ: 8008 574713

స్పందన: ✤ జగ్గయ్యపేట డాంగేనగర్‌లో డ్రైయిన్లు పూడికతో నిండి దుర్వాసనతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు 'మేమున్నాం మీకు తోడుగా' ద్వారా మున్సిపల్ కమిషనర్ వెంకటకృష్ణారావుకు తెలిపారు. ఆయన వెంటనే స్పందించి సమస్య పరిష్కరించారు. ✤ పట్టణంలోని సత్యనారాయణపురంలో వీధి దీపాలు సరిగా వెలగటం లేదని స్థానికులు మేమున్నాం మీకు తోడుగా ద్వారా మున్సిపల్ కమిషనర్‌కు తెలియజేశారు. ఆయన వెంటనే సిబ్బందితో మరమ్మతులు చేయించారు.

– న్యూస్‌టుడే, జగ్గయ్యపేట గ్రామీణం

నిత్యావసర వస్తువుల వితరణ

జగ్గయ్యపేట గ్రామీణం, న్యూస్‌టుడే: భారత్ సోల్జర్స్ ఫౌండేషన్ 6వ వార్షికోత్సవం, ఫౌండేషన్ వ్యవస్థాపకుడు శ్రీరాంసింగ్ కుమారుడు పుట్టిన రోజు సందర్భంగా తొర్రగుంట పాలెంలోని వృద్ధాశ్రమంలో వృద్ధులకు నిత్యావసర సరకులు, పచ్చళ్లు పంపిణీ చేశారు.

ఈ దాహం తీరనిది!

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే

మునగచర్లలో శిథిలావస్థకు చేరిన ట్యాంకు

వేసవిలో ప్రజలు దాహార్తితో అలమటిస్తున్నారు. ఏళ్ల క్రితం నిర్మించిన ఓవర్‌హెడ్ ట్యాంకులు శిథిలావస్థకు చేరాయి. కొత్త ట్యాంకులు నిర్మించడానికి ఏళ్ల తరబడి జాప్యం చేస్తున్నారు. జల జీవన్ మిషన్ నిధులు మంజూరైనా పనులు చేపట్టేందుకు గుత్తేదారులు మీనమేషాలు లెక్కిస్తున్నారు. పలు గ్రామాల్లో తాగునీటి పైపులు రహదారులపై వదిలేశారు.

నియోజకవర్గంలో జలజీవన్ మిషన్(జేజేఎం) నిధులు రూ.50.24 కోట్లు మంజూరు చేయగా.. ఇప్పటి వరకు రూ.24.91 కోట్ల పనులు పూర్తి చేశారు. రూ.15 కోట్ల విలువైన పనులు కొనసాగుతున్నాయి. గుత్తేదారుల నిర్లక్ష్యం వల్ల రూ.10.31 కోట్ల పనులు అసలు ప్రారంభానికి నోచుకోలేదు. ఈ దశలో గత నెలలో ప్రభుత్వం వేసవిని దృష్టిలో ఉంచుకుని రూ.10 కోట్ల విలువైన జేజేఎం పనులు మంజూరు చేశారు. అసంపూర్తిగా ఉన్న పనులు పూర్తి చేయించడానికి గుత్తేదారులకు గడువు పొడిగించారు. ప్రస్తుత వేసవిలో ఈ పనులు పూర్తయ్యే పరిస్థితి లేదు.

★ లింగాలపాడు, అడవిరావులపాడు, కొణతమాత్మకూరు గ్రామాల్లో ఓవర్ హెడ్ ట్యాంకులు శిథిలావస్థకు చేరాయి. పైపులైన్ ద్వారా నేరుగా తాగునీరు విడుదల చేస్తున్నారు. సామూహిక రక్షిత నీటి పథకాల ద్వారా పబ్లిక్ కుళాయిలకు కొంతసేపు మాత్రమే నీటిని సరఫరా చేయడంవల్ల శివారు ప్రాంతాల ప్రజలు తాగునీటికి అల్లాడుతున్నారు.

★ అడవిరావులపాడు, కమ్మవారిపాలెం, కొణతమాత్మకూరు, దాములూరు గ్రామాల్లో తాగునీరు సరిపడక ప్రజల గొంతెండుతోంది.

★ తాజాగా కొణతమాత్మకూరుకు రూ.55.80 లక్షలు, లింగాలపాడుకు రూ.54 లక్షలు ట్యాంకులు నిర్మించడానికి నిధులు మంజూరు చేశారు. వీటిని నిర్మించి ఇంటింటికీ తాగునీటి కుళాయిలు ఏర్పాటు చేయాలి. జేజేఎం నిధులతో రాఘవాపురం, కమ్మవారిపాలెం, మునగచర్ల గ్రామాల్లో ట్యాంకులు నిర్మించారు. వీటికి పైపులైన్లు విస్తరించి నీటిని విడుదల చేయాలని స్థానికులు కోరుతున్నారు.

★ మునగచర్లలో గతంలో నిర్మించిన ట్యాంకు శిథిలావస్థకు చేరింది. తాజాగా ఎంపీ నిధులు రూ.40 లక్షలతో తాగునీటి పైపులైన్ విస్తరణకు శంకుస్థాపన చేశారు. ఈ పనులు పూర్తయితే ఈ గ్రామానికి తాగునీటి సమస్య తీరుతుంది.

జలజీవన్‌మిషన్ పనుల్లో జాప్యం
తాగునీటికి అల్లాడుతున్న జనం

విస్తరించాల్సిన తాగునీటి పైపులు

నాయకులు, ప్రజాప్రతినిధుల ఇళ్ల వద్ద ట్యాంకర్లు!

పలు గ్రామాలకు మాజీ ఎంపీ కేశినేని నాని ఎంపీ ల్యాడ్స్ నిధులతో పంచాయతీలకు ట్యాంకర్లు ఇచ్చారు. ఇవి పంచాయతీల అధీనంలో ఉండాలి. చాలాచోట్ల ఈ ట్యాంకులు అధికార పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధుల ఇళ్ల వద్ద ఉన్నాయి. వీటిని వేడుకల సమయంలో నీటి సరఫరాకు ఉపయోగిస్తున్నారు. కొందరు పంట పొలాల్లో మొక్కలకు నీరు పోయడానికి వాడుతున్నారు. వేసవిలో గ్రామాల్లో శివారు కాలనీల్లో తాగునీటి సమస్య ఉంది. పంచాయతీ కార్యదర్శులు వేసవిలో ట్యాంకర్ల ద్వారా కాలనీలకు తాగునీరు సరఫరా చేయాలని జనం కోరుతున్నారు. అధికారులు స్పందించి ట్యాంకర్ల ద్వారా నీరు సరఫరా చేయించాలి.

ఆర్యవైశ్యుల అభ్యున్నతికి కృషి

జగ్గయ్యపేట గ్రామీణం, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర ఐటీ వింగ్ సభ్యత్వ నమోదు కమిటీ ఛైర్మన్‌గా పట్టణానికి చెందిన చక్కా సూర్యప్రకాష్(నాని) నియమితులయ్యారు. ఈమేరకు మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు ఇల్లూరు లక్ష్మయ్య ఇచ్చిన నియామకపత్రాన్ని సూర్యప్రకాష్‌కు ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీరాం తాతయ్య మాట్లాడుతూ మహాసభ ఇచ్చిన పదవిని ఆర్యవైశ్యుల అభ్యున్నతికి సద్వినియోగం చేయాలని సూచించారు. అందరినీ సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాలని, మహాసభ బలోపేతం కోసం మరింత కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో బొగ్గవరపు రాజారావు, కొత్తమాసు రామారావు, మానేపల్లి బ్రహ్మం, ఆర్యవైశ్య నాయకులు పాల్గొన్నారు.

'చలో ఆకివీడు' విజయవంతం చేయండి

కంచికచర్ల, న్యూస్‌టుడే : ఆకివీడులో దళితులపై పెట్టిన ఆక్రమ కేసులను నిరసిస్తూ ఈ నెల 3న బహుజన్ సమాజ్ పార్టీ చేపట్టిన 'చలో ఆకివీడు' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపీటీసీ సభ్యుడు ఉదయ్‌కిరణ్ శనివారం అన్నారు. దళితులపై రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం అవలంభిస్తున్న విధానాలను వ్యతిరేకిస్తూ ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమానికి హాజరు కావాలని కోరారు.

కచ్చితమైన వివరాలు తెలపాలి

జుజ్జూరు (వీరులపాడు), న్యూస్‌టుడే: జనగణన-2027 ప్రక్రియ తొలి దశలో భాగంగా మే 1 నుంచి గృహ గణన చేపట్టినట్లు ఛార్జ్ ఆఫీసర్, మండల తహసీల్దారు రవికుమార్ తెలిపారు. శనివారం జుజ్జూరులో జరిగిన జనగణనలో ఛార్జ్ ఆఫీసర్, మండల తహసీల్దారు రవికుమార్ మాట్లాడారు. ఎన్యూమరేటర్లకు ప్రజలు సహకరించి కచ్చితమైన వివరాలు తెలపాలన్నారు. గృహ గణన కోసం మండలాన్ని 91 బ్లాక్స్‌గా విభజించి 15 మంది సూపర్‌వైజర్లు, 88 ఎన్యూమరేటర్లను నియమించమని తెలిపారు.

విద్యార్థులకు సన్మానం

పెనుగంచిప్రోలు, న్యూస్‌టుడే: ముళ్లపాడులోని జడ్పీ ఉన్నత పాఠశాలలో పదిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను సన్మానించారు. విద్యార్థులు జక్కులూరి నిఖిల్, జక్కులూరి ప్రియాంక, నరాల పద్మశ్రీ అత్యధిక మార్కులు సాధించటంతో శనివారం మాజీ ఎంపీపీ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో వారికి జ్ఞాపికలు ఇచ్చి సన్మానించారు. వైస్ ఎంపీపీ శ్రీనివాసరావు(వాసు), మాజీ సర్పంచి లావణ్య, మాజీ సొసైటీ అధ్యక్షుడు రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలకు కొత్త శకం

జగ్గయ్యపేట గ్రామీణం, న్యూస్‌టుడే: ఇటీవల విడుదలైన 10వ తరగతి ఫలితాల్లో జగ్గయ్యపేట మండలంలో మంచి మార్కులు సాధించిన గంగవరపు లోహిత, విద్యార్థిని తల్లిదండ్రులను శనివారం ఎంఈవో చిట్టిబాబు, పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు సన్మానించారు. ఎంఈవో చిట్టిబాబు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో కొత్త శకం మొదలైందని తెలిపారు. ఇప్పుడు ప్రతి విద్యార్థి ప్రభుత్వ పాఠశాల వైపు చూస్తున్నారని, రాబోయే విద్యా సంవత్సరానికి ప్రవేశాలు గణనీయంగా పెరుగుతాయని తెలిపారు. గ్రామ మాజీ సర్పంచి ముల్లంగి రామకృష్ణారెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శివకోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

జగ్గయ్యపేట: విద్యార్థిని లోహిత, తల్లిదండ్రులను సత్కరిస్తున్న ఎంఈవో చిట్టిబాబు, ఉపాధ్యాయులు, గ్రామపెద్దలు



కంచికచర్ల: సన్మానం పొందిన విద్యార్థులతో అధికారులు

కంచికచర్ల, న్యూస్‌టుడే : విద్యతోనే ఉన్నత స్థానాలకు చేరుకోగలమని డివిజినల్ విద్యాశాఖాధికారి గురునాథం అన్నారు. ఇటీవల పదో తరగతి పరీక్ష ఫలితాల్లో అత్యధిక మార్కులు సాధించిన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులను కంచికచర్ల ఎంపీడీవో కార్యాలయంలో శనివారం సన్మానించారు. డివిజన్‌లోనే అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థిని షేక్ అర్షియా నాజ్, షేక్ రయాన్ అహ్మద్, మందా శ్రావణి, షేక్ తస్మిన్ ఫర్హత్‌లను శాలువాతో సన్మానించి, అభినందనలు తెలిపారు. ఎంపీడీవో వెంకటేశ్వరరావు, ఎంఈవో బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు ఎదగాలి

నందిగామ, న్యూస్‌టుడే: విద్యార్థులు కష్టపడి చదువుకుని మంచి స్థానాల్లోకి రావాలని ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య కోరారు. స్థానిక కాకాని నగర్‌లోని ఎమ్మెల్యే కార్యాలయంలో పదో తరగతి పరీక్షల్లో 589 మార్కులు సాధించిన కంచికచర్ల మండలం మోగులూరులో జడ్పీ ఉన్న పాఠశాల విద్యార్థిని షేక్ అర్షియానాజ్‌ను, 550 మార్కులకు పైగా సాధించిన షేక్ రాయన్ అహ్మద్, మందా శ్రావణి, షేక్ తస్మిన్ ఫర్వాతలను సౌమ్య శాలువాలు కప్పి సన్మానించారు.

తెదేపా బలోపేతానికి కృషి చేసిన కోడెల

గొల్లపూడి, న్యూస్‌టుడే: తెదేపా బలోపేతానికి కోడెల శివప్రసాద్ కృషి చేశారని మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు తెలిపారు. అసెంబ్లీ మాజీ స్పీకర్ కోడెల శివప్రసాద్ జయంతిని గొల్లపూడిలోని కార్యాలయంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా కోడెల చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పలువురు తెదేపా నాయకులు పాల్గొన్నారు.

బస్సుల్లో అర్ధరాత్రి సోదాలు

మైలవరం, న్యూస్‌టుడే : పొరుగు రాష్ట్రాల నుంచి తీసుకువస్తున్న గంజాయి, మత్తు పదార్థాల రవాణాను అరికట్టడంలో భాగంగా శుక్రవారం అర్ధరాత్రి మండలంలోని బాడవ టోల్‌గేట్ వద్ద సీఐ కె.కిషోర్‌బాబు, ఎస్సై కె.సుధాకర్ ఆధ్వర్యంలో సోదాలు నిర్వహించారు. ఒడిశా, ఛత్తీస్‌గఢ్ ప్రాంతాల నుంచి విజయవాడ వైపు వెళ్తున్న పలు ప్రైవేటు ట్రావెల్స్ బస్సులను ఆపి తనిఖీ చేశారు.

ఘనంగా వేంకటేశ్వర స్వామి కల్యాణం

ఇబ్రహీంపట్నం గ్రామీణం: జూపూడి గ్రామంలోని వేంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం స్వామి వారి కల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు చేపట్టిన సహపంక్తి భోజన కార్యక్రమంలో భక్తులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామి వారి అన్నప్రసాదాలు స్వీకరించారు. తెదేపా నేత జంపాల సీతారామయ్య, కూటమి నాయకులు పూజా కార్యక్రమాల్లో పాల్గొని భక్తులకు భోజనం వడ్డించారు.

బోరుకు మరమ్మతులు చేయరూ..

నందిగామ- మధిర రోడ్డులో తొర్రగుడిపాడు మలుపు వద్ద బోరు మరమ్మతుకు గురైంది. బాటసారులు, పశువుల కాపరులు ఈ బోరు నీటితో దాహార్తిని తీర్చుకుంటారు. కొన్ని రోజులుగా బోరు మెకానిక్ అశోక్ పేర్కొన్నాడు. ఈ బోరు నుంచి నీరు రాక దాహార్తితో అలమటిస్తున్నారు. మరమ్మతులు చేయిస్తే వేసవిలో బాటసారులు, మేతకు వచ్చిన పశువుల దాహార్తి తీర్చడానికి వీలుపడుతుంది. సామగ్రిని తెప్పించి మరమ్మతు చేస్తామని మండల పరిషత్తు

- న్యూస్‌టుడే, నందిగామ గ్రామీణం

కంప చెట్లను తొలగించండి

పల్లగిరి- దాములూరు ఆర్‌అండ్‌బీ రహదారి వెంట కంప చెట్లు పెరగడంతో వాహనచోదకులు అసౌకర్యానికి గురవుతున్నారు. గోళ్లమూడి నుంచి రుద్రవరం వరకు పలుచోట్ల కంపచెట్లు దట్టంగా పెరిగాయి. ఎదురుగా వస్తున్న వాహనాలను తప్పించుకునే వీలు పడక ఇబ్బంది పడుతున్నామని ప్రయాణికులు వాపోతున్నారు. దీనిపై ఆర్‌అండ్‌బీ ఏఈ కిషోర్‌కుమార్‌ను వివరణ కోరగా.. రహదారి వెంట కంప తొలగింపునకు ప్రతిపాదనలు పంపామని, నిధులు మంజూరు కాలేదని చెప్పారు.

- నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే

ధ్వంసమైన రహదారి.. మాకు లేదు ఇంకో దారి

కంకర తేలి అధ్వానంగా వేములపల్లి రోడ్డు

వేములపల్లి(కంచికచర్ల), న్యూస్‌టుడే: వేములపల్లి నుంచి కంచికచర్లకు వెళ్లే రహదారి అడుగడుగునా.. భారీ గుంతలతో వాహనదారులకు నిత్య నరకాన్ని చూపిస్తోంది. వేములపల్లి నుంచి ఎస్.అమరవరం మీదుగా ప్రజలు వారి పనుల నిమిత్తం రోజూ కంచికచర్లకు వస్తారు. అధ్వానంగా ఉన్న ఈ రహదారిలో తరచూ ప్రమాదాలకు గురవుతున్న వారి సంఖ్య ఎక్కువే. గత తెదేపా ప్రభుత్వం కంచికచర్ల నుంచి ఎస్.అమరవరం వరకు రహదారిని నిర్మించింది. తరువాత వైకాపా హయాంలో ఇసుక అక్రమార్కులు ఈ రహదారిలో భారీ వాహనాలతో నిత్యం వందల సంఖ్యలో ఇసుకను తరలించారు. దీంతో రహదారి ధ్వంసమైంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రహదారి కష్టాలు తీరబోతున్నాయని భావించిన వాహనదారులకు నిరాశే మిగిలింది. ఇప్పటికైనా అధికారులు ఈ రోడ్డుకు తక్షణమే మరమ్మతుల నిర్వహించాలని ప్రజలు కోరుతున్నారు.

కోనేరు ఆక్రమణలను తొలగించాల్సిందే

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే: నందిగామ రామలింగేశ్వరస్వామి దేవాలయ(శివాలయ) కోనేరు ఆక్రమణలను తొలగించాలని కోరుతూ శనివారం రాత్రి హిందూ దేవాలయాల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో బైకులతో ప్రదర్శన నిర్వహించారు. స్థానిక ముక్కోటి మండపం నుంచి ప్రారంభమైన ప్రదర్శన ప్రధాన రహదారి మీదుగా సీఎం రోడ్డు, కోర్టు రోడ్డు, భారత్ టాకీస్ రోడ్డు మీదుగా శివాలయం వద్దకు చేరుకుంది. రాజకీయాలకతీతంగా కోనేరు ఆక్రమణలను తొలగించాలని డిమాండ్ చేశారు. కోనేరును అభివృద్ధి చేసి పూర్వవైభవం తీసుకురావాలని అన్నారు. శుక్రవారం రాత్రి ముక్కోటి మండపం నుంచి శివాలయ పారువేట మండపం వరకు కాగడాలతో ప్రదర్శన చేశారు. హిందూ దేవాలయాల పరిరక్షణ సమితి నాయకులు సీతారామయ్య, సాయిబాబు, వైఎస్ బాబు, నరేష్, కేదార్‌నాథ్ శర్మ, సురేష్, నాగేశ్వరరావు, వెంకటసత్యనారాయణగుప్తా, లక్ష్మీనారాయణ, కృష్ణ పాల్గొన్నారు.

బైక్ ర్యాలీ చేస్తున్న హిందూ దేవాలయాల పరిరక్షణ సమితి కార్యకర్తలు

మిల్లర్లు ధాన్యం కొనుగోలు చేయక రైతుల ఆందోళన

మాగల్లు సొసైటీ వద్ద నిరసన తెలుపుతున్న అన్నదాతలు

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని మాగల్లు సొసైటీ కార్యాలయం వద్ద శనివారం రబీలో పండించిన ఎంటీయూ-1010 రకం ధాన్యాన్ని మిల్లర్లు కొనుగోలు చేయడం లేదని రైతులు ఆందోళన చేశారు. మాగల్లు, కొండూరు గ్రామాల రైతులు ఈ రకం వరిని పండించారు. సీజన్ మొదట్లో మిల్లర్లు ఈ రకం ధాన్యాన్ని ప్రభుత్వ మద్దతు ధరకు కొనుగోలు చేశారు. ప్రస్తుతం జగ్గయ్యపేట, అనుమంచిపల్లి రైస్ మిల్లుల యాజమాన్యం ఈ రకం ధాన్యాన్ని కొనుగోలు చేయమని చెప్పడంతో రైతులు ఆవేదన చెందుతున్నారు. వరి పంటను నూర్పిడి చేయించి కల్లాల్లో ధాన్యం పది రోజులుగా ఆరబెట్టామని, మిల్లర్లు ఈ రకం ధాన్యం కొనుగోలు చేయమని చెబుతున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ రెండు గ్రామాల్లోనే పది వేల బస్తాల ధాన్యం ఉందని తెలిపారు. ఎక్కువ రోజులు కల్లాల్లో ధాన్యాన్ని ఆరబెట్టడం వల్ల బియ్యం ముక్కలవుతుందని తెలిపారు. నందిగామ మండలంలోని మిల్లులకు బదులు దూరంగా ఉన్న జగ్గయ్యపేట మిల్లులకు ధాన్యం తరలించడానికి ఒక్కో ట్రాక్టర్‌కు రూ.4 వేలు ఖర్చవుతోందని వాపోయారు. పౌరసరఫరాలశాఖ అధికారులు స్పందించి ధాన్యాన్ని కొనుగోలు చేయించాలని రైతులు డిమాండ్ చేశారు.

మెరుగైన వైద్యసేవలకు ఆర్థిక సాయం

మంజూరు పత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే సౌమ్య, పక్కన నరసింహారావు తదితరులు

నందిగామ, న్యూస్‌టుడే: రాష్ట్రంలో పేదలకు మెరుగైన వైద్యం అందించటం కోసం సీఎంఆర్ఎఫ్ నిధులను సీఎం ఇస్తున్నారని ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య తెలిపారు. స్థానిక బాబూజగ్జీవన్‌రాం ఫంక్షన్ హాలులో శనివారం నియోజకవర్గానికి చెందిన 75 మంది లబ్ధిదారులకు రూ.34.80 లక్షల సీఎంఆర్ఎఫ్ నిధుల మంజూరు పత్రాలను అందజేశారు. ఆమె మాట్లాడుతూ.. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఆశాజనకంగా లేనప్పటికీ వైద్యానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపారు. రోడ్డు ప్రమాదంలో కాలు కోల్పోయిన చందర్లపాడు మండలం బ్రహ్మబోట్లవారిపాలెంకు చెందిన బుడంచర్ల గోపీకి వెంటనే వైద్యం అందించేందుకు కృషి చేసిన సౌమ్యకు కృతజ్ఞతలు తెలిపారు.

తిరుపతమ్మ గోశాలకు వరిగడ్డి వితరణ

పెనుగంచిప్రోలు, న్యూస్‌టుడే: స్థానిక శ్రీ తిరుపతమ్మ వారి గోశాలకు తెలంగాణ రాష్ట్రం కోదాడకు చెందిన సతీష్‌రెడ్డి 99 కట్టల వరిగడ్డిని వితరణ చేశాడు. ఆయనను ఈవో మహేశ్వరరెడ్డి అభినందించారు.

ముందస్తు చెల్లింపులతో అయిదు శాతం ఆదా

మైలవరం, న్యూస్‌టుడే : ప్రస్తుత ఆర్థిక ఏడాదికి సంబంధించి ప్రజలు తమ ఇళ్ల పన్నును ముందస్తుగా చెల్లించడం ద్వారా అసలులో అయిదు శాతం రాయితీ లభిస్తుందని విజయవాడ డీఎల్పీవో రాఘవన్ తెలిపారు. శనివారం స్థానిక పంచాయతీలోని పలు ప్రాంతాల్లో ఆయన పర్యటించి, పలువురి నుంచి పన్ను చెల్లింపులు చేయించారు.

సత్యమ్మతల్లికి లక్ష మల్లెలార్చన

అంబారుపేట: అలంకరణలో అమ్మవారు, లింగాలపాడు: శివకల్యాణం నృత్యరూపకం

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని అంబారుపేట సత్యమ్మతల్లికి వైశాఖమాసాన్ని పురస్కరించుకుని శుక్రవారం రాత్రి లక్ష మల్లెల అర్చన చేసి అలంకరించారు. ఆలయ ఛైర్మన్ మాధవ్ దంపతులు, ఈవో సీతారావమ్మ అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు. ✤ లింగాలపాడు లక్ష్మీపేరంటాలు అమ్మవారి తిరునాళ్లలో భాగంగా విజయవాడకు చెందిన కనకదుర్గ నృత్యమందిర్ కళాకారులు శివ, వేంకటేశ్వర కల్యాణ నృత్య రూపకాలను ప్రదర్శించారు. శనివారం గ్రామ శిలల బోనాలు నిర్వహించారు. అన్నప్రసాదం పంపిణీ చేశారు. ఆలయ ధర్మకర్త వెంకటలక్ష్మీసాయిబాబు, ఈవో నరసింహామూర్తి పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక

పాఠశాల వద్ద పూర్వ విద్యార్థులు

పెనుగంచిప్రోలు, న్యూస్‌టుడే: స్థానిక కాకాని వెంకటరత్నం జడ్పీ ఉన్నత పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థులు 30 ఏళ్ల తర్వాత అదే పాఠశాలలో కలుసుకున్నారు. 1994-95లో పదో తరగతి వరకు కలిసి చదువుకున్నారు. స్కూలులో వారు చదువుకున్న తరగతి గదులను చూసి విద్యార్థుల్లా కూర్చుని అప్పట్లో చేసిన అల్లర్లు, ఇతర విషయాలు మాట్లాడుకున్నారు. ఏర్పాటు చేసిన వేదికపై అంతా డ్యాన్స్‌లు వేస్తూ, జోకులు చెప్పుతూ సంతోషంగా గడిపారు. ఈ అనుభూతిని ఇదే విధంగా ఏడాదికి ఒక సారైనా.. కలుసుకుని పంచుకోవాలని నిర్ణయించుకున్నారు. అప్పట్లో ట్యూషన్ చెప్పిన గురువులను సన్మానించారు.

ఆసుపత్రిలో చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

కంచికచర్ల, న్యూస్‌టుడే: రహదారిపై దాటుతుండగా.. ద్విచక్ర వాహనం ఢీకొన్న ఘటనలో గాయపడిన వ్యక్తి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించిన ఘటన కంచికచర్లలో శనివారం జరిగింది. ఎస్సై విశ్వనాథ్ తెలిపిన వివరాల ప్రకారం.. ఉంగుటూరుకు చెందిన జి.సూర్యనారాయణ(44) స్థానిక ఓ స్వీట్ షాపులో పనిచేస్తూ జీవనం సాగించేవారు. ఈ నెల 1న ప్రధాన రహదారిలోని హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు ఎదుట రహదారి దాటే క్రమంలో కంచికచర్ల నుంచి పరిటాల వైపు వెళుతున్న ద్విచక్ర వాహనం అదుపు తప్పి సూర్యనారాయణను ఢీ కొంది. ఈ ఘటనలో సూర్యనారాయణ, ద్విచక్ర వాహనదారుడు బ్రహ్మం తీవ్రంగా గాయపడ్డారు. సూర్యనారాయణను మొదట నందిగామ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, అక్కడి నుంచి మెరుగైన చికిత్స నిమిత్తం విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సూర్యనారాయణ చికిత్స పొందుతూ శనివారం మరణించారు. మృతునికి భార్య, వివాహమైన కుమార్తె, ఒక కుమారుడు ఉన్నారు. మృతుని భార్య తులసీ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

మామిడి రైతులను ఆదుకోవాలని వినతి

విస్సన్నపేట, న్యూస్‌టుడే : అకాల వర్షానికి పంట దెబ్బతిని మామిడి రైతులు తీవ్రంగా నష్టపోయారని విస్సన్నపేట కౌలు రైతు, రైతు సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు గద్దల రామకృష్ణ, పులిబళ్ల ఏడుకొండలు ఆవేదన వ్యక్తం చేశారు. కొండపర్వ, విస్సన్నపేట, తాతకుంట్ల, నరసాపురం, చంద్రుపట్ల, వేమిరెడ్డిపల్లిలో దెబ్బతిన్న పంటను నాయకులతో వారు పరిశీలించారు.

మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి

గొల్లపూడి, న్యూస్‌టుడే : ప్రతి కుటుంబం నుంచి ఒక మహిళ పారిశ్రామికవేత్తగా ఎదగాలని కలెక్టర్ జి.లక్ష్మీశ సూచించారు. రైజ్ ఆధ్వర్యంలో గొల్లపూడిలోని డీఆర్‌డీఏ కార్యాలయంలో స్వయం సహాయక సంఘాల మహిళలతో సమావేశాన్ని శనివారం నిర్వహించారు. మహిళల్లో నైపుణ్యం, సృజనాత్మకతను పెంపొందించేందుకు చర్యలు చేపడుతున్నట్లు కలెక్టర్ తెలిపారు. పారిశ్రామికవేత్తలుగా ఎదిగేందుకు మహిళలకు శిక్షణ, రుణ సదుపాయం అందిస్తున్నట్లు చెప్పారు. డీఆర్‌డీఏ పీడీ ఏఎన్‌వీ నాంచారరావు, రైజ్ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో గాయాలు

జగ్గయ్యపేట గ్రామీణం: జాతీయ రహదారి 65 మీద చిల్లకల్లు రైల్వే బ్రిడ్జి సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి స్వల్ప గాయాలయ్యాయి. రైల్వేకు సంబంధించిన లారీని విజయవాడ వైపు నుంచి వస్తున్న బస్సు ఢీ కొట్టడంతో ప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో ముగ్గురికి గాయాలయ్యాయి. వెంటనే గాయపడిన వారిని జగ్గయ్యపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకుని గాయపడిన వారిని పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.

నందిగామ, న్యూస్‌టుడే: స్థానిక ఎల్‌పీ

విజయవాడ తూర్పు

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

80085 74652

స్పందన: ● మూడో డివిజన్ గుణదల లూర్దునగర్‌లో భూగర్భ డ్రైనేజీ మ్యాన్‌హోల్ పొంగుతోందని స్థానిక నివాసి ఏలియా మేమున్నాం.. మీకు తోడుగా ద్వారా డీఈ రామారావు దృష్టికి తీసుకెళ్లారు. ఆయన సిబ్బందితో పూడిక తీయించారు. ● మూడో డివిజన్ గుణదల గాంధీ బొమ్మ ప్రాంతంలో దోమల బెడద ఎక్కువగా ఉందని స్థానిక నివాసి కనకదుర్గ మేమున్నాం.. మీకు తోడుగా ద్వారా మలేరియా అధికారి హెచ్ శ్రీనివాసరావు దృష్టికి తీసుకెళ్లారు. ఆయన సిబ్బందితో దోమల మందు, పొగ పెట్టించారు. ● 3వ డివిజన్ శ్రీరామచంద్రనగర్ 3-13/48 విద్యుత్తు స్తంభానికి ఉన్న వీధి దీపం వెలగడం లేదని స్థానిక నివాసి కోటేశ్వరరావు మేమున్నాం.. మీకు తోడుగా ద్వారా ఏఈ ప్రభాకర్ దృష్టికి తీసుకెళ్లారు. ఆయన సిబ్బందితో కొత్త దీపాన్ని ఏర్పాటు చేయించారు.

- న్యూస్‌టుడే, కరెన్సీనగర్

వేధిస్తున్న భర్తపై ఫిర్యాదు

విద్యాధరపురం: వ్యసనాలకు బానిసై కొత్తూరు తాడేపల్లిలో జి.భవానీ భర్త చిన్న శ్రీనివాసరావు దంపతులు నివాసముంటున్నారు. వారికి 18 ఏళ్ల కిందట వివాహమైంది. భర్త లారీ డ్రైవర్‌గా పని చేస్తుంటారు. వీరికి ఓ కుమరుడు ఉన్నాడు. ఈ క్రమంలో భర్త శ్రీనివాసరావు మద్యానికి బానిసై వేధిస్తుండడంతో తల్లి శ్యామలతో కలిసి ఉంటున్నారు. ఈ నేపథ్యంలో శనివారం భార్యను వేధిస్తుండగా నిలదీసిన శ్యామలపై కూడా దాడి చేశారు. ఈ మేరకు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేశారు.

ఇళ్ల పట్టాల మంజూరుకు సర్వే ప్రారంభం

అధికారులు, పార్టీ నేతలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రామ్మోహన్

పటమట, న్యూస్‌టుడే: నియోజకవర్గంలో కొండ ప్రాంతాలు, ఇతర ఆక్రమిత ప్రాంతాల్లో ఉన్న వారి స్థలాలకు పట్టాలు ఇచ్చేందుకు ప్రభుత్వం సర్వే చేపట్టిందని ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ అన్నారు. శనివారం అశోక్‌నగర్‌లోని కార్యాలయంలో నియోజకవర్గంలోని కొండ ప్రాంతాలు, ఇతర ఆక్రమిత ప్రాంతాల డివిజన్ల నాయకులతో, తూర్పు తహసీల్దార్, వారి కార్యాలయ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ కలెక్టర్ నియమించిన అధికారులు ఆదివారం నుంచి సర్వే ప్రారంభిస్తారన్నారు. స్థానిక కూటమి నాయకులందరూ సహకరించి వారు అడిగిన పత్రాలను ప్రజల నుంచి ఇప్పించాలని సూచించారు. తమ ప్రాంతాల్లో పట్టాలు అవసరమైన వారందరినీ జాబితాలో చేర్చే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వ అధికారులు వచ్చినప్పుడు వారికి సహకరించి అవసరమైన పత్రాలు సిద్ధంగా ఉంచి అందజేస్తే సర్వే త్వరగా పూర్తవుతుందని, దాని వల్ల ఇళ్ల పట్టాల మంజూరు ప్రక్రియ వేగవంతమవుతుందని పేర్కొన్నారు. తూర్పు తహసీల్దార్ రోహిణిదేవి, నాయకులు ముమ్మనేని ప్రసాద్, గద్దె రమేష్, తాడి బాబూరావు, దాసరి గాబ్రియేల్, సొగసాని కృష్ణ ప్రసాద్, రత్నశ్రీ, పడాల గంగాధర్, కోనేరు రాజేష్ పాల్గొన్నారు.

వేసవి శిక్షణ.. నైపుణ్యాలకు నిచ్చెన

విజయవాడ సిటీ, న్యూస్‌టుడే

చిత్రలేఖనంపై ఆసక్తి చూపుతున్న విద్యార్థులు

పెయింటింగ్ వేస్తూ..

సెలవులు వచ్చాయంటే చాలు.. పిల్లలకు చెప్పలేనంత ఆనందం. బడికి వెళ్లకుండా సరదాగా స్నేహితులతో కలిసి తిరుగుతారు. బంధువుల ఇళ్లకు వెళతారు. స్మార్ట్ ఫోన్‌లు, టీవీలు చూస్తూ కాలక్షేపం చేస్తున్న ప్రస్తుత తరుణంలో కొంతమంది విద్యార్థులు చిత్రలేఖనంపై ఆసక్తి కనబరుస్తూ సమయాన్ని సద్వినియోగం చేసుకుంటున్నారు. వివిధ రకాల విధానాల్లో చిత్రాలు వేయడంపై శిక్షణ తీసుకుంటున్నారు. సామాజిక స్పృహ, పర్యావరణ పరిరక్షణ పెంపొందించేలా చక్కటి చిత్రాలను గీసి శెభాష్ అనిపించుకుంటున్నారు.

వివిధ అంశాల ఎంపిక

చిత్రలేఖనం అంటే ఎన్నో రకాలు ఉంటాయి. వాటిపై పిల్లలు పూర్తి పట్టు సాధించేందుకు తల్లిదండ్రులు వారిని నగరంలో వేసవి శిక్షణ శిబిరాలకు పంపిస్తున్నారు. అక్కడ.. ప్రీ హ్యాండ్ డ్రాయింగ్, పెన్సిల్ షేడింగ్, పెన్ డ్రాయింగ్, కార్టూన్లు, వ్యంగ్య చిత్రాలు, కాలిగ్రఫీ, మండలా ఆర్ట్, వాటర్ పోస్టర్, యాక్రిలిక్, ఆయిల్ పెయింటింగ్, మట్టి కుండల తయారీ, చక్రంపై కుండల తయారీ, కుండల అలంకరణ, కుండలకు రంగులు వేయడం, హస్తకళ, ఒరిగామి, పేపర్ క్విల్లింగ్, పాపప్ కార్డులు, పేపర్ క్రాఫ్ట్‌లపై శిక్షణ తీసుకుంటున్నారు.

44 సంవత్సరాలుగా ✆ 8125265651 ✆ 0866 2471617, 2477470
✪ ఆటలు ✪ పాటలు ✪ రోబోటిక్స్ ✪ క్రియేటివ్ లెర్నింగ్ ✪ డ్రోన్ తయారీ ✪ 3డి ప్రింటింగ్ ✪ LKG to 10th
డాన్ బాస్కో స్కూల్
Affiliated to CBSE
గురునానక్ రోడ్, ఆటోనగర్ కాలని ఎదురుగా, విజయవాడ-7.

అమ్మను చూసి పట్టుదల పెంచుకున్నా..

మా అమ్మ వివిధ రకాల బొమ్మలు గీస్తుంటుంది. వాటిని చూసి నేను కూడా అలా వేయాలి అనే పట్టుదల కలిగింది. సాధన చేస్తూ వివిధ చిత్రాలను వేశాను. దీనిపై మరింత పట్టు సాధించాలని వేసవి శిక్షణ శిబిరాల్లో పెన్సిల్ షేడింగ్, వాటర్ కలర్, యూకలిక్ పెయింటింగ్ నేర్చుకుంటున్నా. చదువుతో పాటు చిత్రలేఖనంలో రాణించాలనేది లక్ష్యం.

- జి.సాయి స్నిగ్ధ, 8వ తరగతి

సమాజానికి సందేశం ఇవ్వాలి

అందంగా, ఆకట్టుకునేలా, సమాజానికి సందేశాన్ని ఇచ్చేలా చిత్రాలు వేయాలనేది లక్ష్యం. అందుకు అనుగుణంగా పెన్సిల్ షేడింగ్, ప్రకృతి దృశ్యాలు, పర్యావరణాన్ని పరిరక్షించేలా, సామాజిక అంశాల పై చిత్రాలు గీయడం పై నేర్చుకుంటున్నాను. వేసిన తర్వాత శిక్షకునికి చూపిస్తే లోపాలుంటే చెబుతున్నారు. వాటిని సరిచేసుకుంటున్నా. పూర్తిపట్టు సాధించి వివిధ పోటీలకు హాజరై విజేతగా నిలుస్తా.

- జి.ఆద్వి, ఐదో తరగతి

వైభవంగా గ్రామోత్సవం

భక్తుల నగర సంకీర్తన

లబ్బీపేట(విజయవాడ సిటీ), న్యూస్‌టుడే: తాళ్లపాక అన్నమాచార్యుల జయంతి ఉత్సవాల్లో భాగంగా శనివారం పున్నమ్మతోటలోని టీటీడీ కల్యాణ మండపం నుంచి లబ్బీపేటలోని వేంకటేశ్వరస్వామి ఆలయం వరకు పురవీధుల్లో అన్నమాచార్యుల విగ్రహాన్ని ఊరేగించారు. భక్తులు తోడ్కొని నగర సంకీర్తన చేశారు. లబ్బీపేట వేంకటేశ్వరస్వామి ఆలయం ఇన్‌ఛార్జి చిలుకూరి రామ్మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

9న సామూహిక షష్టి పూర్తి మహోత్సవం

అజిత్‌సింగ్‌నగర్, న్యూస్‌టుడే : దుర్గాపురంలోని ఘంటసాల సంగీత కళాశాలలో ఈ నెల 9న సామూహిక షష్టిపూర్తి మహోత్సవం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు ఎస్.కామేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమ ప్రచార పత్రాన్ని కళాశాల ప్రాంగణంలో ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ.. 60 ఏళ్లు పూర్తి చేసుకున్న దంపతులు నిర్వహించుకునే షష్టిపూర్తి మహోత్సవం విశిష్టమైనదని చెప్పారు. ఈ నెల 9వ తేదీ ఉదయం హోమాలు, శాంతి పూజలు, మంటపారాధన, సాయంత్రం పార్వతీ సమేత శ్రీచంద్రమౌళీశ్వర స్వామి వారి కల్యాణం ఉంటాయని చెప్పారు. 10న జల్లు స్నానాలు, అవభ్రత స్నానాలు, తలంబ్రాలు, పూర్ణాహుతితో షష్టిపూర్తి ఉత్సవం ముగుస్తుందని వివరించారు. హనుమజ్జయంతి సందర్భంగా 12వ తేదీన సామూహిక పంచామృతాభిషేకం, సింధూర అర్చన, పుష్పాభిషేకం, లక్ష గారెలతో ప్రత్యేక పూజలు చేయనున్నట్లు తెలిపారు. అన్ని వర్గాల వారు.. సంప్రదాయ దుస్తుల్లో పాల్గొనవచ్చని చెప్పారు. యాబలూరి లోకనాథశర్మ సూచనలతో, వేదాంతం రాజగోపాల చక్రవర్తి ఆధ్వర్యంలో పూజలు ఉంటాయని తెలిపారు. ఎక్స్‌రే ప్రధాన కార్యదర్శి ఆంజనేయరాజు, విశ్రాంత తపాలా శాఖ మేనేజర్ వెంకటసుబ్బయ్య పాల్గొన్నారు.

'పేదల పింఛన్లపై వైకాపా అసత్య ప్రచారం తగదు'

పటమట, న్యూస్‌టుడే: పేదల పింఛన్ల పేరుతో మొసలికన్నీరు కారుస్తున్న వైకాపా నేతలు దేవినేని అవినాష్, వెలంపల్లి శ్రీనివాస్, మల్లాది విష్ణు ముందుగా తమ వైకాపా పాలనలో చేసిన అన్యాయాలకు సమాధానం చెప్పాలని ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ సవాల్ విసిరారు. నగరంలో వైకాపా నేతలు శనివారం నిర్వహించిన ర్యాలీ పూర్తిగా నాటకరంగానికి చెందిన ప్రదర్శన మాత్రమేనని విమర్శించారు. 2019 నుంచి 2024 వరకు వైకాపా పాలనలో తొలగించిన వేలాది మంది వృద్ధులు, దివ్యాంగులు, వితంతువుల పింఛన్లపై గురించి చెప్పాలన్నారు. తెదేపా ప్రభుత్వంలో ఒక కుటుంబంలో ఎంతమంది అర్హులుంటే అంతమందికీ పింఛన్లు అందజేసి నిజమైన నాంది పలికామని తెలిపారు. ఇకనైనా వైకాపా నేతలు నాటకాలను మానుకోవాలని హితవు పలికారు.

తొలగించిన పింఛన్లు మంజూరు చేయాలి

జోనల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేస్తున్న అవినాష్, వెలంపల్లి, విష్ణు తదితరులు

పటమట, న్యూస్‌టుడే: తూర్పు నియోజకవర్గ పరిధిలోని అన్ని డివిజన్లలో పెండింగ్‌లో ఉన్న పింఛన్లు వెంటనే మంజూరు చేయాలని వైకాపా ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు దేవినేని అవినాష్ అన్నారు. శనివారం వైకాపా నాయకుల, కార్యకర్తలతో కలిసి శాంతియుత ర్యాలీ నిర్వహించారు. అనంతరం వీఎంసీ సర్కిల్-3 కార్యాలయంలో జోనల్ కమిషనర్‌కు షమ్మీకి వినతిపత్రం అందజేశారు. అనంతరం అవినాష్ మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వంలో ఉన్న పింఛన్లను కూటమి ప్రభుత్వం తొలగించిందన్నారు. అర్హత ఉన్న వారికి కూడా పెన్షన్లు తొలగిస్తుంటే తూర్పు ఎమ్మెల్యే ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ నూతనంగా ఎవరికీ పింఛన్లు మంజూరు చేయట్లేదని మండిపడ్డారు. మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు, మాజీ మేయర్ రాయన భాగ్యలక్ష్మి, మాజీ డిప్యూటీ మేయర్లు బెల్లం దుర్గ, అవుతూ శైలజ, ఆళ్ల చెల్లారావు, నాయకులు కడియాల బుచ్చిబాబు, సర్నాల తిరుపతిరావు, మాజీ కార్పొరేటర్లు, డివిజన్ల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మురుగు పారదు.. సమస్య తీరదు

టిక్కిల్ రోడ్డులోని కాలువలో ప్లాస్టిక్ వ్యర్థాలు

విజయవాడ సిటీ, న్యూస్‌టుడే: తూర్పు నియోజకవర్గంలో వర్తక, వ్యాపార, వాణిజ్య, విద్యా సంస్థలు, హోటల్స్ ఎక్కువగా ఉన్నాయి. ఆరు లక్షల మందికి పైగా ప్రజలు నివాసం ఉంటున్నారు. నివాసాల నుంచి వచ్చే మురుగు తరలిచేందుకు 175 కి.మీ. భూగర్భ డ్రైనేజీ, 1,266 మ్యాన్‌హోల్స్ ఉన్నాయి. 41 కి.మీ ఓపెన్ డ్రెయిన్లు ఉన్నాయి. దుకాణాల సముదాయాలున్న కాలువల్లో ఎక్కువగా ప్లాస్టిక్ కవర్లు, ఖాళీ సీసాలు దర్శనమిస్తున్నాయి. భోజనం, అల్పాహారం ప్లేట్లు, టీకప్పులు ఇలా అనేక ప్లాస్టిక్ వ్యర్థాలు పేరుకుపోతున్నాయి. రోజూ పారిశుద్ధ్య కార్మికులు పూడిక తీసేటప్పుడు కొన్ని వందల కిలోల వ్యర్థాలు వస్తున్నాయని చెబుతున్నారు. ఇవి ఉండడంవల్ల దోమలు ఉద్ధృతంగా ఉంటున్నాయి. ప్రవాహానికి అడ్డుగా మారడం వల్ల మురుగు కదలడం లేదు. వీటి వల్ల పారిశుద్ధ్య సమస్య తలెత్తుతోంది. చిన్నపాటి వర్షం కురిసినా రహదారి ముంపునకు గురవుతోంది. మురుగు ప్రవాహానికి ఆటంకంగా.. పర్యావరణానికి ముప్పుగా ఉన్న వీటిపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని నగర ప్రజలు కోరుతున్నారు.

కొమ్ములు తొలగించరూ..

19వ డివిజన్‌లోని పకీర్‌గూడెం ప్రధాన రహదారి నుంచి జార్జిపేటకు వెళ్లే రహదారి పక్కన చెట్ల కొమ్మలు పడి ఉన్నాయి. వీటి వల్ల రాకపోకలకు అసౌకర్యంగా ఉంటున్నాయి. కొమ్మలు ఎండిపోవడం వల్ల ఏ మాత్రం అగ్గి రాజుకున్నా ప్రమాదం జరిగే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వీటిని తొలగించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

- న్యూస్‌టుడే, లబ్బీపేట (విజయవాడ సిటీ)

తాళపత్ర గ్రంథాలకు శాస్త్రీయ సంరక్షణ

గవర్నర్‌పేట, న్యూస్‌టుడే: రాగూర్ గ్రంథాలయంలో ఉన్న ప్రాచీన తాళపత్ర గ్రంథాల శాస్త్రీయ సంరక్షణ కార్యక్రమాన్ని శనివారం ప్రారంభించారు. కేంద్ర ప్రభుత్వ 'జ్ఞాన భారతం మిషన్ ఏపీ క్లస్టర్ 'సనాతన జీవన్ ట్రస్ట్' ఆధ్వర్యంలో ఈ సంరక్షణ ప్రక్రియ నిర్వహిస్తున్నారు. ట్రస్ట్ కోఆర్డినేటర్ డాక్టర్ ఇందిర మలపాక ఆధ్వర్యంలో తాళపత్ర గ్రంథాల మన్నికను పెంచేందుకు శాస్త్రీయ చర్యలు చేపట్టారు. డ్రై బ్రషింగ్ ద్వారా ధూళిని తొలగించి.. గ్రంథాలకు మెత్తదనాన్ని, సహజసిద్ధమైన మెరుపును పెంచేందుకు నిమ్మగడ్డి నూనెను వినియోగిస్తున్నారు. గ్రంథాలయాధికారిణి కె.రమాదేవి, సిబ్బంది పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికుల సేవలు ఎనలేనివి

సన్మానం అందుకున్న పారిశుద్ధ్య కార్మికులతో అసోసియేషన్ సభ్యులు

పటమట, న్యూస్‌టుడే: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంలో పారిశుద్ధ్య కార్మికుల సేవలు ఎనలేనివని పటమట సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు పొన్నగంటి సాంబశివరావు అన్నారు. శనివారం పటమటలోని అసోసియేషన్ కార్యాలయంలో పారిశుద్ధ్య కార్మికులను సత్కరించి నూతన వస్త్రాలు అందజేశారు. అనంతరం వారి సేవలను కొనియాడారు. కార్యదర్శి కొల్లిపర రామ్మోహన్‌రావు, సభ్యులు కోనేరు వెంకటేశ్వరరావు, పెద్ది గోపీచంద్, కొల్లి వెంకట సుబ్బారావు, బొమ్మగాని నాగేశ్వరరావు, లావు వెంకటేశ్వరరావు, వర ప్రసాద్, నాంచారయ్య, దుర్గా మల్లికార్జునరావు పాల్గొన్నారు.

రొమ్ము క్యాన్సర్ చికిత్సలో మెరుగైన ఫలితాలు

అత్యాధునిక వైద్య పరికరంతో డా.రవికిరణ్, చందన

విజయవాడ పాతాసుపత్రి, న్యూస్‌టుడే: రొమ్ము క్యాన్సర్ చికిత్సలో ఏ రకమైన శస్త్రచికిత్స అవసరమో నిర్ణయించడంలో జెనటిక్ ల్యాబ్ ద్వారా అందే జన్యు నివేదిక దిక్సూచిలా పనిచేస్తుందని, రవి అమెరికన్ క్యాన్సర్ కేర్‌లో ఇటీవల అనేక మంది రొమ్ము క్యాన్సర్ బాధితులకు ఈ విధానంలో వైద్యం చేసి మెరుగైన ఫలితాలు సాధించినట్లు హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డా.రవికిరణ్ బొబ్బా తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ.. గతంలో సర్జరీ పూర్తయి, రిపోర్టులు వచ్చాక మాత్రమే తదుపరి చికిత్సను నిర్ణయిస్తారని.. ఇప్పుడు సర్జరీకి ముందే రోగి శరీరంలోని బి.ఆర్.సి.ఎ.1, బి.ఆర్.సి.ఎ.2 వంటి వంశపారంపర్య జన్యువుల స్థితిని ఎన్.జి.ఎస్.ద్వారా తెలుసుకోవడంతో చికిత్స కచ్చితత్వంతో ఉంటుందని చెప్పారు. రవి అమెరికన్ క్యాన్సర్ కేర్‌లో సొంతంగా జెనెటిక్ ల్యాబ్ ఉండడం వల్ల ఈ శస్త్రచికిత్స బ్లూ ప్రింట్ సర్జికల్ ఆంకాలజిస్ట్ అత్యంత వేగవంతంగా అందిందని, తద్వారా రోగులకు మెరుగైన వైద్యాన్ని అందిస్తున్నామని చెప్పారు. సర్జికల్ ఆంకాలజిస్ట్ డా.చందన వేమూరి మాట్లాడుతూ.. రోగి జన్యు విశ్లేషణలో హైరిస్క్ జన్యువులు ఉన్నట్లు తెలిస్తే, భవిష్యత్తులో రెండో రొమ్ముకు క్యాన్సర్ రాకుండా ఉండేలా ముందే జాగ్రత్తలు తీసుకోవచ్చని పేర్కొన్నారు. జన్యు నివేదిక అందుబాటులో ఉంటే క్యాన్సర్ కణాలను తొలగించడంతోపాటు అదే సమయంలో రొమ్ము పునర్నిర్మాణం చేసేందుకు ప్లాన్ చేయవచ్చన్నారు.

మొక్కలతో ఆహ్లాదకర వాతావరణం

మొక్క పంపిణీ చేస్తున్న డిప్యూటీ డైరెక్టర్ చంద్రశేఖర్

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: మొక్కల కారణంగానే వేసవి కాలంలో ఆహ్లాదకరమైన వాతావరణాన్ని పొందవచ్చని నగరపాలక సంస్థ డిప్యూటీ డైరెక్టర్ చంద్రశేఖర్ పేర్కొన్నారు. సత్యనారాయణపురం ప్రాంతంలో శనివారం ఉచితంగా పూల మొక్కలు పంపిణీ చేశారు. చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు నివాసాల్లో మొక్కలను పెంచడాన్ని అలవాటు చేసుకోవాలని కోరారు. మహిళలకు మొక్కలను అందజేశారు.

ఆకట్టుకున్న కూచిపూడి నృత్యం

ఇంద్రకీలాద్రి: ఇంద్రకీలాద్రిపై ధర్మపథం కార్యక్రమంలో భాగంగా కాకినాడకు చెందిన శ్రీబాల త్రిపుర సుందరి కూచిపూడి నాట్య పాఠశాల విద్యార్థినులు ప్రదర్శించిన నృత్య రూపకం భక్తులను శనివారం ఆకట్టుకుంది. దుర్గా స్తుతి, కామేశ్వరి.. మహేశ్వరి, మూషిక వాహన భక్తి గీతాలకు కళాకారిణుల నృత్య అభినయం అలరించింది. దేవస్థానం సిబ్బంది కళాకారిణులకు ఆలయ మర్యాదలతో అమ్మవారి దర్శనం చేయించి ప్రసాదాలను అందజేశారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

దారి మూసేసి.. అవస్థలు మిగిల్చి..

మెష్‌తో మూసివేసిన మెట్ల మార్గం

కృష్ణలంక, న్యూస్‌టుడే: ప్రజల రాకపోకల విషయంలో మరింత వెసులుబాటును కల్పించాల్సి ఉన్నా మార్గాలను మూసివేస్తే వారి ఇబ్బందులు వర్ణనాతీతం. నేతాజీ వంతెన నుంచి గీతానగర్ కట్ట వరకు ఉన్న జాతీయ రహదారిని ఐరన్ మెష్‌తో సుమారు రెండేళ్ల క్రితం మూసివేయడంతో 16వ డివిజన్ ప్రజల రాకపోకలు ప్రశ్నార్థకంగా మారాయి. ప్రమాదాలు అటుంచి ఉన్న మార్గాలను మూసుకుంటూపోతే రాకపోకలు ఎలాగన్న ప్రశ్న ప్రజల్లో ఉత్పన్నం అవుతోంది.

గీతానగర్ వద్ద ప్రమాదకరంగా రోడ్డు దాటుతున్న వాహనదారులు

రెండేళ్లుగా ఇదే పరిస్థితి: కృష్ణలంక 16వ డివిజన్ పరిధిలో బాలాజీనగర్, సత్యనారాయణ నగర్, గీతానగర్, కోటినగర్, పోలీస్ కాలనీ తదితర ప్రాంతాలు ఉన్నాయి. డివిజన్ పరిధిలోని సర్వీసు రోడ్డుకు అనుసంధానించి నరసింహనాయుడు వీధి, వెంకటేశ్వరరావు వీధి, ఉద్దగిరి గంగయ్య వీధి, శివదుర్గా రోడ్డు, కోరావారి వీధి, గరికపాటి వెంకటేశ్వరరావు వీధి, మహితా పాఠశాల రోడ్డు, పాత ఆంజనేయ స్వామి గుడి తదితర వీధులు ఉన్నాయి. ఆయా వీధుల్లో నివాసం ఉంటున్న ప్రజలు రోజువారీ రాకపోకలకు జాతీయ రహదారిని దాటుకుని వెళ్లడం తప్పించి నగరంలోకి వెళ్లాలంటే ప్రత్యామ్నాయం లేదు. డివిజన్ మొత్తంగా జాతీయ రహదారికి అనుసంధానించి ఉండడంతో రాకపోకలు, ప్రవేశాల నిమిత్తం గతంలో రహదారికి ఆనుకుని మెట్ల మార్గాలు ఉండేవి. ప్రమాదాల నెపంతో రెండేళ్ల క్రితం రహదారికి ఆనుకుని డివిజన్ వ్యాప్తంగా ఐరన్ మెష్ ఏర్పాటు చేయడంతో మెట్ల మార్గాలు నిరుపయోగంగా మిగిలాయి. దీంతో డివిజన్ ప్రజలు రాకపోకలకు సుమారు 250 మీటర్లకు పైగా ప్రయాణించి నేతాజీ వంతెన, గీతానగర్‌ల వరకు వెళ్లాల్సి వస్తోంది. ప్రజల ఇక్కట్లను పరిగణనలోకి తీసుకుని కనీసం రెండు చోట్లయినా మెష్ తొలగించి పాదచారుల రాకపోకలకైనా వీలు కల్పించాల్సిందిగా స్థానిక ప్రజలు కోరుతున్నారు.

జాతీయ స్థాయి పోటీల్లో ప్రతిభ

విద్యార్థులతో ప్రిన్సిపల్ సునీత

మొగల్రాజపురం(విజయవాడ సిటీ), న్యూస్‌టుడే: ఇటీవల మీరట్‌లోని విద్యా విశ్వవిద్యాలయంలో నిర్వహించిన జాతీయ స్థాయి సదస్సులో సిద్ధార్థ ఫార్మసీ కళాశాల విద్యార్థులు ప్రతిభ కనబర్చి బహుమతులు సాధించారని ప్రిన్సిపల్ ఆచంటి సునీత తెలిపారు. బీఫార్మసీ ద్వితీయ సంవత్సరం చదువుతున్న శైలేష్, దినేష్‌లు 'టెలీమెడిసిన్‌లో కృత్రిమ మేధస్సు సమీకరణం, దీర్ఘకాల వ్యాధుల చికిత్సలో విప్లవాత్మక మార్పులు' అనే అంశంపై ఈ పోస్టర్ ప్రదర్శనలో ద్వితీయ, ఫార్మాడీ ద్వితీయ సంవత్సరం విద్యార్థులు ఎం.మురళీకృష్ణ, పి.హిమశ్రీ.. కృత్రిమ మేధస్సు, డేటా ఆధారిత ప్రెసిషన్ థెరపీ అనే అంశంపై ఈ పోస్టర్ ప్రదర్శన ద్వితీయ స్థానాల్లో నిలిచాయని తెలియజేశారు. ఈ సందర్భంగా వారిని ప్రిన్సిపల్ అభినందించారు.

ఎన్యూమరేటర్లకు ప్రజలు సహకరించాలి

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: జనగృహ గణన చేసే ఎన్యూమరేటర్లకు నగర ప్రజలు సహకరించాలని నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర పేర్కొన్నారు. ఈ నెల ఒకటో తేదీ నుంచి 30వ తేదీ వరకు జరిగే జనగృహ గణనలో భాగంగా ఎన్యూమరేటర్లు.. తమకు కేటాయించిన గృహాల వద్దకు వెళ్లి ప్రజల నుంచి వివరాలను తెలుసుకుని నమోదు చేయాలన్నారు. డిజిటల్ విధానంలో జనగృహ గణన జరుగుతుందని వెల్లడించారు. ఇంటి పరిస్థితి, తాగునీటి వనరు, ఇంటర్నెట్ సౌకర్యం, టీవీ, ఇలా.. వివిధ రకాల ప్రశ్నలకు సంబంధించిన వివరాలను సేకరిస్తారని తెలిపారు. ప్రజలు ఎలాంటి అపోహలు చెందాల్సిన అవసరం లేదని, ప్రభుత్వ పథకాలకు జనగణనకు ఎలాంటి సంబంధం లేదన్నారు. కలెక్టర్ కార్యాలయంలో కంట్రోల్ రూమును ఏర్పాటు చేస్తున్నట్లుగా తెలిపారు.

ఆకతాయిలకు అడ్డుకట్ట వేయలేరా?

శాంపిల్ భవనం ప్రాంగణంలో ఆటోల అనధికార పార్కింగ్

కృష్ణలంక, న్యూస్‌టుడే: రాణిగారితోట 17వ డివిజన్ శాంపిల్ భవన ప్రాంగణం ఆకతాయిల అడ్డాగా మారడంపై స్థానికులు ఆందోళన చెందుతున్నారు. ఈ ప్రాంగణంలో శానిటేషన్ కార్యాలయం, మలేరియా రక్త పరీక్ష కేంద్రం, 78, 79 నంబర్ల వార్డు సచివాలయాలు, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, డ్వాక్రా సంఘాల మహిళల సమావేశపు భవనాలు ఉన్నాయి. ప్రాధాన్యతను సంతరించుకున్న ప్రాంగణంలో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టాల్సిన విభాగాలు నిర్లక్ష్యంగా వదిలేయడంతో ఆకతాయిల అడ్డాగా మారినట్లు స్థానికులు చెబుతున్నారు. ఇప్పటికైనా వీఎంసీ అధికారులు దృష్టి సారించి చర్యలు చేపట్టాల్సిందిగా ప్రజలు కోరుతున్నారు.

గేటు లేదు.. వాచ్‌మెన్ లేదు: నిత్యం పని వేళల్లో ప్రజల రాకపోకలతో శాంపిల్ భవనం ఆవరణ సందడిగా ఉంటుంది. పలు విభాగాల కార్యాలయాలు ఉన్నప్పటికీ రక్షణగా మెయిన్ గేటు, వాచ్‌మెన్ ఏర్పాటు లేకపోవడంతో ప్రాంగణం ఆకతాయిలకు అడ్డాగా మారింది. కార్యాలయాల సిబ్బంది సాయంత్రం విధులు ముగించుకుని వెళ్లిపోయిన తర్వాత ప్రాంగణ ఆవరణలో ఆటో, ఇతర వాహనాలను పార్కింగ్ చేస్తున్నారు. పార్కింగ్ చేసిన ఆటోల్లో కూర్చొని ఆకతాయిలు మద్యం సేవించడం వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతుండడంతో స్థానికులు భయాందోళనకు లోనవుతున్నారు. మద్యం మత్తులో ఆవరణలో ఉన్న జాతీయ నాయకుల విగ్రహాలను సైతం ఆకతాయిలు ధ్వంసం చేస్తున్నారు. ఇప్పటికైనా వీఎంసీ అధికారులు స్పందించి గేటు, వాచ్‌మెన్ ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. అంతేకాకుండా నిఘా కెమెరాలను కూడా పెట్టించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

వందేభారత్ లోకో పైలట్ ఉద్యోగ విరమణ

రైల్వేస్టేషన్, న్యూస్‌టుడే: దక్షిణ మధ్య రైల్వే విజయవాడ డివిజన్‌లో లోకో పైలట్‌గా 38 ఏళ్ల పాటు సేవలు అందించిన ఎన్.వి.రమణ పదవీ విరమణ చేశారు. దేశంలోనే ప్రతిష్టాత్మకమైన వందే భారత్ ఎక్స్‌ప్రెస్ విజయవాడ-విశాఖపట్నం ప్రారంభ సర్వీసు నుంచి తన పదవీ విరమణ చివరి ప్రయాణం వరకు ఎన్‌వి.రమణ నడిపి ప్రత్యేక గుర్తింపు పొందారు. తన కెరీర్‌లో ఉన్నతాధికారుల నుంచి ఎన్నో పురస్కారాలు, రివార్డులు అందుకున్న ఆయన రైల్వే శాఖలో తనకంటూ ఒక ప్రత్యేక ముద్ర వేశారు. కేవలం లోకో పైలట్‌గానే కాకుండా సత్యనారాయణపురం లోని ఈ.టి.టి.సిలో అధ్యాపకుడిగా పని చేసి

విజయవాడ పశ్చిమ

రమణ దంపతులను సత్కరిస్తున్న ఉద్యోగులు, యూనియన్ నాయకులు

వందేభారత్ లోకో పైలట్ ఉద్యోగ విరమణ

రైల్వేస్టేషన్, న్యూస్‌టుడే: దక్షిణ మధ్య రైల్వే విజయవాడ డివిజన్‌లో లోకో పైలట్‌గా 38 ఏళ్ల పాటు సేవలు అందించిన ఎన్.వి.రమణ పదవీ విరమణ చేశారు. దేశంలోనే ప్రతిష్టాత్మకమైన వందే భారత్ ఎక్స్‌ప్రెస్ విజయవాడ-విశాఖపట్నం ప్రారంభ సర్వీసు నుంచి తన పదవీ విరమణ చివరి ప్రయాణం వరకు ఎన్‌వి.రమణ నడిపి ప్రత్యేక గుర్తింపు పొందారు. తన కెరీర్‌లో ఉన్న తాధికారుల నుంచి ఎన్నో పురస్కారాలు, రివార్డులు అందుకున్న ఆయన రైల్వే శాఖలో తనకంటూ ఒక ప్రత్యేక ముద్ర వేశారు. కేవలం లోకో పైలట్‌గానే కాకుండా సత్యనారాయణపురంలోని ఈ.టి.టి.సిలో అధ్యాపకుడిగా పనిచేసి ఎంతో మందికి శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా శనివారం నిర్వహించిన వీడ్కోలు సభలో సహోద్యోగులు, యూనియన్ నాయకులు రమణ దంపతులను ఘనంగా సత్కరించారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

విజయవాడ వన్‌టౌన్ : 90320 99986

స్పందన: ★ చిట్టినగర్ సొరంగ మార్గం అమ్మవారి ఆలయం పక్క వీధిలో రంగుమారిన మంచినీరు సరఫరా అవుతోందని స్థానికులు మేమున్నాం మీకు తోడుగాకు సమాచారం ఇచ్చారు. దీనిపై శనివారం వార్త ప్రచురితమైంది. స్పందించిన మంచినీటి విభాగం అధికారులు ఆ ప్రాంతంలో మంచినీటి పరీక్షలు నిర్వహించారు. **- న్యూస్‌టుడే, విజయవాడ వన్‌టౌన్**

? భవానీపురం ఎల్ఐసీ భవనం ప్రాంతంలో కుక్కల బెడద అధికంగా ఉంది. **- రామకృష్ణ, స్థానికుడు.**

✔ పరిశీలించి వాటిని పట్టుకునేందుకు చర్యలు తీసుకుంటాం. **- సోమశేఖర్, అసిస్టెంట్ వెటర్నరీ విభాగం అధికారి.**

? చిట్టినగర్ చిట్టిగారి పార్క్ ఆవరణలో చెత్త పేరుకుపోతుంది. **- శీలిష, స్థానికురాలు** ✔ కార్మికులతో చెత్త తరలించేందుకు చర్యలు తీసుకుంటాం. - వేణుగోపాల్, స్థానిక శానిటరీ అధికారి. **- న్యూస్‌టుడే, విజయవాడ వన్‌టౌన్**

ఆకట్టుకున్న కూచిపూడి నృత్యం

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే: ఇంద్రకీలాద్రిపై ధర్మపథం కార్యక్రమంలో భాగంగా కాకినాడకు చెందిన శ్రీబాల త్రిపుర సుందరి కూచిపూడి నాట్య పాఠశాల విద్యార్థినులు ప్రదర్శించిన నృత్య రూపకం భక్తులను శనివారం ఆకట్టుకుంది. దుర్గా స్తుతి, కామేశ్వరి.. మహేశ్వరి, మూహిక వాహన భక్తి గీతాలకు కళాకారిణుల నృత్య అభినయం అలరించింది.

నృత్య ప్రదర్శనలో కళాకారిణుల అభినయం

దేవస్థానం సిబ్బంది కళాకారిణులకు ఆలయ మర్యాదలతో అమ్మవారి దర్శనం చేయించి ప్రసాదాలను అందజేశారు.

వరుస చోరీలు.. ఆందోళనలో ప్రజలు

భవానీపురం, న్యూస్‌టుడే

◆ ఇటీవల బైపాస్ రహదారి వెంట ఉన్న ఒక దుకాణం తలుపులు పగలగొట్టి అందులోని రూ. 2 లక్షలు విలువైన సరకును దొంగలు మాయం చేశారు. ◆ కొన్ని రోజుల కిందట గొల్లపూడి హైస్కూలు సమీపంలో రహదారిపై నడుచుకుంటూ వెళ్తున్న మహిళ మెడలోని బంగారపు గొలుసును దొంగలు లాక్కొని పరారయ్యారు. ◆ భవానీపురం స్టేషన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో దొంగలు హడలెత్తిస్తున్నారు. దుకాణాలు, గృహాల్లో దొంగతనాలకు పాల్పడుతున్నారు. ఇటీవల కాలంలో వరుస దొంగతనాలు జరుగుతుండడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. రూ. లక్షల్లో డబ్బులు, బంగారం, సరుకు మాయం అవుతున్నాయి. ఇటీవల కాలంలో ముఖ్యమైన కూడళ్లు, రహదారులపై పోలీసులు సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. అయినప్పటికీ దొంగతనాలు జరుగుతున్నాయని స్థానికులు వాపోతున్నారు.

అప్రమత్తత అవసరం

ప్రస్తుతం వేసవి కాలం కావడంతో కొందరు దాబాల మీదకు వెళ్లి నిద్రపోతుంటారు. దీంతో దొంగతనాలు జరిగే అవకాశాలు ఎక్కువ ఉన్నాయి. శివారు ప్రాంతాలైన భవానీపురం, గొల్లపూడి తదితర ప్రాంతాలు నిర్మానుష్యంగా ఉంటాయి. దీంతో మహిళలు నడుచుకుంటూ వెళ్తున్న సమయంలో వారి మెడల్లో గొలుసులు లాక్కొని వెళ్తున్నారు.

భద్రత పర్యవేక్షణ లేక..

ఆయా అపార్టుమెంట్లలో భద్రతా పరంగా సరైన పర్యవేక్షణ లేకపోవడంతో దొంగతనాలు జరుగుతున్నాయి. గతంలో పోలీసులు అపార్టుమెంట్లలో భద్రతను పెంచుకోవాలని, సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. పోలీసులు అవగాహన కార్యక్రమాలను సైతం నిర్వహించారు. వాటిని కొందరు పాటించకపోవడం, నిర్లక్ష్యం కారణాలతో దొంగతనాలు జరిగేందుకు కారణమవుతున్నాయి. చాలా వరకు అపార్టుమెంట్లు, గ్రూపు హౌస్‌ల్లో సీసీ కెమెరాలు కూడా లేని పరిస్థితి. వాచ్‌మెన్‌లు కూడా చాలా అపార్టుమెంట్లలో లేరు.

దూర ప్రాంతాలు కావడంతో..

జాతీయ రహదారి వెంట భవానీపురం, గొల్లపూడి ప్రాంతాలు ఉండడంతో దూర ప్రాంతాలు, ఇతర రాష్ట్రాలకు చెందిన దొంగలు కూడా ఎక్కువగా వస్తున్నారు. సాధారణ ప్రజలు మాదిరిగా అపార్టుమెంట్లలోకి చొరబడి దొంగతనాలకు పాల్పడుతున్నారు. పోలీసులు సైతం రాత్రి గస్తీ ఏర్పాటు చేస్తే కొంత వరకు ఫలితం ఉండే అవకాశం ఉంటుందని స్థానికులు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు.

◆ ఈ విషయమై భవానీపురం స్టేషన్ సీఐ ఉమామహేశ్వరరావును 'న్యూస్‌టుడే' సంప్రదించగా.. దొంగతనాల నివారణకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. రహదారుల వెంట సీసీ కెమెరాలను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని చెప్పారు.

ఇటీవల చోరీ జరిగిన ప్రాంతాన్ని పరిశీలిస్తున్న పోలీసులు

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: జన, గృహ గణన చేసే ఎన్యూమరేటర్లకు నగర ప్రజలు సహకరించాలని నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర పేర్కొన్నారు. ఈ నెల ఒకటో తేదీ నుంచి 30వ తేదీ వరకు జరిగే జన, గృహ గణనలో భాగంగా ఎన్యూమరేటర్లు.. తమకు కేటాయించిన గృహాల వద్దకు వెళ్లి ప్రజల నుంచి వివరాలను తెలుసుకుని నమోదు చేయాలన్నారు.

ఎన్యూమరేటర్లకు ప్రజలు సహకరించాలి

మాట్లాడుతున్న కమిషనర్ ధ్యానచంద్ర

డిజిటల్ విధానంలో జన గృహ గణన జరుగుతుందని వెల్లడించారు. ఇంటి పరిస్థితి, తాగునీటి వనరు, ఇంటర్నెట్ సౌకర్యం, టీవీ, ఇలా.. వివిధ రకాల ప్రశ్నలకు సంబంధించిన వివరాలను సేకరిస్తారని తెలిపారు. ప్రజలు ఎలాంటి అపోహలు చెందాల్సిన అవసరం లేదని, ప్రభుత్వ పథకాలకు జన గణనకు ఎలాంటి సంబంధం లేదన్నారు. కలెక్టర్ కార్యాలయంలో కంట్రోల్ రూమును ఏర్పాటు చేస్తున్నట్లుగా తెలిపారు.

పేదల పింఛన్లపై వైకాపా అసత్య ప్రచారం తగదు

పటమట, న్యూస్‌టుడే: పేదల పింఛన్ల పేరుతో మొసలికన్నీరు కారుస్తున్న వైకాపా నేతలు దేవినేని అవినాష్, వెలంపల్లి శ్రీనివాస్, మల్లాది విష్ణు ముందుగా తమ వైకాపా పాలనలో చేసిన అన్యాయాలకు సమాధానం చెప్పాలని ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ సవాల్ విసిరారు. నగరంలో వైకాపా నేతలు శనివారం నిర్వహించిన ర్యాలీ పూర్తిగా నాటకరంగానికి చెందిన ప్రదర్శన మాత్రమేనని విమర్శించారు. 2019 నుంచి 2024 వరకు వైకాపా పాలనలో తొలగించిన వేలాది మంది వృద్ధులు, దివ్యాంగులు, వితంతువుల పింఛన్లపై గురించి చెప్పాలన్నారు. తెదేపా ప్రభుత్వంలో ఒక కుటుంబంలో ఎంతమంది అర్హులుంటే అంతమందికీ పింఛన్లు అందజేసి నిజమైన నాంది పలికామని తెలిపారు. ఇకనైనా వైకాపా నేతలు నాటకాలను మానుకోవాలని హితవు పలికారు.

పలువురు నాయకులు భాజపాలో చేరిక

విద్యాధరపురం, న్యూస్‌టుడే: ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వాన్ని బలపరిచేందుకు ఆర్యవైశ్య ప్రముఖులు ముందుకు రావడం అభినందనీయమని ఎన్టీఆర్ జిల్లా భాజపా అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్ అన్నారు. గట్టువెనక ప్రాంతానికి చెందిన వివిధ పార్టీలకు చెందిన చీదెళ్ల దుర్గాప్రసాద్, మద్దాలి శ్రీనివాసరావు, పి.అయ్యప్ప, ఆలపాటి మణికంఠ, పొన్నూరు శ్రీనివాస్ తదితరులు మాజీ కార్పొరేటరు నరేంద్ర రాఘవ నేతృత్వంలో భాజాపా సభ్యత్వం శనివారం స్వీకరించారు. వారికి జిల్లా అధ్యక్షుడు కండువాలు వేసి స్వాగతం పలికారు. కార్యక్రమంలో భాజపా నాయకులు గన్నవరపు శ్రీనివాస్, విస్సంశెట్టి శ్రీనివాస్, పి.శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

కండువాలు వేసి ఆహ్వానిస్తున్న భాజపా ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్

శిక్షణ శిబిరాలు వినియోగించుకోండి

విద్యాధరపురం, న్యూస్‌టుడే: వేసవి శిక్షణ శిబిరాలను విద్యార్థులు వినియోగించుకోవాలని అమరావతి బాలోత్సవం కార్యదర్శి పిన్నమనేని మురళీకృష్ణ తెలిపారు. లేబరుకాలనీలోని జీఎన్ఆర్ మున్సిపల్ హైస్కూల్‌లో 15 రోజుల పాటు నిర్వహించనున్న వేసవి శిక్షణ శిబిరాన్ని శనివారం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. 15 ఏళ్లలోపు ఉన్న విద్యార్థులు శిక్షణ శిబిరాల్లో చిత్రలేఖనం, నృత్యం వంటివి ఉచితంగా నేర్చుకునేందుకు అవకాశం ఉందన్నారు. చదువుతోపాటు ఇటువంటి అంశాలను నేర్చుకుంటే భవిష్యత్తులో ఉపయోగపడతాయన్నారు. చెట్లకు నీరు పోయడం, పుస్తకాలు చదవడం, పెద్దలతో తెలియని అంశాల గురించి చర్చించడం వంటి చేయడం ద్వారా జ్ఞానాన్ని పొందవచ్చన్నారు. కార్యక్రమంలో జాషువా సాంస్కృతిక కార్యదర్శి నారాయణరావు, ఎంబీవీకే బాధ్యులు క్రాంతి, బాలోత్సవం ప్రతినిధి న్యూటన్, శిక్షకులు శ్వేత, క్రాంతి, ప్రణతి, వాలంటీర్ కరీ మున్నీసా, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న అమరావతి బాలోత్సవం కార్యదర్శి మురళీకృష్ణ

రోడ్డు ఆక్రమిస్తే కేసులు

విద్యాధరపురం, న్యూస్‌టుడే: కాళేశ్వరరావు మార్కెట్ కూడలిలో పాదచారులకు, వాహనచోదకులకు సమస్యలు సృష్టిస్తున్న తోపుడు బండ్లు, హాకర్లను వన్‌టౌన్ ట్రాఫిక్, పశ్చిమ ఏసీపీలు రామచంద్రరావు, దుర్గారావు నేతృత్వంలో పోలీసు సిబ్బంది శనివారం తొలగించారు. నగర పోలీసు కమిషనర్ రాజశేఖరబాబు, ట్రాఫిక్ డీసీపీ షిరీన్ బేగం ఆదేశాల మేరకు టాక్టికల్ అర్బనిజం కార్యక్రమంలో భాగంగా ట్రాఫిక్, శాంతి భద్రతల విభాగం పోలీసులు ప్రత్యేక డ్రైవ్ చేపట్టారు. శిరస్త్రాణ ధారణపై అవగాహన కార్యక్రమం చేపట్టారు. కాళేశ్వరరావు మార్కెట్టు, భావన్నారాయణ వీధి, చిట్టూరి కాంప్లెక్స్, బీఆర్పీ రోడ్డులో పాదచారులకు ఇబ్బందులు కలిగిస్తున్న తోపుడు బండ్ల నిర్వాహకులకు కౌన్సెలింగ్ నిర్వహించారు. కార్యక్రమంలో వన్‌టౌన్ సీఐ గుణరాము, ట్రాఫిక్ సీఐ ఉమామహేశ్వరరావు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తోపుడు బండ్లు తొలగింపులో ఏసీపీలు దుర్గారావు, రామచంద్రరావు, ట్రాఫిక్ సీఐ ఉమామహేశ్వరరావు

ఇంటర్‌లో రాష్ట్రస్థాయి మార్కులు

సీనియర్ ఇంటర్ MPC	సీనియర్ ఇంటర్ MEC	సీనియర్ ఇంటర్ CEC
983 /1000	963 /1000	967/1000
జూనియర్ ఇంటర్ MPC	జూనియర్ ఇంటర్ MEC	జూనియర్ ఇంటర్ CEC
460/470	481/500	485/500

100/100 marks in Commerce, Economics and Civics

త్రివేణి కాలేజెస్

Top in Academics.. Best in Placements

బాలికల క్యాంపస్ — NSM స్కూల్‌రోడ్, పటమట. సెల: 88978 43456, 87904 66755

కో-ఎడ్యుకేషన్ క్యాంపస్ — సీతారాంపురం సిగ్నల్స్ దగ్గర, ఏలూరురోడ్డు. సెల: 93939 65566, 93460 36644

కో-ఎడ్యుకేషన్ క్యాంపస్ — పాతచెక్‌పోస్ట్ సెంటర్, ఆటోనగర్ టెర్మినల్ దగ్గర. సెల: 88978 13456, 87904 66766

డిగ్రీ: B.Sc (Computer Science), B.Sc (Data Science), B.Com (Computers), BBA(General) — Degree with CRT & Campus Placements

ఇంటర్: MPC, MEC, CEC — Inter with EAMCET (or) CMA Foundation

అడ్మిషన్లు జరుగుచున్నవి

జాతీయ స్థాయి పోటీల్లో ప్రతిభ

మొగల్రాజపురం(విజయవాడ సిటీ), న్యూస్‌టుడే: ఇటీవల మీరట్‌లోని విద్యా విశ్వవిద్యాలయంలో నిర్వహించిన జాతీయ స్థాయి సదస్సులో సిద్ధార్థ ఫార్మసీ కళాశాల విద్యార్థులు ప్రతిభ కనబర్చి బహుమతులు సాధించారని ప్రిన్సిపల్ ఆచంటి సునీత తెలిపారు. బీఫార్మసీ ద్వితీయ సంవత్సరం చదువుతున్న శైలేష్, దినేష్‌లు 'టెలీమెడిసిన్‌లో కృత్రిమ మేధస్సు సమీకరణం, దీర్ఘకాల వ్యాధుల చికిత్సలో విప్లవాత్మక మార్పులు' అనే అంశంపై ఈ పోస్టర్ ప్రదర్శనలో ద్వితీయ, ఫార్మాడీ ద్వితీయ సంవత్సరం విద్యార్థులు ఎం.మురళీకృష్ణ, పి.హిమశ్రీ.. కృత్రిమ మేధస్సు, డేటా ఆధారిత ప్రెసిషన్ థెరపీ అనే అంశంపై ఈ పోస్టర్ ప్రదర్శన ద్వితీయ స్థానాల్లో నిలిచాయని తెలియజేశారు. ఈ సందర్భంగా వారిని ప్రిన్సిపల్ అభినందించారు.

ప్రతిభ కనబరిచిన విద్యార్థులతో ప్రిన్సిపల్ సునీత

పారిశుద్ధ్య కార్మికుల సేవలు ఎనలేనివి

పటమట, న్యూస్‌టుడే: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంలో పారిశుద్ధ్య కార్మికుల సేవలు ఎనలేనివని పటమట సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు పొన్నగంటి సాంబశివరావు అన్నారు. శనివారం పటమటలోని అసోసియేషన్ కార్యాలయంలో పారిశుద్ధ్య కార్మికులను సత్కరించి నూతన వస్త్రాలు అందజేశారు. అనంతరం వారి సేవలను కొనియాడారు.

విరిగిన చప్టాలు.. ప్రమాదాలకు నిలయాలు

విజయవాడ వన్‌టౌన్, న్యూస్‌టుడే

◆ కొత్తపేట చేపల మార్కెట్‌కు చెందిన శ్రీకాంత్ స్థానికంగా ఉండే ఓ కళాశాలలో చదువుకుంటున్నారు. సైకిల్‌పై కళాశాలకు వెళ్లి తిరిగొస్తుంటారు. ఈ క్రమంలో రోడ్డుపై పగిలిన చప్టా కారణంగా సైకిల్ మీద నుంచి జారి పడడంతో గాయపడ్డారు.

◆ పాతబస్తీ వ్యాప్తంగా ప్రధాన కూడళ్లలో డ్రెయిన్లపై రోడ్లకు అనుసంధానంగా ఏర్పాటు చేసిన చప్టాలు ప్రమాదాలకు నిలయంగా మారాయి. వాటిలో కొన్ని మరమ్మతులకు గురయ్యాయి. ఫలితంగా ప్రజలు, వాహనదారులు రాకపోకల సమయంలో ప్రమాదాలకు గురవుతున్నారు. రాత్రులు తీవ్ర ఇబ్బందిగా ఉంటోందని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

పశ్చిమ నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన చప్టాలు అన్ని పురాతనమైనవి. పదేళ్ల కిందట ఏర్పాటు చేసినవే ఇప్పటికి దర్శనమిస్తున్నాయి. ఫలితంగా తీవ్ర ఇబ్బంది పడుతున్నామని ప్రజలు వాపోతున్నారు. వాటి స్థానంలో నూతన వాటిని ఏర్పాటు చేయాలని చెబుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత పాలకులు, అధికారులు స్పందించి నూతన వాటిని ఏర్పాటు చేయాలని వారంతా విజ్ఞప్తి చేస్తున్నారు.



నైజాంగేటు కూడలిలో..

ఏయే ప్రాంతాల్లో

కొత్తపేట, బ్రాహ్మణవీధి, బీఆర్పీరోడ్డు, మల్లికార్జునపేట, చేపల మార్కెట్, కేఆర్ మార్కెట్, పంజా సెంటర్, వించిపేట, నైజాంగేటు, కేఎల్ రావు, నగర్, చిట్టినగర్, సొరంగ మార్గం, విద్యాధరపురం, భవానీపురం, చెరువు సెంటర్ ప్రాంతాలు

➤ డివిజన్లు: 12 ➤ ఎంత మందికి అవస్థలు : సుమారు 25 వేల మంది ➤ ఎన్ని మార్చాలి: దాదాపు 2 వేలు ➤ ఎన్ని ప్రమాదాలు జరిగాయి: సుమారు 450

మొక్కలతో ఆహ్లాదకర వాతావరణం

మొక్క పంపిణీ చేస్తున్న డిప్యూటీ డైరెక్టర్ చంద్రశేఖర్

నగరపాలక సంస్థ: మొక్కల కారణంగానే వేసవి కాలంలో ఆహ్లాదకరమైన వాతావరణాన్ని పొందవచ్చని నగరపాలక సంస్థ డిప్యూటీ డైరెక్టర్ చంద్రశేఖర్ పేర్కొన్నారు. సత్యనారాయణపురం ప్రాంతంలో శనివారం ఉచితంగా పూల మొక్కలు పంపిణీ చేశారు. చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు నివాసాల్లో మొక్కలను పెంచడాన్ని అలవాటు చేసుకోవాలని కోరారు. మహిళలకు మొక్కలను అందజేశారు.

వైభవంగా గ్రామోత్సవం

లబ్బీపేట(విజయవాడ సిటీ), న్యూస్‌టుడే: తాళ్లపాక అన్నమాచార్యుల జయంతి ఉత్సవాల్లో భాగంగా శనివారం పున్నమ్మతోటలోని టీటీడీ కల్యాణ మండపం నుంచి లబ్బీపేటలోని వేంకటేశ్వరస్వామి ఆలయం వరకు పురవీధుల్లో అన్నమాచార్యుల విగ్రహాన్ని ఊరేగించారు.

రొమ్ము క్యాన్సర్ చికిత్సలో మెరుగైన ఫలితాలు

విజయవాడ పాతాసుపత్రి, న్యూస్‌టుడే: రొమ్ము క్యాన్సర్ చికిత్సలో ఏ రకమైన శస్త్రచికిత్స అవసరమో నిర్ణయించడంలో జెనటిక్ ల్యాబ్ ద్వారా అందే జన్యు నివేదిక దిక్సూచిలా పనిచేస్తుందని, రవి అమెరికన్ క్యాన్సర్ కేర్‌లో ఇటీవల అనేక మంది రొమ్ము క్యాన్సర్ బాధితులకు ఈ విధానంలో వైద్యం చేసి మెరుగైన ఫలితాలు సాధించినట్లు హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డా.రవికిరణ్ బొబ్బా తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ.. గతంలో సర్జరీ పూర్తయి, రిపోర్టులు వచ్చాక మాత్రమే తదుపరి చికిత్సను నిర్ణయిస్తారని.. ఇప్పుడు సర్జరీకి ముందే రోగి శరీరంలోని బి.ఆర్.సి.ఎ.1, బి.ఆర్.సి.ఎ.2 వంటి వంశపారంపర్య జన్యువుల స్థితిని ఎన్.జి.ఎస్.ద్వారా తెలుసుకోవడంతో చికిత్స కచ్చితత్వంతో ఉంటుందని చెప్పారు. రవి అమెరికన్ క్యాన్సర్ కేర్‌లో సొంతంగా జెనెటిక్ ల్యాబ్ ఉండడం వల్ల ఈ శస్త్రచికిత్స బ్లూ ప్రింట్ సర్జికల్ ఆంకాలజిస్ట్ అత్యంత వేగవంతంగా అందిందని, తద్వారా రోగులకు మెరుగైన వైద్యాన్ని అందిస్తున్నామని చెప్పారు. సర్జికల్ ఆంకాలజిస్ట్ డా.చందన వేమూరి మాట్లాడుతూ.. రోగి జన్యు విశ్లేషణలో హైరిస్క్ జన్యువులు ఉన్నట్లు తెలిస్తే, భవిష్యత్తులో రెండో రొమ్ముకు క్యాన్సర్ రాకుండా ఉండేలా ముందే జాగ్రత్తలు తీసుకోవచ్చని పేర్కొన్నారు. జన్యు నివేదిక అందుబాటులో ఉంటే క్యాన్సర్ కణాలను తొలగించడంతోపాటు అదే సమయంలో రొమ్ము పునర్నిర్మాణం చేసేందుకు ప్లాన్ చేయవచ్చన్నారు.

అత్యాధునిక వైద్య పరికరంతో డా.రవికిరణ్, చందన తదితరులు

వేధిస్తున్న భర్తపై ఫిర్యాదు

విద్యాధరపురం, న్యూస్‌టుడే: వ్యసనాలకు బానిసై కొత్తూరు తాడేపల్లిలో జి.భవానీ భర్త చిన్న శ్రీనివాసరావు దంపతులు నివాసముంటున్నారు. వారికి 18 ఏళ్ల కిందట వివాహమైంది. భర్త లారీ డ్రైవర్‌గా పని చేస్తుంటారు. వీరికి ఒక కుమరుడు ఉన్నాడు. ఈ క్రమంలో భర్త శ్రీనివాసరావు మద్యానికి బానిసై వేధిస్తుండడంతో తల్లి శ్యామలతో కలిసి ఉంటున్నారు. ఈ నేపథ్యంలో శనివారం భార్యను వేధిస్తుండగా నిలదీసిన శ్యామలపై కూడా దాడి చేశారు. ఈ మేరకు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేశారు.

దాడిపై కేసు నమోదు

విద్యాధరపురం, న్యూస్‌టుడే: పాత గొడవల నేపథ్యంలో చిట్టినగర్‌కు చెందిన మోటార్ మెకానిక్ పి.లక్ష్మీనారాయణపై పూల కుండీతో దాడి చేసిన మేనల్లుడు సాయిచంద్‌పై టూటౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు. అక్క కుమారుడని చేరదీస్తే వ్యసనాలకు డబ్బులు ఇవ్వడం లేదన్న కోపంతో తనపై దాడి చేసినట్లు లక్ష్మీనారాయణ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు.

సినిమాలు

గాయపడ్డ సింహం: ఊర్వశి ఐనాక్స్(గాంధీనగర్), అప్సర, స్వర్ణా కాంప్లెక్స్(గవర్నర్‌పేట), తారా స్క్రీన్స్, రవీంద్ర సినిమాస్(పాయకాపురం), రామ్ సినిమాస్(గుణదల), సాయిరామ్(వన్‌టౌన్), స్వాతి(భవానీపురం), లైలా మాల్, పీవీపీ మాల్, పీవీఆర్ మాల్(బందరు రోడ్డు), ట్రెండ్‌సెట్ మాల్(క్యాపిటెల్ సినిమాస్), ఎల్ఈపీఎల్ ఐనాక్స్(పటమట), పవర్ వన్ మాల్(కానూరు), ఏబీఆర్ సినిమాస్(కానూరు). **జెట్‌లీ:** శైలజ, ఊర్వశి ఐనాక్స్(గాంధీనగర్), స్వర్ణాకాంప్లెక్స్(గవర్నర్‌పేట), తారా స్క్రీన్స్, రవీంద్ర సినిమాస్(పాయకాపురం), రామ్ సినిమాస్(గుణదల), సాయిరామ్, సౌమ్య(వన్‌టౌన్), స్వాతి(భవానీపురం), లైలా మాల్, పీవీపీ మాల్, పీవీఆర్ మాల్(బందరు రోడ్డు), ట్రెండ్‌సెట్ మాల్(క్యాపిటెల్ సినిమాస్), ఎల్ఈపీఎల్ ఐనాక్స్(పటమట), పవర్ వన్ మాల్(కానూరు), ఏబీఆర్ సినిమాస్(కానూరు). **కర:** అలంకార్, ఊర్వశి ఐనాక్స్(గాంధీనగర్), స్వర్ణాకాంప్లెక్స్(గవర్నర్‌పేట), తారా స్క్రీన్స్, రవీంద్ర సినిమాస్(పాయకాపురం), రామ్ సినిమాస్(గుణదల), సాయిరామ్, సౌమ్య(వన్‌టౌన్), స్వాతి(భవానీపురం), లైలా మాల్, పీవీపీ మాల్, పీవీఆర్ మాల్(బందరు రోడ్డు), ట్రెండ్‌సెట్ మాల్(క్యాపిటెల్ సినిమాస్), ఎల్ఈపీఎల్ ఐనాక్స్(పటమట), పవర్ వన్ మాల్(కానూరు), ఏబీఆర్ సినిమాస్(కానూరు). **వాలా2:** శైలజ(గాంధీనగర్), రామ్ సినిమాస్(గుణదల). పాపం ప్రతాప్: జీ-3(రాజ్-యువరాజ్), ఊర్వశి ఐనాక్స్(గాంధీనగర్), రామ్ సినిమాస్(గుణదల), స్వాతి(భవానీపురం), ఎల్ఈపీఎల్ ఐనాక్స్(పటమట), పవర్ వన్ మాల్(కానూరు),ఏబీఆర్ సినిమాస్(కానూరు). **- న్యూస్‌టుడే, విజయవాడ వన్‌టౌన్**

ఈనాడు

దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు

Cell: 98496 97616

అశ్రునివాళి



జననం 15.07.1956 — తీ॥శే॥ **యాది సాంబశివరావు** గారు — మరణం: 21.04.2026

మాజీ ట్రస్ట్‌బోర్డ్ మెంబరు - శ్రీ దుర్గామల్లేశ్వరస్వామి వార్ల దేవస్థానం, చైర్మన్ - లైన్స్‌క్లబ్ స్మయిల్స్,

మాజీ అధ్యక్షులు - నగరాల ఎడ్యుకేషన్ & వెల్ఫేర్ సొసైటీ, మాజీ ఉపాధ్యక్షులు - టి.డి.పి పార్టీ కృష్ణాజిల్లా, ఉపాధ్యక్షులు-ఆంధ్రప్రదేశ్ నగరాల సంఘం

మానవసేవే మాధవ సేవ అని నమ్మిన సిద్ధాంతం కోసం అహర్నిశలు శ్రమించి, స్వచ్ఛంధ సంస్థల ద్వారా అనేక సేవలు అందించి అందరికి ప్రేమను పంచి, ఒడిదుడుకుల్లో వెన్నుతట్టి మానవతా వాదిగా పేరు గాంచిన మీరు కుటుంబ సభ్యులు, స్నేహితులను వీడి హఠాత్తుగా మరణించడం నమ్మలేనిది... విషాదమైనది. మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆభగవంతుని ప్రార్థిస్తూ...

అల్లుళ్ళు:
గర్రే దుర్గామల్లేశ్వరరావు - కాంతి కుమారి
VINAYAKA BUILDERS
బాయన శ్రీనివాసరావు M.Com, LLB - రాణి
Director- AP TIDCO, State President- CREDAI AP.
Director, SVS Pro-Builders Pvt, Ltd.
ఏనుగుల వెంకటేశ్వరరావు (YV RAO) - హేమ సాయిలక్ష్మి, B.A(Stat), M.B.A
B.Com, MFM,L.L.B FCS, Phd, YV RAO & Associates, Company Secretaries, HYD - VJA.
Mg. Director, Greenfields@NALANDA Pvt. Ltd, eSERVICES@NALANDA Pvt. Ltd.

కుమారుడు: యాది ఆనంద్ ఈశ్వర్
కోడలు: హరి ప్రియాంక
మనవళ్ళు: యాది మహేష్‌వర్ధన్, యాది పవన్‌సాయి కుమార్

మనవళ్ళు: గర్రే ప్రేమ్‌కుమార్, B.B.A, M.B.A; గర్రే దినేశ్వర్, B.Tech, MBA

మనవరాళ్ళు: బాయన హిరణ్మయి సత్య, B.Tech; బాయన సింధు సూర్య, B.Tech, IIT; మనవడు: బాయన సాయి నవదీప్

మనవడు: ఏనుగుల జయ విన్యాస్
మనవరాలు: ఏనుగుల వినయశ్రీ లలిత

పెదకర్మ: 03.05.2026 ఆదివారం మధ్యాహ్నం 12 గంటలకు, సంతాపసభ:ఉదయం10 గంటలకు

మాడపాటి (సోషల్) క్లబ్ ఫంక్షన్ హాలు, రాజకుమారి థియేటర్ వద్ద, వెస్ట్ రైల్వే స్టేషన్ ఎదురుగా, విజయవాడ-1 నందు జరుగును

(c) eenadu

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

సీతారాంపురం-63036 11232, పాయకాపురం- 90631 44761

స్పందన: పాయకాపురం, న్యూస్‌టుడే : కండ్రిక శివారు పాతపాడు రోడ్డులోని మురుగు కాలువలో పూడిక పేరుకు పోయిందని స్థానికులు 'మేమున్నాం మీకు తోడుగా'కు సమాచారం ఇచ్చారు. దీనిపై శనివారం 'ఈనాడు'లో వార్త ప్రచురితమైంది. స్పందించిన పారిశుద్ధ్య అధికారులు కార్మికులతో పూడిక తీయించారు. ? పాయకాపురం పుచ్చలపల్లి సుందరయ్యనగర్ ఎన్టీఆర్ బొమ్మ ప్రధాన రోడ్డు గుంతలమయంగా ఉంది. **- శ్రీలత, స్థానికురాలు**

✔ పరిశీలించి గుంతలు పూడ్చేందుకు చర్యలు తీసుకుంటాం. **- సతీష్, ఏఈ, సర్కిల్-2**

? రాధానగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలోని కాలువలో పూడిక పేరుకుంది. **- నాగేంద్రకుమార్, స్థానికుడు**

✔ కార్మికులతో పూడిక తీయిస్తాం. **- రాజ్‌కుమార్, శానిటరీ అధికారి - న్యూస్‌టుడే, పాయకాపురం**

21 మందికి జైలు శిక్ష

సూర్యారావుపేట: నగరంలో రోడ్డు ప్రమాదాలు నివారించేందుకు కఠిన చర్యలు తీసుకుంటున్నారు. ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజశేఖరబాబు ఆదేశాల మేరకు నగర వ్యాప్తంగా తనిఖీలు చేపట్టారు. ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ల అధికారులు.. మద్యం తాగి వాహనాలు నడిపిన 119 మందిపై కేసులు నమోదు చేశారు. వీరిని సంబంధిత న్యాయస్థానాల్లో ప్రవేశపెట్టగా.. నలుగురికి 3 రోజులు, 12 మందికి రెండు రోజులు, అయిదుగురికి ఒక రోజు చొప్పున జైలుశిక్ష విధించారు. మిగిలిన 98 మందికి రూ.10.25 లక్షలు జరిమానా విధిస్తూ 5వ స్పెషల్ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ కోర్ట్ జడ్జి ఎ.అనిత తీర్పు చెప్పారు.

మంచి నీళ్లు రాక ఇబ్బందులు

సత్యనారాయణపురం(గాంధీనగర్), న్యూస్‌టుడే : స్థానిక 33వ డివిజనలో శనివారం మంచినీళ్లు రాకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. అధికారులు ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా మున్సిపల్ నీళ్లు నిలిపివేయడంతో ఉదయం నుంచి సాయంత్రం వరకు ప్రజలకు అవస్థలు తప్పలేదు. ఎప్పుడు వస్తాయో చెప్పకపోవడంతో సంబంధిత అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా మున్సిపల్ కమిషనర్ చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

అభివృద్ధికి దూరంగా రహదారులు

అజిత్‌సింగ్‌నగర్, న్యూస్‌టుడే

న్యూరాజరాజేశ్వరిపేట, భారతమాత కాలనీల్లో రహదారుల అభివృద్ధి పనులు నిలిచిపోవడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గత ఏడాదిలో బుడమేరు వరదలతో దెబ్బతిన్న రోడ్లు.. అధ్వానంగా మారాయి. ప్రజలు ఈ సమస్యను ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు దృష్టికి తీసుకెళ్లారు. మౌలిక వసతులు కల్పించాలని వినతి పత్రం అందజేశారు. స్పందించిన ఆయన.. నగరపాలక సంస్థ అధికారులతో మాట్లాడి రహదారులు, మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకున్నారు. భారతమాత కాలనీలో పలు చోట్ల ఖాళీ స్థలాలు ఎక్కువగా ఉండడంతో నగరపాలక సంస్థ అధికారులు గత ఏడాది సెప్టెంబరులో రోడ్లపై కంకర పోసి వదిలేశారు. న్యూరాజరాజేశ్వరిపేటలోని అజిత్‌సింగ్‌నగర్ పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న న్యూకాలనీలోని రహదారులను కూడా రూపాంతరం చేశారు. దీంతో రహదారి పూర్తి స్థాయిలో అందుబాటులోకి రాకపోవడంతో స్థానికులు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రాళ్లు జారి ప్రమాదాల బారిన పడుతున్నారు. అధికారులు పరిశీలించి బీటీ లేదా సిమెంట్ రోడ్లుగా అభివృద్ధి చేయాలని స్థానికులు కోరుతున్నారు.

భారతమాత కాలనీలో కంకరపోసి వదిలేసిన రోడ్డు

సమస్యాత్మక ప్రాంతాలు

భారతమాత కాలనీలోని 3వ, 4వ, 5వ, 7వ లైన్లు. సుమారు కిలోమీటరు మేర రహదారులపై కంకర వేసి వదిలేశారు. దుమ్ము, గుంతల సమస్యలు తీవ్రంగా ఉన్నాయి. వీటిని బీటీ రోడ్లుగా, లేదా సిమెంట్ రోడ్లుగా చేయాలని స్థానికులు ఆకాంక్షిస్తున్నారు. రహదారిగా అభివృద్ధి చేయాలంటే సుమారు రూ.1.2 కోట్ల వ్యయం అవసరం. న్యూరాజరాజేశ్వరి పేటలోని పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న న్యూకాలనీలో మూడు రహదారుల అభివృద్ధి పనులు ప్రారంభించినా పూర్తి కాలేదు. సుమారు 500 మీటర్ల దూరం ఉన్న రహదార్లకు రూ. 70 లక్షలు వ్యయం అవుతుందని అంచనా.

అనుమతులు వస్తే..

నూతనంగా రహదారుల పనులకు ఎలాంటి అనుమతులు రాలేదు. అనుమతులు వస్తే పనులు ప్రారంభించి రహదారులను అభివృద్ధి చేస్తాం.

- ఏఈ శ్రావణశ్రీ, సర్కిల్ 2 ఏఈ

✤ **కాలనీల జనాభా :** సుమారు 8 వేలు ✤ **అభివృద్ధి చేయాల్సిన రహదారులు :** సుమారు 7 ✤ **ప్రభావిత ప్రాంతాలు :** భారతమాత కాలనీలోని సుమారు 4 రోడ్లు, న్యూరాజరాజేశ్వరిపేటలోని 3 రోడ్లు ✤ **వీటన్నింటికి అయ్యే ఖర్చు :** సుమారు రూ.1.9 కోట్లు (అంచనా)

తప్పించబోయి ప్రమాదం..

రహదారులపై కంకర రాళ్లతో వాహనాలు నడపడం కష్టంగా మారింది. అదుపుతప్పి ప్రమాదం జరిగే పరిస్థితి నెలకొంది. రాత్రి వేళ భూగర్భ డ్రైనేజీ పనుల కోసం తవ్విన గుంతలు కనిపించడం లేదు. దీనివల్ల ద్విచక్ర వాహనాల చోదకులు, పాపదచారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. **- జి.విజయకుమార్, భారతమాత కాలనీ**

నెలలు గడిచినా..

రహదారి పనులు ప్రారంభించి నెలలు గడిచినా.. పూర్తి చేయకపోవడంతో విద్యార్థులు, ఉద్యోగులు ఇబ్బందులు పడుతున్నారు. రాకపోకలు సాగించాలంటే భయపడుతున్నారు. రాళ్లు వేసి వదిలేయకుండా బీటీ లేదా సిమెంటు రోడ్లుగా అభివృద్ధి చేస్తే.. అందరికీ సౌకర్యంగా ఉంటుంది. **- ఎం.శ్రీనివాస్, స్థానికుడు**

9న సామూహిక షష్టి పూర్తి మహోత్సవం

అజిత్‌సింగ్‌నగర్, న్యూస్‌టుడే : దుర్గాపురంలోని ఘంటసాల సంగీత కళాశాలలో ఈ నెల 9న సామూహిక షష్టిపూర్తి మహోత్సవం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు ఎస్.కామేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమ ప్రచార పత్రాన్ని కళాశాల ప్రాంగణంలో ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ.. 60 ఏళ్లు పూర్తి చేసుకున్న దంపతులు నిర్వహించుకునే షష్టిపూర్తి మహోత్సవం విశిష్టమైనదని చెప్పారు. ఈ నెల 9వ తేదీ ఉదయం హోమాలు, శాంతి పూజలు, మంటపారాధన, సాయంత్రం పార్వతీ సమేత శ్రీచంద్రమౌళీశ్వర స్వామి వారి కల్యాణం ఉంటాయని చెప్పారు. 10న జల్లు స్నానాలు, అవభ్రత స్నానాలు, తలంబ్రాలు, పూర్ణాహుతితో షష్టిపూర్తి ఉత్సవం ముగుస్తుందని వివరించారు. హనుమజ్జయంతి సందర్భంగా 12వ తేదీన సామూహిక పంచామృతాభిషేకం, సింధూర అర్చన, పుష్పాభిషేకం, లక్ష గారెలతో ప్రత్యేక పూజలు చేయనున్నట్లు తెలిపారు. అన్ని వర్గాల వారు.. సంప్రదాయ దుస్తుల్లో పాల్గొనవచ్చని చెప్పారు. యాబలూరి లోకనాథశర్మ సూచనలతో, వేదాంతం రాజగోపాల చక్రవర్తి ఆధ్వర్యంలో పూజలు ఉంటాయని తెలిపారు. కార్యక్రమంలో ఎక్స్‌రే ప్రధాన కార్యదర్శి బోడి ఆంజనేయరాజు, విశ్రాంత తపాలా శాఖ మేనేజర్ చామర్తి వెంకటసుబ్బయ్య పాల్గొన్నారు.

తాళపత్ర గ్రంథాలకు శాస్త్రీయ సంరక్షణ

గవర్నర్‌పేట, న్యూస్‌టుడే : రాగూర్ గ్రంథాలయంలో ఉన్న ప్రాచీన తాళపత్ర గ్రంథాల శాస్త్రీయ సంరక్షణ కార్యక్రమాన్ని శనివారం ప్రారంభించారు. కేంద్ర ప్రభుత్వ 'జ్ఞాన భారతం మిషన్ ఏపీ క్లస్టర్ 'సనాతన జీవన్ ట్రస్ట్' ఆధ్వర్యంలో ఈ సంరక్షణ ప్రక్రియ నిర్వహిస్తున్నారు. ట్రస్ట్ కోఆర్డినేటర్ డాక్టర్ ఇందిర మలపాక ఆధ్వర్యంలో తాళపత్ర గ్రంథాల మన్నికను పెంచేందుకు శాస్త్రీయ చర్యలు చేపట్టారు. డ్రై బ్రషింగ్ ద్వారా ధూళిని తొలగించి.. గ్రంథాలకు మెత్తదనాన్ని, సహజసిద్ధమైన మెరుపును పెంచేందుకు నిమ్మగడ్డి నూనెను వినియోగిస్తున్నారు. ప్రాచీన తాళపత్ర గ్రంథాల్లో ఉన్న జ్ఞానాన్ని భావితరాలకు అందించాలన్న లక్ష్యంతో చేపట్టిన ఈ ప్రక్రియపై సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది. ఈ కార్యక్రమంలో గ్రంథాలయాధికారిణి కె. రమాదేవి, సిబ్బంది పాల్గొన్నారు.

శుద్ధి చేస్తున్న ఇందిర

పేదలకు వరం.. సీఎం సహాయ నిధి

గాంధీనగర్, అజిత్‌సింగ్‌నగర్, న్యూస్‌టుడే : పేదల వైద్య ఖర్చుల భారాన్ని తగ్గించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు తెలిపారు. పేదలకు ఆసరాగా నిలుస్తున్న సీఎం రిలీఫ్ ఫండ్‌ను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. శనివారం బీఆర్‌టీఎస్ రోడ్డులోని ఎమ్మెల్యే కార్యాలయంలో 23, 58 డివిజన్లకు చెందిన పలువురు లబ్ధిదారులకు రూ.2.50 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్, ఎల్ఓసీలు అందజేశారు. ప్రజల ఆరోగ్యానికి ఎప్పుడూ అండగా నిలుస్తామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు నెల్లిబండ్ల బాలస్వామి, పిరియ జగదాంబ, సోమేశ్వరరావు, ఎం. రవికుమార్, అమర్‌నాథ్ పాల్గొన్నారు.

చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు. పక్కన బాలస్వామి తదితరులు

అదరహో.. ఆవకాయ రుచి

విజయవాడ సాంస్కృతికం, న్యూస్‌టుడే : తెలుగు వారి ఇళ్లల్లో ప్రత్యేకమైన వంటకం... ఆవకాయ ఒకటి అని ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు సతీమణి సుజాత అన్నారు. శనివారం అజిత్‌సింగ్‌నగర్‌లోని గుజ్జుల సరళాదేవి కల్యాణ మండపంలో 'అమ్మచేతి ఆవకాయ' కార్యక్రమంలో భాగంగా మహిళలు ఆవకాయ పచ్చడి తయారీ చేశారు. శ్రీదేవి సాంస్కృతిక సాంఘిక సంక్షేమ సంఘం అధ్యక్షురాలు దూపాటి శ్రీదేవి నిర్వహించిన ఈ కార్యక్రమం.. మహిళలకు ఒక ఆట విడుపుగా మారింది. సుమారు 300 మంది పాల్గొని.. ఆవకాయ తయారు చేశారు. రుచుల్లో ప్రత్యేకత కనబరిచిన 15 మందికి లక్కీ డ్రా ద్వారా వన్ గ్రామ్ గోల్డ్ అందజేశారు. సుజాత చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఆమె మాట్లాడుతూ.. వేసవి అంటే మామిడి.. మామిడి అంటే ఆవకాయ.. ప్రతి ఇంట్లో ఉండేదని పేర్కొన్నారు. పెరుగన్నంలో కలుపుకొని తింటే.. ఆ రుచే వేరు.. అని చెప్పారు. శశిరేఖ చైతన్య శిష్య బృందం ప్రదర్శించిన జానపద నృత్యాలు అలరించాయి. సాయి, రాణి, కుమారి పాల్గొన్నారు.

పచ్చడిని పరిశీలిస్తున్న సుజాత

జాతీయ పోటీల్లో ప్రతిభ

మొగల్రాజపురం(విజయవాడ సిటీ), న్యూస్‌టుడే: ఇటీవల మీరట్‌లోని విద్యా విశ్వవిద్యాలయంలో నిర్వహించిన జాతీయ స్థాయి సదస్సులో సిద్ధార్థ ఫార్మసీ కళాశాల విద్యార్థులు ప్రతిభ కనబర్చి బహుమతులు సాధించారని ప్రిన్సిపల్ ఆచంటి సునీత తెలిపారు. బీఫార్మసీ ద్వితీయ సంవత్సరం చదువుతున్న శైలేష్, దినేష్‌లు 'టెలీమెడిసిన్‌లో కృత్రిమ మేధస్సు సమీకరణం, దీర్ఘకాల వ్యాధుల చికిత్సలో విప్లవాత్మక మార్పులు' అనే అంశంపై ఈ పోస్టర్ ప్రదర్శనలో ద్వితీయ, ఫార్మాడీ ద్వితీయ సంవత్సరం విద్యార్థులు ఎం.మురళీకృష్ణ, పి.హిమశ్రీ.. కృత్రిమ మేధస్సు, డేటా ఆధారిత ప్రెసిషన్ థెరపీ అనే అంశంపై ఈ పోస్టర్ ప్రదర్శన ద్వితీయ స్థానాల్లో నిలిచాయని తెలియజేశారు. ఈ సందర్భంగా వారిని ప్రిన్సిపల్ అభినందించారు.

'సామాన్యుడిపై ధరల భారం తగదు'

గవర్నర్‌పేట, న్యూస్‌టుడే : ఎన్నికల ప్రక్రియ ముగియగానే ఏ మాత్రం కనికరం లేకుండా గ్యాస్ ధరలు పెంచి భాజపా ప్రభుత్వం ప్రజలను వంచించిందని సీపీఐ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు పేర్కొన్నారు. శనివారం లెనిన్‌కూడలిలో వాణిజ్య గ్యాస్ ధర పెంపుపై నిరసన కార్యక్రమం చేపట్టారు. ఆయన మాట్లాడుతూ... ఫిబ్రవరితో పోలిస్తే గృహావసర గ్యాస్ సిలిండర రూ.60లకు పెరిగిందని, తాజాగా వాణిజ్య సిలిండర్‌ను రూ.993లు పెంచి హోటళ్లు, చిరువ్యాపారులను దెబ్బతీశారన్నారు. గ్యాస్ కొరత లేదని చెబుతూనే ధర పెంచడం సరికాదన్నారు. అనేక మంది చిరువ్యాపారులు రోడ్డున పడే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. అంతర్జాతీయ మార్కెట్ పేరు చెప్పి అదానీ, అంబానీ వంటి కార్పొరేట్ జేబులు నింపడమే కేంద్ర ప్రభుత్వ లక్ష్యమని విమర్శించారు. పెంచిన ధరలు తగ్గించాలని, లేకపోతే ప్రజా ఉద్యమం చేపడతామని పేర్కొన్నారు. కార్యక్రమంలో లంక దుర్గారావు, నక్కా వీరభద్రరావు, బుట్టి రాయప్ప, కె.వి.భాస్కరరావు, పంచదార్ల దుర్గాంబ, ఓర్సు భారతి తదితరులు పాల్గొన్నారు.

లెనిన్‌కూడలిలో సీపీఐ నాయకుల నినాదాలు

ఆంధ్రరత్నభవన్ ఎదుట కాంగ్రెస్ నాయకుల నిరసన

'కేంద్ర ప్రభుత్వ తీరు సరికాదు'

గవర్నర్‌పేట, న్యూస్‌టుడే : నెల రోజుల వ్యవధిలో వాణిజ్య గ్యాస్ సిలిండర్ ధరను మూడు సార్లు పెంచి కేంద్రంలోని భాజపా ప్రభుత్వం చిరు వ్యాపారుల నడ్డి విరిచిందని ఏపీసీసీ ఉపాధ్యక్షుడు వి.గురునాథం, నగర అధ్యక్షుడు నరహరిశెట్టి నరసింహారావు విమర్శించారు. శనివారం ఆంధ్రరత్నభవన్ వద్ద నిరసన వ్యక్తం చేశారు. వారు మాట్లాడుతూ.. ఎన్నికలు ముగియగానే భాజపా తన కుటిలబుద్ధిని బయట పెట్టిందని విమర్శించారు. యుద్ధం బూచి చూపి ధరలు పెంచేసి చిరువ్యాపారుల పొట్ట కొట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్యాస్ ధర పెంపుతో అన్ని రకాల వస్తువుల ధరలు పెరుగుతాయని వాపోయారు. కార్యక్రమంలో వేముల శ్రీనివాస్, జోసెఫ్, కుసుమంచి గణేష్, అన్సారీ, వరప్రసాద్, రాచర్ల ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

ఆక్రమణల కట్టడికి చర్యలు

మధురానగర్, న్యూస్‌టుడే

అంబేడ్కర్‌కాలనీలో ఏలూరు కాలువ గట్టుపై రక్షణ గోడ నిర్మాణ పనులు ముమ్మరం చేశారు. ముత్యాలంపాడు ప్రభుత్వ ముద్రణాలయం నుంచి మధురానగర్ పప్పులమిల్లు చిన్న వంతెన వరకు కాలువ గట్టును ఆధునికీకరిస్తున్నారు. మధురానగర్‌లో వాకింగ్ ట్రాక్ నిర్మాణం వేగంగా జరుగుతుండగా.. 31వ డివిజన్ అంబేడ్కర్ కాలనీలో గట్టుపై పచ్చని మొక్కలు పెంచేందుకు శ్రీకారం చుడుతున్నారు. కాలువగట్టంతా ఎగుడు దిగుడుగా ఉండడంతో.. వాకింగ్ ట్రాక్ నిర్మాణానికి వీలుగా లేదు. దీంతో మొక్కలు పెంచాలని నిర్ణయించారు.

జాగా కనిపిస్తే చాలు

ఈ ప్రాంతంలో కాస్తంత జాగా కనిపిస్తే చాలు ఆక్రమించేసుకుంటున్నారు. కొందరు పశువులను కట్టేస్తున్నారు. ఈ క్రమంలో కాలువ గట్టుపై ఆక్రమణలు చోటు చేసుకోకుండా అధికారులు పక్కా ప్రణాళికతో ముందుకు వెళుతున్నారు. రక్షణగా గోడ నిర్మించి, కంచె వేశారు. తాజాగా గట్టుపై మామిడి, నిమ్మ, జామ మొక్కలు పెంచుతున్నారు. ఇవన్నీ పెరిగి పెద్దవైతే ఆక్రమణలకు అవకాశం ఉండదన్న ముందస్తు ఆలోచనతో ఇలా చేస్తున్నారు. మొక్కలకు నిరంతరం నీరు అందించేందుకు బోర్లు వేసి.. పైపులైను నిర్మాణం చేపట్టారు. అధికారుల చర్యలపై స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

కాలువ గట్టుపై ఏర్పాటు చేసిన ఇనుప కంచె

ప్రమాదకరంగా గ్రిల్

కృష్ణా హోటల్ సెంటర్ కె.ఎల్.రావు వీధిలో గ్రిల్ అంచు ధ్వంసమై.. ప్రమాదకరంగా ఉంది. రహదారి మధ్యలో ఉండడంతో వాహన చోదకులు అదుపుతప్పి కిందపడుతున్నారు. రాత్రివేళ పాదచారులకు సరిగా కనిపించక.. గాయపడుతున్నారు. అధికారులు స్పందించి దాన్ని సరి చేయించాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు. **- న్యూస్‌టుడే, అజిత్‌సింగ్‌నగర్**

గుంత పూడ్చరూ..

అజిత్‌సింగ్‌నగర్ లోని స్మైల్ ఆసుపత్రి సమీపంలో రహదారిపై గుంత ఏర్పడింది. వాహన చోదకులు అందులో పడి అదుపుతప్పి ప్రమాదాలకు గురవుతున్నారు. రాత్రి వేళ పాదచారులకు కనిపించక.. కింద పడుతున్నారు. అధికారులు స్పందించి గుంత పూడ్చాలని స్థానికులు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, అజిత్‌సింగ్‌నగర్**

రహదారులను ఆక్రమిస్తే చర్యలు

గాంధీనగర్, న్యూస్‌టుడే : ప్రజలకు ఇబ్బంది కలిగించేలా రహదారులను ఆక్రమించి వ్యాపారాలు నిర్వహిస్తే చర్యలు తప్పవని మూడో ట్రాఫిక్ సీఐ సుధాకర్ హెచ్చరించారు. నగర పోలీస్ కమిషనర్ రాజశేఖరబాబు, డీసీపీ షిరీన్‌బేగం, అసిస్టెంట్ కమిషనర్ శ్రీవేద ఆదేశాల మేరకు శనివారం ట్రాఫిక్ పోలీసులు ఎఫ్ సీఐ గోదాం, పండ్ల మార్కెట్ పరిసర ప్రాంతాల్లో ఆక్రమణల తొలగింపు కార్యక్రమం నిర్వహించారు. రహదారులను ఆక్రమించి వ్యాపారం చేస్తున్న వ్యాపారులను వెనక్కి జరిపి, తోపుడు బండ్లు రోడ్డుకు అంతరాయం కలగకుండా ఏర్పాటు చేయాలని సూచించారు. అడ్డంగా గొడుగులు ఏర్పాటు చేసి వ్యాపారాలు చేయకుండా చర్యలు తీసుకున్నారు. పండ్ల కొనుగోలుకు వచ్చే వాహన చోదకులు వన్ వేలో రాకూడదని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై జి.వి.ఎన్.కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

తోపుడు బండ్లు తొలగిస్తున్న ట్రాఫిక్ పోలీసులు

మండే ఎండలతో జాగ్రత్త

అజిత్‌సింగ్‌నగర్, న్యూస్‌టుడే : ఎండల తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో నగరంలోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు సూచించారు. శనివారం అజిత్‌సింగ్‌నగర్‌లోని రైతుబజార్ వద్ద 59వ డివిజన్ తెదేపా అధ్యక్షుడు రాజానా బంగారు నాయుడు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. వినియోగదారులు, పాదచారులు, ప్రయాణికులకు మజ్జిగ పంపిణీ చేశారు. ఉమా మాట్లాడుతూ.. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రభుత్వం ఓఆర్ఎస్ ప్యాకెట్‌లు, సెలైన్లు అందుబాటులో ఉంచిందన్నారు. నగరంలో ప్రధాన కేంద్రాల్లో చలివేంద్రాల ద్వారా చల్లటి నీరు, మజ్జిగ పంపిణీ చేస్తున్నట్లు వివరించారు. ఉదయం 11 గంటలలోపు పనులు పూర్తి చేసుకోవాలని, అత్యవసర పరిస్థితుల్లో తప్ప మధ్యాహ్నం బయటకు రావొద్దని ఆయన సూచించారు. తెదేపా 59వ డివిజన్ ప్రధాన కార్యదర్శి బూదాల సురేష్, పార్లమెంట్ నియోజకవర్గ కార్యదర్శి ఎస్.కె.గౌసియా, ఇన్‌ఛార్జి జాన్‌వలి, క్లస్టర్ ఇన్‌ఛార్జి వింజమూరి సతీష్, రైతుబజార్ సూపర్‌వైజర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మజ్జిగ పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే బొండా ఉమా

వందేభారత్ లోకో పైలట్ ఉద్యోగ విరమణ

రైల్వేస్టేషన్, న్యూస్‌టుడే: దక్షిణ మధ్య రైల్వే విజయవాడ డివిజన్‌లో లోకో పైలట్‌గా 38 ఏళ్ల పాటు సేవలు అందించిన ఎన్.వి.రమణ పదవీ విరమణ చేశారు. దేశంలోనే ప్రతిష్టాత్మకమైన వందే భారత్ ఎక్స్‌ప్రెస్ విజయవాడ-విశాఖపట్నం ప్రారంభ సర్వీసు నుంచి తన పదవీ విరమణ చివరి ప్రయాణం వరకు ఎన్.వి.రమణ నడిపి ప్రత్యేక గుర్తింపు పొందారు. తన కెరీర్‌లో ఉన్నతాధికారుల నుంచి ఎన్నో పురస్కారాలు, రివార్డులు అందుకున్న ఆయన రైల్వే శాఖలో తనకంటూ ఒక ప్రత్యేక ముద్ర వేశారు. కేవలం లోకో పైలట్‌గానే కాకుండా సత్యనారాయణపురంలోని ఈ.టి.టి.సిలో అధ్యాపకుడిగా పనిచేసి ఎంతో మందికి శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా శనివారం నిర్వహించిన వీడ్కోలు సభలో సహోద్యోగులు, యూనియన్ నాయకులు రమణ దంపతులను ఘనంగా సత్కరించారు.

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటండి

చుట్టుగుంట, న్యూస్‌టుడే : ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటి సంరక్షించాలని 26వ డివిజన్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ సాయికుమారి పేర్కొన్నారు. తెదేపా డివిజన్ ఇన్‌ఛార్జి వల్లభనేని సతీష్ ఆధ్వర్యంలో శనివారం పలు వీధుల్లో 200 పూల మొక్కలు పంపిణీ చేశారు. సాయికుమారి ఇంటింటికీ వెళ్లి మొక్కలు పంపిణీ చేశారు. మొక్కలు నాటి వదిలేయకుండా.. రోజూ నీళ్లు పోసి పెంచాలని కోరారు. చుట్టుపక్కన పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తెదేపా డివిజన్ అధ్యక్షుడు తోట పాండు, కార్యదర్శి కారంపూడి సత్య, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మొక్కల పంపిణీలో సాయి కుమారి, సతీష్, పాండు

పింఛన్లపై వైకాపా అసత్య ప్రచారం తగదు

పటమట: పేదల పింఛన్ల పేరుతో మొసలికన్నీరు కారుస్తున్న వైకాపా నేతలు దేవినేని అవినాష్, వెలంపల్లి శ్రీనివాస్, మల్లాది విష్ణు ముందుగా తమ వైకాపా పాలనలో చేసిన అన్యాయాలకు సమాధానం చెప్పాలని ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ సవాల్ విసిరారు. నగరంలో వైకాపా నేతలు శనివారం నిర్వహించిన ర్యాలీ పూర్తిగా నాటకరంగానికి చెందిన ప్రదర్శన మాత్రమేనని విమర్శించారు. 2019 నుంచి 2024 వరకు వైకాపా పాలనలో తొలగించిన వేలాది మంది వృద్ధులు, దివ్యాంగులు, వితంతువుల పింఛన్లపై గురించి చెప్పాలన్నారు. తెదేపా ప్రభుత్వంలో ఒక కుటుంబంలో ఎంతమంది అర్హులుంటే అంతమందికీ పింఛన్లు అందజేసి ఎదని వివరించారు.

ముంగిట ఆహ్లాదకర వాతావరణం

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: మొక్కల కారణంగానే వేసవి కాలంలో ఆహ్లాదకరమైన వాతావరణాన్ని పొందవచ్చని నగరపాలక సంస్థ డిప్యూటీ డైరెక్టర్ చంద్రశేఖర్ పేర్కొన్నారు. సత్యనారాయణపురం ప్రాంతంలో శనివారం ఉచితంగా పూల మొక్కలు పంపిణీ చేశారు. చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు నివాసాల్లో మొక్కలను పెంచడాన్ని అలవాటు చేసుకోవాలని కోరారు. మహిళలకు మొక్కలను అందజేశారు.

రొమ్ము క్యాన్సర్ చికిత్సలో మెరుగైన ఫలితాలు

విజయవాడ పాతాసుపత్రి, న్యూస్‌టుడే: రొమ్ము క్యాన్సర్ చికిత్సలో ఏ రకమైన శస్త్రచికిత్స అవసరమో నిర్ణయించడంలో జెనటిక్ ల్యాబ్ ద్వారా అందే జన్యు నివేదిక దిక్సూచిలా పనిచేస్తుందని, రవి అమెరికన్ క్యాన్సర్ కేర్‌లో ఇటీవల అనేక మంది రొమ్ము క్యాన్సర్ బాధితులకు ఈ విధానంలో వైద్యం చేసి మెరుగైన ఫలితాలు సాధించినట్లు హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డా.రవికిరణ్ బొబ్బా తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ.. గతంలో సర్జరీ పూర్తయి, రిపోర్టులు వచ్చాక మాత్రమే తదుపరి చికిత్సను నిర్ణయిస్తారని.. ఇప్పుడు సర్జరీకి ముందే రోగి శరీరంలోని బి.ఆర్.సి.ఎ.1, బి.ఆర్.సి.ఎ.2 వంటి వంశపారంపర్య జన్యువుల స్థితిని ఎన్.జి.ఎస్.ద్వారా తెలుసుకోవడంతో చికిత్స కచ్చితత్వంతో ఉంటుందని చెప్పారు. రవి అమెరికన్ క్యాన్సర్ కేర్‌లో సొంతంగా జెనెటిక్ ల్యాబ్ ఉండడం వల్ల ఈ శస్త్రచికిత్స బ్లూ ప్రింట్ సర్జికల్ ఆంకాలజిస్ట్ అత్యంత వేగవంతంగా అందిందని, తద్వారా రోగులకు మెరుగైన వైద్యాన్ని అందిస్తున్నామని చెప్పారు. సర్జికల్ ఆంకాలజిస్ట్ డా.చందన వేమూరి మాట్లాడుతూ.. రోగి జన్యు విశ్లేషణలో హైరిస్క్ జన్యువులు ఉన్నట్లు తెలిస్తే, భవిష్యత్తులో రెండో రొమ్ముకు క్యాన్సర్ రాకుండా ఉండేలా ముందే జాగ్రత్తలు తీసుకోవచ్చని పేర్కొన్నారు. జన్యు నివేదిక అందుబాటులో ఉంటే క్యాన్సర్ కణాలను తొలగించడంతోపాటు అదే సమయంలో రొమ్ము పునర్నిర్మాణం చేసేందుకు ప్లాన్ చేయవచ్చన్నారు.

అత్యాధునిక వైద్య పరికరంతో డా.రవికిరణ్, చందన

వైభవంగా గ్రామోత్సవం

లబ్బీపేట(విజయవాడ సిటీ), న్యూస్‌టుడే: తాళ్లపాక అన్నమాచార్యుల జయంతి ఉత్సవాల్లో భాగంగా శనివారం పున్నమ్మతోటలోని టీటీడీ కల్యాణ మండపం నుంచి లబ్బీపేటలోని వేంకటేశ్వరస్వామి ఆలయం వరకు పురవీధుల్లో అన్నమాచార్యుల విగ్రహాన్ని ఊరేగించారు. భక్తులు తోడ్కొని నగర సంకీర్తన చేశారు. లబ్బీపేట వేంకటేశ్వరస్వ